నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సూర్య 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 1 నవంబర్ 2025 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 11

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, బహుళ పక్షం, కార్తీక మాసం శుద్ధ ఏకాదశి రా.2.40 వరకు, శతభిషం మ.2.26, వర్జ్యం రా.8.41 నుంచి 10.15 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.01 నుంచి 7.33 వరకు

## కాంగ్రెస్ వల్లే కాశ్మీర్‌లో

# ఉగ్రవాదం

- పటేల్ అభిప్రాయాలను గౌరవించని నెహ్రూ
- దేశ ఏకత్వానికి పటేల్ చేసిన సేవలు అద్వితీయం
- ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ఆయన కల నెరవేర్చడం మన బాధ్యత
- వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో ప్రధాని
- కెవాడియాలో ప్రసంగించిన ప్రధాని మోడీ


6 లో

దేశాన్ని ఐక్యం చేసి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆయన స్ఫూర్తితో భారతీయులంతా ఐక్యంగా ఉంటూ, విభజన శక్తులకు దూరంగా ఉండాలని మోడీ సూచించారు. గుజరాత్‌లోని నర్మదా జిల్లా కేవడియాలో ఉన్న ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ఏకత్వానికి పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

## నష్టాలతో స్టాక్ మార్కెట్లు


5 లో

- 466 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 155 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- దాదాపు అన్ని రంగాల్లో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి
- ప్రపంచ మార్కెట్‌లు బలహీన సంకేతాలు, లాభాల స్వీకరణే పతనానికి కారణం

## ఆర్‌ఎస్‌ఎస్‌ను బ్యాన్ చేయాలి


6 లో

- దేశంలో అనేక సమస్యలు దానివల్లే!
- బీజేపీ- ఆరెస్సెస్ కారణంగానే దేశంలో శాంతి భద్రతల సమస్యలు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే


6 లో

## కోటి మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

- కోటి మంది లఖ్పతి దీదీలు
- బీహార్ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసిన ఎన్డీఏ
- నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు
- రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్‌ను నిర్వహిస్తాం
- బీహార్ ప్రజలపై ఎన్డీఏ హామీల వర్షం

బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను సంకల్ప్ పత్ర పేరుతో అధికార ఎన్డీఏ కూటమి శుక్రవారం పట్నాలో విడుదల చేసింది. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటికిపైగా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. వీటిలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతరత్రా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపింది. నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్ను నిర్వహిస్తామని పేర్కొంది. ప్రతి జిల్లాలో మెగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది.

## సర్దార్ కలను నెరవేర్చిన మోడీ


6 లో

- వల్లభ్ భాయ్ పటేల్‌కు రాష్ట్రపతి, అమిత్ షా నివాళులు
- దేశవ్యాప్తంగా ఘనంగా రాష్ట్రీయ్ ఏకతా దివస్

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ్ ఏకతా దివస్ను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. దిల్లీలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకం వద్ద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నివాళులర్పించారు.

## మైనారిటీలకు ఉచిత 'టెట్" కోచింగ్


2 లో

- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోచింగ్‌కు ఏర్పాట్లు
- మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## జాప్యం లేకుండా రాజధాని నిర్మాణ పనులు జరగాలి

- నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి
- పెండింగులో ఉన్న రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి
- సీఆర్డీఏ సమీక్షలో సీఎం చంద్రబాబు


2 లో

రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకు న్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు.

## తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం

- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి
- మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి
- కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ వీడియో కాన్ఫరెన్స్
- తుఫాను అనంతర ఉపశమన చర్యలపై దిశానిర్దేశం



కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపో యిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

## అంతా ఇంతే!




ఫిర్యాదు చేసినందుకు అవార్డు ఇచ్చారేమో సార్

## మంత్రి సత్యకుమార్, అశా ప్రతినిధుల మధ్య చర్చలు సఫలం

- మూడో విడత కింద రూ.250 కోట్లు విడుదలకు అంగీకారం
- వన్ టైం కింద బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం సంసిద్ధత
- వైద్య సేవలు పునః ప్రారంభం


2 లో

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆంధ్రప్రదేశ్ స్పెషాల్టీ హాస్పిటల్ అసోసియేషన్ (అశా) ప్రతినిధుల మధ్య శుక్రవారం జరిగిన చర్చలు సఫలమయ్యాయి. వీరి ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి మంత్రి చూపిన చొరవతో వైద్య సేవలను తక్షణమే కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి హామీ ఇవ్వడంతో పాటు పత్రికా ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సత్యకుమార్ ఛాంబరులో మంత్రి, అసోసియేషన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి.

## ఉక్కు మనిషికి మంత్రి లోకేష్ నివాళి


2 లో

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో హోమ్ మంత్రి అనిత పర్యటన


2 లో

## తుఫాన్ అనంతరం పంట నష్టం తగ్గింపు

- జేడీలతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్
- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పంట రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలి
- పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచన

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.


2 లో

సూర్య
విజయవాడ
శనివారం
1 నవంబర్ 2025




"మీరు సృజనాత్మకతను వృథా చేసుకోలేరు. మీరు ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, అంత ఎక్కువగా మీలో ఉంటుంది."
- మాయా ఏంజెలో



"సంచరించే వారందరూ దారి తప్పరు."
- జె.ఆర్.ఆర్. టోల్కీన్



"నీలో చెప్పలేని కథను మోయడం కంటే గొప్ప వేదన మరొకటి లేదు."
- పాలో కోయెల్హో

# జాప్యం లేకుండా రాజధాని నిర్మాణ పనులు జరగాలి

**• నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి • పెండింగులో ఉన్న రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి • సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే



ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం

**• కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి • తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక • పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి • పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా • ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు • మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి • కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ • తుఫాను అనంతర ఉపశమన చర్యలపై దిశానిర్దేశం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజక వర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితమైనట్టు కలెక్టర్ శ్రీ షాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తిన్నాయి, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతట ఉపసమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంట చేతికి వచ్చే సమయానికి తుపాను బారిన పడింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయింది. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందనే రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతులు పక్షాన నిలిచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలి. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాట్లు చేయాలి. తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, ప్రాక్టికల్గా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

**తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు :** ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశాం. ఇది సముద్రపు కోతను నిలువరించింది గణనీయంగా. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు



తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుంది. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి" అన్నారు.

**పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై సమీక్ష :** ఈ సందర్భంగా మొంథా తుపాను అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమీక్షించారు. కొత్త గురువుచన్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. 'మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసింది. ఆ నీటిని తక్షణం బయటకి పంపే ప్రయత్నం చేయాలి. దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం చర్యలు చేపట్టాలి. అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖను అప్రమత్తం చేయాలి. ఏలేరు కాలువ గొర్రిఖండి గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్టు పటిష్టపరచండి. తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాలి' అని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

# తుఫాన్ అనంతరం పంట నష్టం తగ్గింపు

**• జేడీలతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్ • రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం • పంట రక్షణకు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలి • పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచన**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారులు నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలని అని పేర్కొన్నారు. గురువారం (కృష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతుల తమ పంట నష్టం (క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోవాలనే అవసరం లేదని రైతులు నాతో చెప్పుకున్నారు, వ్యవసాయశాఖ మరియు సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ వాళ్లతో మాట్లాడటం జరిగింది. వారికి పూర్తి సూచనలు (ఇన్ స్ట్రక్షన్) ఇవ్వడం జరిగింది. గతంలో "ఈ-క్రాప్" రిలీఫ్ కింద పరిహారం తీసుకున్న వారు అందరికీ ఈ ఇబ్బంది వచ్చింది. కావున ఈ సారి ఆ ఇబ్బంది రాకుండా ఇరు శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

**వరి పంటకు నష్టాన్ని తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి**

మొంథా తుఫాను కారణంగా కృష్ణ, గోదావరి, డెల్టా జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక చోట్ల పైరు నేలవాలి, కొన్ని ప్రాంతాల్లో నీట మునిగిన నేపథ్యంలో, పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు అత్యవసరంగా కొన్ని కీలక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు సూచించారు. పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు ఉన్న పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకొనజోల్ లేదా 200 మి.లీ ప్రొపికొనజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. పరిస్థితులు అనుకూలిస్తే పడిపోయిన చేలను పైకి లేపి కట్టుకోవాలి. అలాగే నిలబడి ఉన్నా, పడిపోయినా గింజలు రంగు మారకుండా, మాగుడు మరియు మానిపండు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా ఎకరాకు 200 మి.లీ ప్రొపికొనజోల్ తప్పనిసరిగా పిచికారీ చేయాలి. పాలు పోసుకునే దశలో ఉన్న పంటలకు కూడా ఇదే విధంగా నీటిని కాలువల ద్వారా తొలగించి చేలను పైకి లేపడం కీలకం. గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో చేలు నీట మునిగితే వెంటనే నీటిని బయటకు పంపాలి. కోత దశలో కంకిలో మొలకలు కనిపిస్తే, నీరు బయటకు తీసిన తర్వాత 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రా ఉప్పు) పిచికారీ చేయడం ద్వారా మొలక పడటం, రంగు మారడాన్ని తగ్గించవచ్చు. గింజ గట్టిపడే దశలో కూడా చేలను పైకెత్తి కట్టుకోవడం, నీటిని వేగంగా తొలగించడం తప్పనిసరి. ఇప్పటికే కోసి కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు బరకాలు కప్పాలి. రెండు మూడు రోజులు ఎండబెట్టే అవకాశం లేకపోతే, కుప్పల్లో మొలక రాకుండా, రంగు మారకుండా ప్రతి క్వింటాలు ధాన్యానికి 1 కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలపడం ద్వారా రక్షణ పొందవచ్చని మంత్రి అచ్చెన్నాయుడు గారు సూచించారు.

# మంత్రి సత్యకుమార్, ఆశా ప్రతినిధుల మధ్య చర్చలు సఫలం

**• మూడో విడత కింద రూ.250 కోట్లు విడుదలకు అంగీకారం • వన్ టైం కింద బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం సంసిద్ధత • వైద్య సేవలు పునః ప్రారంభం**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ అక్టోబర్ 31 : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆంధ్రప్రదేశ్ స్పెషాల్టీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) ప్రతినిధుల మధ్య శుక్రవారం జరిగిన చర్చలు సఫలమయ్యాయి. వీరి ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి మంత్రి చూపిన చొరవతో వైద్య సేవలను తక్షణమే కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు మంత్రి హామీ ఇవ్వడంతో పాటు పత్రికా ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సత్యకుమార్ ఛాంబరులో మంత్రి, అసోసియేషన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. ప్రభుత్వ బకాయిలను వన్ టైం కింద చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆశా ప్రతినిధులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ...." ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమస్యల పరిష్కారం గురించి ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. వన్ టైం చెల్లింపు విధానంలో సమస్య శాశ్వత పరిష్కారానికి సీఎం సిద్ధంగా ఉన్నారు. వన్ టైం చెల్లింపు విధానం అమల్లోకొచ్చేలోగా మూడో విడత కింద రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద తీసుకునే నిర్ణయాల్లో సంఘం ప్రతినిధులను భాగస్వాములను చేస్తాం. పెండింగులో ఉన్న అనుమతుల బిల్లుల పరిశీలనలకు యుద్ధప్రాతిపదికన సుమారు 50 మంది వైద్యులను నియమిస్తున్నాం. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున రోగుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని వెంటనే వైద్య సేవలను కొనసాగించాలి " అని తెలిపారు.

**2 విడతల్లో ఇప్పటికే రూ.488 కోట్లు చెల్లింపు**

బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ అక్టోబరు 10 నుంచి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలు నిలిపివేశాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు మంత్రి శ్రీ సత్యకుమార్ చొరవతో ప్రభుత్వం రెండు విడతల్లో కలిపి రూ.488 కోట్లు విడుదలచేసింది. మరో విడత కింద రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు మొదలయ్యాయి. మిగిలిన బకాయిలను నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బ్యాంకుల నుండి పొందిన రుణాల ద్వారా వన్ టైం విధానంలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కూటమి ప్రభుత్వంలో చెల్లించిన మొత్తం రూ. 4,143 కోట్లు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఇప్పటివరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు తరఫున ఆసుపత్రులకు రూ. 4,143 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఇందులో గత వైకాపా ప్రభుత్వ బకాయిలు రూ.2,403.92 కోట్లున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వం హయంలో ట్రస్టు ద్వారా జరిగిన వైద్య సేవలకైన మొత్తంలో రూ. 1739.28 కోట్లు చెల్లించింది. ప్రస్తుతానికి చెల్లించాల్సిన బకాయిల విలువ రూ.2,500 కోట్ల వరకు ఉంది. ఆశా ప్రతినిధులు జరిపిన చర్చల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సిఇఓ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఉక్కు మనిషి పటేల్కు సీఎం నివాళి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని నేడు తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి అశోక్ బాబు, శ్రీశైలం ఆలయ బోర్డు మెంబర్ ఏవీ రమణ, నేతలు పద్మారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు, సమగ్రతకు అందించిన సేవలు చిరస్మరణీయమని నేటి తరానికి ఆయన ఆశయాలు ఆదర్శనీయమని తెలిపారు.

## మైనారిటీలకు ఉచిత 'టెట్' కోచింగ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించబోయే టెట్ పరీక్షకు హాజరయ్యే మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడిఎం) ద్వారా మైనారిటీలకు ఉచిత కోచింగ్ అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. విద్యా శాఖ ఈ ఏడాది డిసెంబర్ 10 న టెట్ పరీక్ష నిర్వహిస్తున్నందున.టెట్ పరీక్షకు నవంబర్ మొదటి వారం చివరి నుండి మైనారిటీ యువతకు ఉచితంగా కోచింగ్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.టెట్ పరీక్ష కోసం కోచింగ్ ను ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ ద్వారా అందిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని మైనారిటీ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.పూర్తి వివరాల కోసం సిఈడిఎం వెబ్ సైట్ %ఎజ.ఖజూఎమం- ఎ.ఎం.శీతిక్షి% ద్వారా టెట్ పరీక్షకు సన్నద్ధమయ్యే మైనారిటీ యువత తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మరింత సమాచారం కోసం సిఈడియం కార్యాలయం, భవానీపురం, విజయవాడ - 5200012 కు లేదా ఫోన్ నంబర్లు 0866-2970567, 7386789966 కు సంప్రదించవచ్చని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## ఉక్కు మనిషికి మంత్రి లోకేష్ నివాళి



అమరావతి: ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దేశ ఐక్యతకు కృషిచేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్. దేశ తొలి హోం మంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారు. దృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతం. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకుందాం అని నారా లోకేష్, విద్య, ఐటి శాఖల మంత్రి అన్నారు.

## చాక్లెట్లు ఆశచూపి బాలికపై లైంగికదాడి అమానుషం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం, బాణాపురం గ్రామంలో మైనర్ విద్యార్థినిపై జరిగిన అత్యాచారంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బంధువుననుటూ విద్యార్థినిని చాక్లెట్లు ఆశచూపి లోబరుచుకున్న కీచకుడి ఉదంతం శుక్రవారం వెలుగుచూసింది. దీనిపై మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తక్షణమే స్పందించారు. వాస్తవ నిర్ధారణకు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులను ఆదేశించి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనను మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి కోనసీమ జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. బాధిత బాలిక చదివే పాఠశాలలో వాలీబాల్ కోచ్ గా పనిచేస్తూ.. చాక్లెట్లు ఆశచూపి బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఆ కీచకుడి భరతం పట్టాలని కోరారు. కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలని, నిందితుడిపై పోక్సో చట్టం కింద అరెస్టుతో కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో హోం మంత్రి అనిత పర్యటన



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ అక్టోబరు 31 : జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. వరద భాదితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గం యస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్ళి, ప్రజల యోగక్షేమాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. బంగారమ్మపాలెం గ్రామంలో బొంది మసేనమ్మ, వడిసెల రాజమ్మ పూరిళ్ళు మరియు ఐదు సంవత్సరాల క్రితం సముద్ర ప్రమాదంలో భర్త మృతిచెందిన మైలపల్లి సత్తియ్యమ్మ పరిస్థితి చూసి చలించిపోయిన మంత్రి అనిత సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేసారు. బొంది మసేనమ్మ, వడిసెల రాజమ్మ, మైలపల్లి సత్తియ్యమ్మలకు తక్షణమే పక్కా గృహాలు మంజూరు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎన్.ఎ.బి. ప్రహరీ గోడ వలన ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలుపగా తక్షణమే ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్య పరిష్కరించాలని అధికారులను హోం మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తుఫాన్ నేపథ్యంలో ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసి, ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధంచేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగినట్లు తెలిపారు. 15 రోజుల్లో బంగారమ్మపాలెం గ్రామంలో రోడ్డు వేయడం జరుగుతుందని, మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారులతో పాటు ఇతర కులాల వారికి కూడా తుఫాను ప్రభుత్వ సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామంలో సోలార్ ప్యానెల్ ద్వారా చేపలు ఎండబెట్టుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, ద్వారకా మహిళలతో పైలట్ ప్రాజెక్ట్ గా సోలార్ ప్యానెల్ ద్వారా చేపల ఎండబెట్టే ప్రక్రియను శ్రీకారం చుడతామని తెలిపారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఇళ్లకు తక్షణమే పక్కా గృహాలు మంజూరుకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరుగుతుందన్నారు.



"నువ్వు ఎలా ఉన్నావో అలా ఉండటానికి ఎప్పుడూ ఆలస్యం కాదు."
- జార్జ్ ఎలియట్



"నీ దగ్గర ఉన్న దానితో, నువ్వు ఉన్న చోట నువ్వు చేయగలిగినది చేయి."
- థియోడర్ రూజ్వెల్ట్



"ఒక అడవిలో రెండు రోడ్లు వేర్వేరుగా ఉన్నాయి, మరియు నేను-నేను తక్కువ ప్రయాణించిన దాన్ని తీసుకున్నాను,మరియు అది అన్ని తేడాలను తెచ్చిపెట్టింది." - రాబర్ట్ ఫ్రాస్ట్



# పంటపొలాల్లో యుద్ధప్రాతిపదికన నీటి నిల్వలు మళ్లింపు

● శాటిలైట్ చిత్రాలతో గుర్తించి 24 గంటల్లో పూర్తి కార్యాచరణ ● ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
● తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం ● టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మొంథా తుఫాన్తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి... ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని... పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు.

**కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి**

మొంథా తుఫాన్తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరద ఉధృతి



తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.

## చనుపల్లివారిగూడెం ఎస్సీ శ్మశాన వాటికకు ప్రహరీ

● ఉపముఖ్యమంత్రి చొరవతో నిధుల మంజూరు
● వారం రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపిన పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'మా గ్రామంలో ఉన్న ఎస్సీ శ్మశాన వాటికకు రక్షణ కరవయ్యింది. ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఆక్రమణలు పెరిగిపోయాయి. దహన సంస్కారాలకు ఇబ్బందులు పడుతున్నాము. అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయాం. మా సమస్యకు పరిష్కారం చూపించండి..' అని ఈ నెల 23వ తేదీన కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, మాదలవారిగూడెం గ్రామ శివారు చనుపల్లివారిగూడెం ప్రజలు తమ సమస్యను తెలియజేస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వినతిపత్రం అందజేశారు. ఆ రోజు కొండపావులూరులోని ఎన్.ఐ.డి.ఎం.లో నిర్వహించిన ఓ అధికారిక కార్యక్రమానికి హాజరై తిరుగు వస్తుండగా మార్గమధ్యంలో చనుపల్లివారిగూడెం గ్రామస్తులు తమ సమస్యను చెప్పుకొన్నారు. వినతి పత్రాన్ని పరిశీలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెంటనే శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ ని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి గారి చొరవతో ఈ రోజు (31.10.2025) ఎస్సీ శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం పనులు తక్షణం ప్రారంభించేందుకు తొలి విడతగా రూ. 10 లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. అదే రోజు వచ్చిన మరో అర్జీకి పరిష్కారం చూపుతూ ముస్తాబాద జెడ్పీ హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి మరో రూ. 10 లక్షలు విడుదల చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి ఈ నిధులు మంజూరు చేశారు. ఈ విజ్ఞాపనలపై వేగంగా స్పందించిన కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె.బాలాజీని ఉప ముఖ్యమంత్రివర్యులు అభినందించారు.



# 98 శాతానికిపైగా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి

● సీఎం ముందు చూపుతో యంత్రాంగం అప్రమత్తం ● తుఫాను పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాల నిర్వహణ
● ప్రభుత్వంపై నిందలు మోపాలనే జగన్ ఆలోచనలు ● ప్రజల సానుభూతి కోసమే అసత్య ప్రచారాలు
● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి:"మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 98 శాతానికి పైగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తుఫాను వచ్చే అవకాశం ఉందన్న ముందస్తు హెచ్చరికలు వెలువడినే వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులు, ప్రజలతో పాటు అధికార యంత్రాంగం మొత్తాన్నీ అప్రమత్తం చేశారని మంత్రి వెల్లడించారు. మూడు డిస్కంల పరిధిలోని సుమారు 1500 మంది సిబ్బందిని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక విధులు కేటాయించామని తెలిపారు. విశాఖపట్నం, మచిలీపట్నం, బాపట్ల వంటి అత్యధిక తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులను నియమించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చేశామన్నారు. తుఫాను పునరావాస కేంద్రాల్లో ఎప్పుడూ లేని విధంగా వైద్య శిబిరాలను నిర్వహించి బాధితులను కాపాడామని మంత్రి గొట్టిపాటి చెప్పారు. లి12, 500 పైగా కొత్త విద్యుత్ స్తంభాలు....లి సముద్ర తీర ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాలు, పట్టణాలలో 80 కిలోమీటర్లకు పైగా వేగంతో గాలులు వీచి చాలా స్తంభాలు విరిగి పోయాయని, కండక్టర్లు డ్యామేజ్ అయ్యాయని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్లను కూడా అందుబాటులో ఉంచుకున్నామని చెప్పిన ఆయన, ధ్వంసం అయిన ప్రాంతాల్లో మొత్తం 12,500 కరెంట్ పోల్స్ ను కొత్తవి మార్చామని చెప్పారు. అదే విధంగా 2,900 కిలోమీటర్ల మేర కండక్టర్లను, సుమారు మూడు వేల వరకు ట్రాన్స్ ఫార్మర్లను మార్చిడి చేశామని మంత్రి పేర్కొన్నారు. భారీ స్థాయిలో గాలులతో చెట్లు కూలి, స్తంభాలు విరిగిపోవడంతో నష్టం జరిగిందని తెలిపారు. సీఎం చంద్రబాబు ముందస్తు అప్రమత్తతో రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా., 24 గంటల్లోనే తుఫాను ప్రభావం నుంచి బయట పడి సాధారణ స్థితికి వచ్చామని మంత్రి చెప్పారు. అత్యధిక వర్షపాతం నమోదు అయిన నెల్లూరు, కావలితో పాటు మచిలీపట్నం వంటి కొన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తగా పవర్ షట్ డౌన్ చేశామన్నారు. పరిస్థితి అనుకూలించిన తరువాత రీస్టోర్ చేశామని తెలిపారు. బాపట్ల, పర్చూరుతో పాటు మచిలీపట్నం వంటి కొన్ని ప్రాంతాల్లో సముద్రాన్ని తలపించే విధంగా నీరు నిలిచిపోయిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అయినా సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా బయట పడ్డామన్నారు. పునరావాస కేంద్రాల్లో మంచి ఆహారంతో పాటు వేడి నీళ్లు కూడా బాధితులకు అందించి వారికి అన్ని విధాలా బాసటగా నిలిచామని తెలిపారు. అదే విధంగా పంటలు నష్టపోయిన రైతులకు సత్వరమే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి ధైర్యం చెప్పామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని, ఆక్వా, అగ్రి కనెక్షన్లు వంటి మిగిలిన అందరికీ 48 గంటల్లో విద్యుత్ సరఫరా అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన కొన్ని ప్రాంతాల్లో స్థానికులతో పాటు కూటమి కార్యకర్తల సహాయ సహకారాలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని మంత్రి గుర్తు చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా చేసిన పని ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. లిమట్టి అంటకుండా జగన్ రెడ్ కార్పెట్ పరామర్శలు...లి ఐదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలను నిండా ముంచి సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి.. రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గతంలో తుఫాను పరామర్శలకు కాళ్లకు మట్టి అంటకుండా కార్పెట్ వేయించుకుని నడవటం ప్రజలు మరచిపోలేదని ఎద్దేవా చేశారు. హుద్ హుద్ తుఫాను, బెజవాడ బుడమేరు వరదల సమయంలో సీఎం చంద్రబాబు ఎంత కష్టపడి పని చేశారో ప్రజలు స్వయంగా చూశారన్నారు. ప్రజలను దోచేసిన జగన్ కు., పేదలకు సేవ చేసే చంద్రబాబుకు తేడాను అప్పుడే గమనించారన్నారు. ప్రజల సానుభూమి ఏవిధంగా పొందాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కూడా జగన్ కు కనబడటం లేదన్నారు. ప్రజల మన్ననలు పొందుతూ పని చేస్తున్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంపై నిందలు వేయాలనే ఆలోచనతో జగన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. లిప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన విద్యుత్ సిబ్బంది...లి మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ శాఖకు చెందిన వేలాది మంది ఉద్యోగులు రాత్రనకా, పగలనకా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారిని అభినందించారు. చాలా ప్రాంతాల్లో 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని ఆయన గుర్తు చేశారు. జోరు వానలో సైతం 48 గంటలు నిద్రాహారాలు మాని కర్తవ్య దీక్షలో మునిగిన అందరికీ హేట్స్ ఆఫ్ అంటూ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విపత్కర సమయంలోనూ విధులు నిర్వహించడం విధుల పట్ల వారికి ఉన్న అంకిత భావానికి నిదర్శమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

## తుఫాను నష్టనివారణలో జిల్లా యంత్రాగానికి అభినందనలు

● నలుగురిని రక్షించిన రెస్క్యూ బృందాలు
● హెూం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాగానికి హెూం మంత్రి వంగలపూడి అనిత అభినందనలు తెలిపారు. రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారదానదికి గండి పడిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ శారదానది గట్టుకు జనావాస ప్రాంతాలలో ఎటువంటి గండ్లు పడకుండా జిల్లా యంత్రాగం కృషిచేసిందని, కాని విపత్కర పరిస్థితులలో రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారనానదికి గండి పడిన కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ గండి వలన సుమారు 400 ఎకరాలు పంటనష్టం జరిగిందని, ప్రాణనష్టం జరుగకుండా పొలాలలో చిక్కుకున్న నలుగురిని రెస్క్యూ బృందాలు రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో తాత్కాలికంగా గండిపూడ్చివేత పనులు చేపడుతున్నట్లు, సుమారు 35 వేల ఇసుకబస్తాలు సిద్ధంచేయడం జరిగిందని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి 2.50 కోట్లతో నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 2000 హెక్టార్లలో పంటనష్టం, 100హెక్టార్లతో ఉద్యానపంటలకు నష్టం జరిగిందని, ఎక్కడా విద్యుత్ అంతరాయం రాకుండా ముందుగా అవసరమైన విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ సిద్దంచేసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. తుఫాను సమయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసు, ఫైర్, గ్రామీణ నీటిసరఫరా, ఇరిగేషను, వైద్యశాఖ, విద్యుత్ శాఖ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది అందరికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసులో దేశంలోనే తొలిసారి సంచలన తీర్పు

● ఐదు మంది దోషులకు మరణశిక్ష విధించిన న్యాయస్థానం ● పది సంవత్సరాలపాటు కొనసాగిన విచారణ ● దోషులకు మరణశిక్ష పట్ల కటారి కుటుంబంలో ఆనందోత్సవాలు ● అన్యాయం ఓడిందని న్యాయం కళ్ళు తెరిచిందని న్యాయానికి పాదాభివందనం కటారి దంపతుల కోడలు చూడ చైర్‌పర్సన్ కటారి హేమలత ● కటారి దంపతుల ఆత్మ నేటికి శాంతిస్తుంది అన్న కుటుంబ సభ్యులు ● నగరంలో భారీ పోలీస్ బందోబస్తు దోషులను కడప సెంట్రల్ జైలుకు తరలించిన పోలీసులు





ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన చిత్తూరు మేయర్ కటారి అనురాధ దంపతుల హత్య కేసులో దోషులుగా తేలిన ఐదు మంది దోషులకు జిల్లా తొమ్మిదవ అదనపు మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు మరణశిక్షను విధిస్తూ తీర్పు వెల్లడించారు. అలాగే బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం తోపాటు ప్రథమ సాక్షిగా ఉన్న సతీష్ అనే వ్యక్తికి మరో 20 లక్షల రూపాయలు చెల్లించాలని లేనిపక్షంలో దోషులకు మరో ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. 2015 నవంబర్ 17న మేయర్ కటారి అనురాధ ఆమె భర్త తెలుగుదేశం పార్టీ అప్పటి జిల్లా ఉపాధ్యక్షులు కటారి మోహన్ లను నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉండగా హంతకులు చంద్రశేఖర్ అలియాస్ చింటూ, మంజునాథ్,వెంకటేష్ లతోపాటు మరికొందరు అత్యంత కిరాతకంగా తుపాకులతో కాల్చి, మరణాయుధాలతో దాడి చేసి హత్య చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ జంట హత్యల కేసుకు సంబంధించి వన్ టౌన్ పోలీసులు తమ చార్జిషీట్లో 23 మంది పాల్గొన్నట్లు పేర్కొంది. దీనిపై పది సంవత్సరాలుగా కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. చివరకు అక్టోబర్ 24 వ తేదీ జిల్లా కోర్టు నందు తొమ్మిదవ అదనపు మెజిస్ట్రేట్ శ్రీనివాసరావు కేసులో ఏ వన్ నుండి ఏ 5 వరకు చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్, జై ప్రకాష్ రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ దోషులుగా నిర్ధారించారు. అలాగే మిగిలిన 18 మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది.తదుపరి ఐదు మందికి శిక్ష ఖరారు ను అక్టోబర్ 27వ తేదీన వెల్లడిస్తామని చెప్పడం జరిగింది. అయితే 27 న దోషుల వాంగ్మూలం, 28 న బాధిత కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను తీసుకోవడం జరిగింది. ఇక శిక్ష ఖరారు చేస్తారు అన్న నేపథ్యంలో మరోసారి వాయిదా జరిగింది. ఎట్టకేలకు శుక్రవారం న్యాయ మూర్తి ఐదు మంది దోషులైన చంద్రశేఖర్ అలియాస్ చింటూ , వెంకటాచలపతి అలియాస్ వెంకటేష్, జై ప్రకాష్ రెడ్డి, మంజునాథ్, వెంకటేష్ లకు మరణశిక్ష విధిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు. గురువారం తీర్పు కచ్చితంగా వెలువడుతుందని గ్రహించి జిల్లా ఎస్పీ తుషార్ దూడీ ఆదేశాల మేరకు డిఎస్పి సాయినాథ్ ఆధ్వర్యంలో వన్ టౌన్ ,టూ టౌన్ సిఐల నేతృత్వంలో నగరంలో భారీ పోలీసు బందోబస్తును అలాగే 144 సెక్షన్ ను విధించడం జరిగింది. తీర్పు వెలువడిన అనంతరం నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది. న్యాయ దేవత కళ్ళు తెరిచింది. అన్యాయం ఓడింది... మా అత్తమామల ఆత్మ కచ్చితంగా శాంతిస్తుంది. చుడ చైర్ పర్సన్ కటారి హేమలత. తమ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న అత్తమామలైన కటారి అనురాధ, కటారి మోహన్ లను నగరపాలక సంస్థ కార్యాలయంలోని అత్యంత కిరాతకంగా కాల్చి హత్య చేసిన దోషులకు న్యాయస్థానం మరణశిక్ష విధించడం తాము స్వాగతిస్తున్నామని న్యాయస్థానం వెలువరించిన తీర్పు తో అన్యాయంపై అన్యాయం గెలిచిందని న్యాయదేవత కళ్ళు తెరిచి దోషులపై కన్నెర్ర చేసిందని పేర్కొన్నారు. సుమారు పది సంవత్సరాల పాటు తమ కుటుంబ న్యాయం కోసం న్యాయస్థానంలో పోరాటం చేశామని కంటిపై కినుకు లేకుండా న్యాయం కోసం ఎదురుచూడడం జరిగిందన్నారు. అయినా న్యాయం తమ వైపు ఉందని ప్రగాఢ విశ్వాసంతో పోరాటం జరిగిందని చివరకు న్యాయదేవత కళ్ళు తెరచి 5 మందికి మరణశిక్ష విధించడం తో మా అత్త ,మామ లైన కటారి అనురాధ కటారి మోహన్లా ఆత్మ శాంతిస్తుందని అన్నారు.

ఈ కేసుకు సంబంధించి తమకు అండగా ఉన్న తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ప్రింట్ అండ్ మీడియా పాత్రికేయ సోదరులకు, తమ శ్రేయోభిలాషులకు పోలీసు యంత్రాంగానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అత్త మామల మరణం నుండి తేరుకోక మునుపే విధి వక్రీకరించి తన భర్త కటారి ప్రవీణ్ కూడా మృతి చెందడంతో పెద్ద దిక్కు లేకుండా న్యాయం కోసం పోరాడిన తమకు ఈ తీర్పు ఊరట కల్పించడంతోపాటు సమాజంలో న్యాయం న్యాయానికే ఉంటుందని తేల్చి చెప్పింది అన్నారు. ఆమెతోపాటు వారి కుటుంబ సభ్యులు కిరణ్, లావణ్య, మాజీ కార్పొరేటర్ కంద లతోపాటు వారి శ్రేయోభిలాషులు ఉన్నారు.

### సీఎం సీరియస్

# క్రమశిక్షణ కమిటీకి కేశినేని-కొలికపూడి విభేధాలు



ఏపీ స్టేట్ బ్యూరో ,సూర్య ప్రధాన ప్రతినిధి : రచ్చకెక్కుతున్న పార్టీ విభేధాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. శుక్రవారం పార్టీ కార్యాలయానికి వచ్చిన ముఖ్యమంత్రి ఇటీవల కేశినేని–కొలికపూడిల మధ్య జరుగుతున్న వివాదాలపై పార్టీ సీనియర్ నాయకులతో చర్చించారు. పార్టీ నియమావళికి భిన్నంగా ఎవరూ వ్యవరించినా సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని సీఎం స్పష్టం చేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఇవాళ(శుక్రవారం) టీడీపీ నేతలతో చంద్రబాబు

**లండన్ పర్యటన తరువాత ఇద్దరితో చర్చించనున్న సీఎం**

సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు సీఎం చంద్రబాబు.ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్ర బాబు .కొంతమంది ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పారు. తాను ఒక గంట కూర్చొని హెూమ్ వర్క్ చేస్తే సరిపోతుందని చెప్పుకొచ్చారు.



మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుఫాను నష్టం అంచనాలు జరిగిందా, లేదా..? పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా? లేదా? అనే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.**
**CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427**

దిగువ శాఖలనుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025. Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 22-11-2025 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**ARAGONDA-CHITOOR:** 3732000102, 3732000112, 3732000118, 3732000143, 3732000145, 3732000151, 3732000155, 3732000159, 3732000177, 3732000182, 3732000183, 3732000221, 3732000234, 3732000235, 3732000236, 3732000248, 3732000255, 3732000259, 3732000260, 3732000268, 3732000276, 3732000277, 3732000278, 3732000279, 3732000282, 3732000285, 3732000300, 3732000341, 3732000347, 3732000361, 3732000366, 373200758, 373200759. **BAIREDDIPALLE-CHITTOOR:** 3702000127, 3702000161, 3702000203, 3702000224, 3702000274, 3702000329, 3702000339, 3702000344, 3702000356, 3702000365, 3702000369, 3702000372, 3702000375, 3702000380, 3702000391, 3702000414, 3702000446, 3702000465, 3702000470, 3702000476, 3702000478, 3702000484, 3702000486, 3702000493, 3702000512, 3702000517, 3702000537, 3702000547, 3702000603, 3702000648, 3702000649, 3702000668. **BANGARUPALEM:** 3300000182, 3300000196, 3300000203, 3300000205, 3300000220, 3300000223, 3300000250, 3300000290, 3300000319, 3300000324, 3300000327, 3300000363, 3300000364, 3300000369, 3300000387, 3300000396, 3300000414, 3300000418, 3300000421, 3300000427, 3300000442, 3300000450, 3300000456, 3300000472, 3300000479, 3300000487, 3300000502, 3300000506, 3300000507, 3300000508, 3300000509, 3300000514, 3300000516, 3300000529, 3300000537, 3300000540, 3300000558, 3300000565, 3300000577, 3300000602, 3300000615, 3300000617, 3300000618, 3300000619, 3300000637, 3300000644, 3300000653, 3300000655, 3300000657, 3300000660, 3300000662, 3300000666, 3300000667, 3300000669, 3300000674, 3300001798, [illegible] 3733000943, 3733000968, 3733000985, 3733000986, 3733001006, 3733001013, 3733001014, 3733001015, 3733001052, 3733001081, 3733001082, 3733001116, 3733001187, 3733001203, 3733001252, 3733001274, 373303897, 373304116, 373304349, 373304426. **VARADAIAHPALEM-CHITOOR:** 3673000210, 3673000211, 3673000248, 3673000267, 3673000280, 3673000311, 3673000344, 3673000371, 3673000372, 3673000373, 3673000391, 3673000401, 3673000407, 3673000417, 3673000456, 3673000458, 3673000467, 3673000477, 3673000491, 3673000492, 3673000496, 3673000497, 3673000499, 3673000506, 3673000519, 3673000524, 3673000525, 3673000526, 3673000539, 3673000550, 3673000552, 3673000553, 3673000568, 3673000571, 3673000572, 3673000574, 3673000576, 3673000582, 3673000592, 3673000620, 3673000622, 3673000627, 3673000640, 3673000655, 3673000675, 3673000681, 3673000685, 3673000697, 3673000699, 3673000704, 3673000707, 3673000723, 3673000725, 3673000735, 3673000736, 3673000742, 3673000743, 3673000799, 3673000819, 3673000820, 3673000867, 3673000878, 3673000896, 3673000902, 3673000915, 3673000932, 3673000934, 3673000951, 3673000960, 367303445, 367303554. **VENKATAGIRI KOTA:** 1191000277, 1191000319, 1191000329, 1191000339, 1191000378, 1191000397, 1191000441, 1191000461, 1191000506, 1191000538, 1191000540, 1191000548, 1191000612, 119102084.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 04-12-2025 ఉ.10.00 గం.లకు **Tirupathi I 2:** First Floor, Krishnaveni Towers, 20-2-678, Tirumala Bypass Road, Korlagunta Jn, Opposite Arogya Pharmacy, Tirupathi, Andhra Pradesh, 517501. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

సూర్య సంపాదకీయం
విజయవాడ
శనివారం
1 నవంబర్ 2025
4

# ప్రకృతి వైపరీత్యాలు ఓ వైపు - మానవతప్పిదాలు ఇంకో వైపు!

● విపత్తులు తీర ప్రాంతాల ప్రజల జీవితాలపై పెను ప్రభావం ● ఆకస్మిక వరదలు ఆ పర్వత ప్రాంత ప్రజల జీవనం అస్తవ్యస్తం ● సరైన నిర్వహణా ప్రణాళిక లేకపోవడం వల్లే పలు చోట్ల తొక్కిసలాటలు
● క్లౌడ్ బరెస్టులతో ఊహించని వర్షపాతం తీవ్రతతో భారీ నష్టాలు
● అత్యవసర సమయాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం కూడా పెనుముప్పే



**తేజస్విని**
**హైదరాబాద్**

ప్రస్తుతం భారతదేశం ఒకవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల, మరోవైపు మానవ తప్పిదాల వల్ల సంభవించే ప్రమాదాల వల్ల తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఇప్పటికే సంభవించిన మంథ తుఫాను వంటి విపత్తులు తీర ప్రాంతాల ప్రజల జీవితాలపై ఎంతటి పెను ప్రభావాన్ని చూపాయో మనం చూశాం. ఈ తుఫానుల వల్ల పంటలు నాశనమయ్యాయి, ఇళ్లు కూలిపోయాయి, రోడ్లు తెగిపోయి మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాగే, ఉత్తరాఖండ్లో తరచుగా సంభవించే కొండచరియలు విరిగిపడటం మరియు ఆకస్మిక వరదలు ఆ పర్వత ప్రాంత ప్రజల దైనందిన జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. వాతావరణంలో వస్తున్న తీవ్ర మార్పుల కారణంగా, ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల యొక్క తీవ్రత, సంఖ్య పెరుగుతున్నాయి. ఈ విపత్తులు దేశ ఆర్థిక వృద్ధికి, ముఖ్యంగా వ్యవసాయ రంగానికి పెద్ద దెబ్బగా మారుతున్నాయి.ప్రకృతి విపత్తుల మాదిరిగానే, మానవ తప్పిదాల వల్ల సంభవించే ప్రమాదాలు కూడా ఎంతో మంది ప్రాణాలను హరించి వేస్తున్నాయి. కర్నూలులో జరిగిన బస్సు అగ్ని ప్రమాదం, తమిళనాడులోని కరూర్ ప్రాంతంలో జరిగిన సంఘటనలు (బస్సు ప్రమాదం లేదా ఇతర ప్రమాదాలు) రవాణా వ్యవస్థలో మరియు ప్రజల భద్రతా విషయంలో ఉన్న లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. దేవాలయాల వద్ద లేదా ఇతర పెద్ద సమావేశాల వద్ద జరిగే తొక్కిసలాటలు (స్టాంపీడ్స్) సరైన నిర్వహణా ప్రణాళిక లేకపోవడం, భద్రతా సిబ్బంది లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు నిర్లక్ష్యం మరియు కఠినమైన భద్రతా నియమాలు పాటించకపోవడం వల్లే సంభవిస్తాయి. ఈ రకమైన ప్రమాదాల వల్ల ప్రజలలో వ్యవస్థలపై నమ్మకం సన్నగిల్లి, ఒక రకమైన భయం నెలకొంటుంది.

భారతదేశం వాతావరణ మరియు భౌగోళిక మార్పుల కారణంగా అనేక రకాల ప్రకృతి వైపరీత్యాలకు తరచుగా గురవుతోంది. వీటిలో అతి ముఖ్యమైనవి తుఫానులు, కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు వంటివి. గతంలో తీరాన్ని తాకిన మంథ తుఫాను లాంటివి, బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున తరచుగా ఏర్పడుతున్నాయి. ఈ అధిక సముద్ర ఉష్ణోగ్రతలు తుఫానులకు మరింత శక్తినిచ్చి, అవి తీరం వెంబడి భారీ గాలివాన, వరదలు మరియు సముద్రపు అలల ఉద్ధృతికి కారణమవుతాయి. దీనివల్ల తీర ప్రాంతాలలో నివసించే ప్రజల ఇళ్లు, వ్యవసాయ పంటలు మరియు మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఉత్తరాఖండ్ వంటి పర్వత ప్రాంతాలలో సంభవించే కొండచరియలు విరిగిపడటం (ల్యాండ్స్లైడ్స్) మరియు ఆకస్మిక వరదలకు (ఫ్లాష్ ఫ్లడ్స్) ప్రధాన కారణం అధిక వర్షపాతం మాత్రమే కాదు, అశాస్త్రీయ నిర్మాణాలు మరియు అడవులను నరికివేయడం కూడా. కొండ వాలుల వెంట రోడ్లు వేయడానికి, విద్యుత్ ప్రాజెక్టుల కోసం చేసే పెద్ద ఎత్తున తవ్వకాలు నేల యొక్క పట్టును సడలించి, వర్షం వచ్చినప్పుడు అవి సులభంగా విరిగిపడేలా చేస్తున్నాయి. అడవులు మరియు వాటి వేర్లు నేలను పట్టి ఉంచుతాయిబీ వాటిని తొలగించడం వల్ల నేల బలహీనపడుతుంది. అలాగే, మేఘాలు అకస్మాత్తుగా పగిలిపోయినప్పుడు లేదా వర్షపాతం తీవ్రత పెరిగినప్పుడు నదులలో నీటి మట్టం ఒక్కసారిగా పెరిగి, సమీప ప్రాంతాలను ముంచెత్తి ఆకస్మిక వరదలకు దారితీస్తుంది. ఈ విపత్తులు రహదారులు, వంతెనలను ధ్వంసం చేసి, ప్రజల రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తాయి.ఢిల్లీలో వాయు కాలుష్యం కూడా ఒక ప్రధాన ఆరోగ్యపరమైన విపత్తుగా మారింది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. శీతాకాలంలో చుట్టుపక్కల రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలలో వ్యవసాయ వ్యర్థాలను (పంట కోసిన తర్వాత మిగిలిన గడ్డిని) తగులబెట్టడం వల్ల వెలువడే పొగ అంతా గాలి ద్వారా ఢిల్లీలోకి చేరుతుంది. దీనికి తోడు, ఢిల్లీ నగరంలో వాహనాల నుండి వచ్చే పొగ, పారిశ్రామిక ప్రాంతాల నుండి వచ్చే ధూళి కణాలు కలిసిపోయి గాలి నాణ్యతను అత్యంత దారుణంగా మారుస్తాయి. చల్లని వాతావరణం కారణంగా, భూమికి దగ్గరగా ఉండే గాలి పొర స్థిరంగా ఉండటం వల్ల, ఈ కాలుష్య కాలాలు పైకి పోకుండా నగరంలోనే పేరుకుపోతాయి. దీని ఫలితంగా ప్రజలు శ్వాసకోశ సమస్యలు, ఉబ్బసం ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.

ప్రకృతి వైపరీత్యాల మాదిరిగానే, మానవ తప్పిదాల కారణంగా సంభవించే ప్రమాదాలు కూడా భారతదేశంలో పెద్ద సంఖ్యలో ప్రాణ నష్టానికి దారితీస్తున్నాయి. ఈ ప్రమాదాలలో ముఖ్యమైనవి రవాణా ప్రమాదాలు (బస్సు అగ్ని ప్రమాదాలు వంటివి), అగ్ని ప్రమాదాలు మరియు తొక్కిసలాటలు (స్టాంపీడ్స్). కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం లాంటివి వాహనాల నిర్వహణలో ఉన్న తీవ్రమైన లోపాలను మరియు భద్రతా నిబంధనలను పాటించకపోవడాన్ని తెలియజేస్తాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహనాలలో అనవసరమైన మార్పులు చేయడం, పాతబడిపోయిన భాగాలను మార్చకపోవడం వంటివి ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలు. దీనికి తోడు, పట్టణాల్లోని ఇరుకు సందుల్లో అక్రమ నిర్మాణాలు మరియు సరైన విద్యుత్ కనెక్షన్లు లేకపోవడం వల్ల తరచుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

పెద్ద ఎత్తున జరిగే సామూహిక సమావేశాలు, ఉత్సవాలు లేదా దేవాలయాల వద్ద జరిగే తొక్కిసలాటలు (స్టాంపీడ్స్) పూర్తిగా నిర్వహణ లోపాల కారణంగానే జరుగుతాయి. ఒకేసారి పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడినప్పుడు, సరైన జన నియంత్రణ (క్రౌడ్ కంట్రోల్) లేకపోవడం, అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) మూసివేయడం లేదా ఇరుకుగా ఉండటం వంటివి భయానక పరిస్థితులకు దారితీస్తాయి. ప్రజలను నిర్వహించడంలో పోలీసు మరియు వాలంటీర్ల శిక్షణ సరిగా లేకపోవడం, సమాచార లోపం మరియు అత్యవసర సమయాల్లో స్పష్టమైన మార్గదర కాలు లేకపోవడం కూడా ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ మానవ తప్పిదాల వల్ల కలిగే నష్టం, ప్రకృతి వైపరీత్యాల నష్టం కంటే ఏ మాత్రం తక్కువ కాదు.

ఈ మానవ తప్పిదాలను నివారించడానికి, నిబంధనలను కఠినంగా అమలు చేయాలి. రవాణా సంస్థలు తమ వాహనాలకు తరచుగా, ఖచ్చితమైన భద్రతా తనిఖీలు నిర్వహించాలి. డ్రైవర్లకు భద్రతా శిక్షణ ఇవ్వడం, వారి పని వేళలను నియంత్రించడం తప్పనిసరి. అగ్ని ప్రమాదాల నివారణకు, అన్ని భవనాలలో, ముఖ్యంగా ప్రజా సంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అక్రమ మరియు భద్రతా ప్రమాణాలు లేని నిర్మాణాలను తొలగించాలి. విద్యుత్ సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షించాలి. తొక్కిసలాటలను నివారించడానికి, కార్యక్రమ నిర్వాహకులు శాస్త్రీయ ప్రణాళికను సిద్ధం చేయాలి. జన ప్రవాహాన్ని (ఫ్లో ఆఫ్ పీపుల్) నియంత్రించడానికి వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలి. నిఘా కెమెరాలు మరియు అత్యవసర పరిస్థితుల కోసం స్పష్టమైన మైకుల ద్వారా సూచనలు ఇచ్చే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అత్యవసర ద్వారాలు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలి. అన్నిటికంటే ముఖ్యంగా, భద్రతా నిబంధనలను ఉల్లంఘించిన వ్యక్తులు లేదా సంస్థలపై భారీ జరిమానాలు మరియు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ బాధ్యతాయుతమైన వైఖరి మరియు నిబంధనల కఠిన అమలు ద్వారా మాత్రమే మనం ఇటువంటి ప్రమాదాలను అరికట్టి, ప్రజలకు భద్రతను కల్పించగలుగుతాము.

ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా సమీపంలో సంభవించిన బస్సు అగ్ని ప్రమాదం దేశంలో ప్రయాణికుల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. ఈ దారుణ సంఘటనలో ఎంతో మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్రంగా గాయపడటం జరిగింది. రాత్రి సమయంలో ప్రయాణిస్తున్న ఈ బస్సు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుంది. క్షణాల్లో మంటలు బస్సంతా వ్యాపించడంతో, అందులో ఉన్నవారికి బయటపడే అవకాశం లేకుండా పోయింది. ఈ ప్రమాదాలు రవాణా వ్యవస్థలో ఉన్న భద్రతా లోపాలను, అలాగే నిర్వహణలో ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింపింది.

సాధారణంగా ఈ రకమైన బస్సు అగ్ని ప్రమాదాలు కేవలం ఒకే ఒక్క కారణం వల్ల కాకుండా, అనేక రకాల లోపాలు ఒకేసారి జరగడం వల్ల సంభవిస్తాయి. కర్నూలు ఘటనకు సంబంధించి అధికారులు మరియు నిపుణులు గుర్తించిన ప్రధాన కారణాలలో విద్యుత్ లోపాలు ముఖ్యమైనవి. బస్సు లోపల ఉన్న విద్యుత్ వైరింగ్లో పాతబడిన లేదా దెబ్బతిన్న తీగల నుండి షార్ట్ సర్క్యూట్ సంభవించడం వల్ల చిన్న నిప్పు రాజుకుంటుంది. ఈ నిప్పు క్రమంగా బస్సు లోపలి భాగాలలో ఉపయోగించిన ప్లాస్టిక్, గుడ్డ సీట్లకు అంటుకుని, మంటలు అత్యంత వేగంగా బస్సంతా వ్యాపించడానికి దారితీస్తుంది.

మరొక ముఖ్యమైన కారణం వాహన నిర్వహణలోపం. బస్సును సరిగా నిర్వహించకపోవడం వల్ల, ముఖ్యంగా ఇంధన వ్యవస్థ (ఫ్యూయల్ సిస్టమ్) లేదా ఇంజిన్ భాగాలలో నూనె లేదా ఇంధనం లీకేజీలు ఉన్నప్పుడు, అధిక వేడికి అవి అంటుకుని మంటలు చెలరేగే అవకాశం ఉంటుంది. బస్సు తయారైన తర్వాత, సమయానికి నిర్వహణ పనులు చేయకపోవడం, పాతబడిన భాగాలను మార్చకపోవడం వంటి నిర్లక్ష్యం కూడా ఈ ప్రమాద తీవ్రతను పెంచుతుంది. ఈ నిర్వహణ లోపాలు బస్సులో మంటలు చెలరేగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి.

ప్రమాదం సంభవించిన తర్వాత ప్రయాణికులను కాపాడే విషయంలో జరిగిన లోపం ఏమిటంటే, బస్సులలో అగ్నిమాపక పరికరాలు (ఫైర్ ఎక్స్టింగ్విషర్లు) ఉన్నప్పటికీ, అవి సరిగా పనిచేయకపోవడం లేదా ప్రయాణికులకు అందుబాటులో లేకపోవడం. ఒకవేళ చిన్న మంటలు ప్రారంభమైనా, వెంటనే వాటిని ఆర్పే అవకాశం ప్రయాణికులకు లేదా డ్రైవర్, క్లీనర్ వంటి సిబ్బందికి లభించదు. దీనికి తోడు, అత్యవసర ద్వారాల విషయంలోనూ పెద్ద సమస్య తలెత్తింది.

(మిగతా రేపటి సంచికలో0

# ప్రతీకార జ్వాలలు.. దేశ ఐక్యతకు సవాలు!

● ప్రతీకార జ్వాలలు.. దేశ ఐక్యతకు సవాలు! ● ఇందిర చేసిన బ్లూ స్టార్ చర్య ప్రత్యక్ష పర్యవసానం
● దేశ రాజధానిలో ప్రధానమంత్రి , ఉక్కుమహిళ దారుణంగా హత్య● రాజకీయ వ్యూహంలో జరిగిన దారుణమైన పొరపాటుతో పెద్ద విషాదం ● అల్లర్లు సహజంగా పుట్టినవి కావుబీ అవి రాజకీయ ప్రేరేపితాలు
● చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోకుంటే, దేశంలో మళ్లీ అస్థిరత పునరావృతం



**ఫిరోజ్ ఖాన్**
**9640466464**

సరిగ్గా ఈ రోజే.. 1984 అక్టోబరు 31న దేశ రాజధానిలో ప్రధానమంత్రి ఇందిరా నాయకురాలు దారుణంగా హత్యకు గురయ్యారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు, ఇది 1984 జూన్ 1 నుండి జూన్ 8 వరకు జరిగిన బ్లూ స్టార్ చర్య యొక్క ప్రత్యక్ష పర్యవసానం. మతం, రాజకీయ అధికారం మధ్య జరిగిన అత్యంత ప్రమాదకరమైన సంఘర్షణ ఇది. వేర్పాటువాదాన్ని అణచివేయడం పేరుతో, పవిత్ర స్థలంపైకి సైన్యాన్ని పంపాలనే ఆమె నిర్ణయం, సిక్కు సమాజం గుండెల్లో తీవ్రమైన ఆగ్రహాన్ని నింపింది. దేశ సమగ్రత కోసం తీసుకున్న నిర్ణయం ఆమె ప్రాణాన్నే బలి కోరింది. నాయకురాలిగా ఆమె ధైర్యాన్ని చూపినా, రాజకీయ వ్యూహంలో జరిగిన దారుణమైన పొరపాటు దేశాన్ని విషాదంలోకి నెట్టింది.అక్టోబరు 31 ఉదయం జరిగిన ఈ హత్య, దేశ భద్రతా యంత్రాంగం ముఖంపై కొట్టిన దెబ్బ. ఆమె తన అంగరక్షకులను తొలగించడానికి నిరాకరించింది. ఇది ఆమె గొప్ప మనసును చూపినా, అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి తీసుకునే నిర్లక్ష్యపు చర్యగా చరిత్రలో నిలిచింది. అంతకుముందే హెచ్చరికలు ఉన్నా, కేవలం వ్యక్తిగత భావోద్వేగాల కారణంగా భద్రతను నిర్లక్ష్యం చేయడం అక్షరాలా క్షమించరాని తప్పు. అధికారం, నిజాయితీకి బదులు వ్యక్తిగత నమ్మకాన్ని ఎంచుకోవడం, విషాదానికి దారితీసిన పెద్ద వైఫల్యం. ఈ చర్య దేశ భద్రతా విధానాలపై తీవ్ర ప్రశ్నలను వేసింది.

హత్య తర్వాత జరిగిన పరిణామాలు హత్య కంటే మరింత దారుణం. 1984 నవంబర్ మొదటి వారంలో ఢిల్లీ సహా ఉత్తర భారత ప్రాంతాలలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లు సహజంగా పుట్టినవి కావుబీ అవి రాజకీయ ప్రేరేపితమైనవి. పాలక వ్యవస్థ, శాంతి భద్రతలను కాపాడటంలో తీవ్రంగా విఫలమైంది. వేలాది మంది అమాయక పౌరులు తమ ప్రాణాలు కోల్పోయారు. ఈ నరమేధం, దేశ రాజ్యాంగం యొక్క లౌకికవాద మూలాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. అల్లర్లను ఆపడంలో పాలకుల నిస్సత్తువ, కార్యదక్షత లేమిని ప్రపంచానికి స్పష్టం చేసింది.హత్య చేసిన నిందితులకు ఉరిశిక్ష అమలు అయినప్పటికీ (1989 జనవరి 6), అల్లర్లకు కారణమైన రాజకీయ నాయకులు, వ్యవస్థీకృత నేరగాళ్లు మాత్రం దశాబ్దాలుగా చట్టం నుంచి తప్పించుకున్నారు. ఇది దేశ న్యాయ వ్యవస్థ, రాజకీయాలపై ప్రజల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేసింది. న్యాయ విచారణ కమిషన్ల ఏర్పాటు, నివేదికలు కేవలం కంటి తుడుపు చర్యలు మాత్రమే అయ్యాయి. బాధితులకు న్యాయం జరగడంలో ఆలస్యం జరుగుతున్నంత కాలం, ఆ గాయం మానదు. అన్యాయం జరిగిందని భావించిన సమూహాలు శాంతిని విశ్వసించడం కష్టం అవుతుంది.

ఇందిరా నాయకురాలి హత్య తరువాత ఆమె కుమారుడు రాజీవ్ తక్షణమే అధికారాన్ని చేపట్టారు. ఈ విషాదంపై వచ్చిన సానుభూతి పవనాలు, 1984 డిసెంబర్ ఎన్నికలలో పాలక పార్టీకి అఖండ విజయాన్ని అందించాయి. ఇది కేవలం దేశ ఐక్యతకు ఓటు కాదుబీ ఇది భావోద్వేగాల ఆధారిత రాజకీయ విజయం. ఈ సంఘటన భారత రాజకీయాలలో వంశపారంపర్య పాలనను బలంగా నాటుకునేందుకు దారి తీసింది. దేశం యొక్క అత్యున్నత అధికారం, వ్యక్తిగత విషాదం ద్వారా ప్రభావితం కావడం, ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ప్రపంచ దేశాలు ఈ హత్యను ఖండించినా, వారి ప్రధాన దృష్టి భారతదేశంలో తలెత్తే అస్థిరత, దాని వల్ల తమ ప్రయోజనాలకు కలిగే నష్టంపైనే ఉంది. ఇటువంటి సంఘటనలు, ఉగ్రవాదం పట్ల రాజ్యాలు తీసుకునే నిర్ణయాల తీవ్రతను, వాటి పరిణామాలను ప్రపంచానికి వెల్లడించాయి. ఈ చర్య దక్షిణాసియా ప్రాంతీయ భద్రతకు ఒక ప్రమాద సంకేతంగా నిలిచింది. ఒక నాయకురాలి నిర్ణయం, ఒక జాతిపై సామూహిక ప్రతీకారం, ఆ తరువాత వ్యవస్థాగత వైఫల్యం ఈ విషాద గొలుసు ప్రపంచ రాజకీయాలకు ఒక గుణపాఠం చెప్పింది. 1984నాటి ఆ గాయం నేటికీ భారత రాజకీయాలను వెంటాడుతోంది. లౌకికవాదం, అల్ప సంఖ్యాకుల భద్రత, పాలన బాధ్యత వంటి అంశాలపై ఆ సంఘటనల ప్రభావం ఇంకా ఉంది. నాటి బ్లూ స్టార్ చర్య, హత్య, అల్లర్లు పాలకులకు ఒక ఘాటైన పాఠం చెప్పాలి: రాజకీయం ప్రజల నమ్మకాన్ని కాపాడాలి, కేవలం అధికారాన్ని నిలుపుకోవడానికి కాదు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోకుంటే, దేశంలో మళ్లీ ఇటువంటి అస్థిరత పునరావృతం అయ్యే ప్రమాదం ఉంది.

# దీపావళి అనంతర ఢిల్లీ వాయు కాలుష్యం: క్లౌడ్ సీడింగ్ పరిష్కారమా?

దేశ రాజధాని ఢిల్లీ ప్రతీ ఏటా చలికాలం ఆరంభంలో, ముఖ్యంగా దీపావళి పండుగ ముగిసిన వెంటనే, తీవ్రమైన వాయు కాలుష్య సంక్షోభాన్ని ఎదుర్కోవడం ఒక నిరంతర సవాలుగా మారింది. ఈ సమయంలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) స్థాయిలు సులభంగా 401 నుండి 500 మధ్య ఉండే అత్యంత ప్రమాదకరమైన 'తీవ్రమైన' స్థాయిని చేరుకుంటాయి. పండుగ సందర్భంగా కాల్చే బాణసంచా నుండి వెలువడే ఉద్గారాలు, పొరుగు రాష్ట్రాలైన హర్యానా, పంజాబ్లలో జరిగే పంట వ్యర్థాల దహనం వలన చల్లని, నిశ్చలమైన వాతావరణం కలిసిపోయి, గాలిలో పిఎం 2.5, పిఎం 10 వంటి సూక్ష్మ కణాల సాంద్రతను విపరీతంగా పెంచుతాయి. ఈ కాలుష్య మేఘం ఢిల్లీని వాయు కాలుష్య గనిగా మార్చింది. తక్షణ ఉపశమనం కోసం ఢిల్లీ ప్రభుత్వం, ఐఐటీ-కాన్పూర్ వంటి పరిశోధనా సంస్థలు క్లౌడ్ సీడింగ్ అంటే కృత్రిమ వర్షం అనే వినూత్న శాస్త్రీయ పరిష్కారం వైపు దృష్టి సారించాయి. గాలిలో పేరుకుపోయిన విష కణాలను వర్షం ద్వారా నేలపైకి కడిగివేసి, ప్రజలకు తాత్కాలికంగా మెరుగైన గాలిని అందించాలనే ఆశతో ఈ ప్రయత్నం చేయడం జరిగింది.

**ఢిల్లీలో దీపావళి తర్వాత వాతావరణ కాలుష్యం:** ఏక్యూఐ అనేది ఆరు ప్రధాన కాలుష్య కారకాలైన సూక్ష్మ కణాలు పిఎం 2.5, పిఎం 10, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, ఓజోన్ ఆధారంగా గాలి నాణ్యతను కొలవడానికి ఉపయోగించే ఒక ముఖ్యమైన కొలమానం. ఈ సూచీ 0 నుండి 500 వరకు ఉంటుంది. గాలి ఎంత ప్రమాదకరంగా ఉందో ఇది సాధారణ పౌరులకు తెలియజేస్తుంది. ఢిల్లీలో దీపావళి తర్వాత ఈ స్థాయిల పెరుగుదల గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళన కలిగిస్తోంది. ఉదాహరణకు దీపావళి రాత్రి ఈ సూచిక 'చాలా దారుణమైన' స్థాయికి పడిపోయింది. ఆ మరుసటి రోజు ఉదయానికల్లా 'తీవ్రమైన' స్థాయికి చేరుకుంది. ఈ స్థాయిలో, కాలుష్యం కేవలం శ్వాసకోశ లేదా గుండె జబ్బులు ఉన్నవారిని మాత్రమే కాకుండా, ఆరోగ్యవంతులైన ప్రజలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది తీవ్రమైన శ్వాస సమస్యలకు ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. ఈ కాలుష్యం సాధారణంగా పది రోజుల నుండి రెండు వారాల పాటు కొనసాగుతుంది, నగరంపై దట్టమైన పొగమంచు దుప్పటి కప్పుతుంది, దృశ్యతను తగ్గిస్తుంది. విమాన రాకపోకలకు కూడా అంతరాయం కలిగిస్తుంది. ఢిల్లీ ఎదుర్కొనే ఈ వాయు కాలుష్యం కేవలం బాణసంచా వలనే కాకుండా, భూమికి దగ్గరగా పేరుకుపోయే విషపూరిత పొగను వాతావరణం పై పొరలకు తీసుకెళ్లడానికి సరిపడా గాలి లేకపోవడం వంటి వాతావరణ శాస్త్రపరమైన అంశాలు కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**క్లౌడ్ సీడింగ్ సాంకేతికతతో ఢిల్లీ ప్రస్తుత ప్రయత్నం:** క్లౌడ్ సీడింగ్ అనేది శాస్త్రీయంగా వాతావరణ మార్పు సాంకేతికత అని కూడా పిలుస్తారు. ఇది కృత్రిమంగా వర్షపాతాన్ని లేదా హిమపాతాన్ని ప్రేరేపించే ఒక ప్రక్రియ. ఈ పద్ధతిలో, సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లేదా పొడి మంచు వంటి తేమను పీల్చుకునే రసాయనాలను ప్రత్యేకంగా రూపొందించిన విమానాలు లేదా డ్రోన్ల ద్వారా మేఘాల అత్యంత చల్లని భాగాలపై చల్లుతారు. ఈ రసాయన కణాలు మేఘాలలో ఉన్న నీటి ఆవిరిని తమ చుట్టూ కేంద్రీకరించి, ఘనీభవన కేంద్రాలుగా పనిచేస్తాయి. దీని ఫలితంగా నీటి బిందువులు బరువెక్కి వర్షం రూపంలో భూమిపై పడతాయి.

**ఢిల్లీలో ఈ ప్రయత్న ప్రధాన లక్ష్యం:** వర్షపాతం పెంచడం కంటే, కాలుష్య కణాలను తొలగించడమే. ఈ వర్షం కురిసినప్పుడు, అది గాలిలోని విషపూరితమైన పిఎం 2.5, పిఎం 10 ఇతర ధూళి కణాలను పీల్చుకొని, వాటిని నేలపైకి తీసుకువస్తుంది. దీనిని "శుభ్రపరిచే ప్రభావం (వాష్అవుట్ ఎఫెక్ట్)" అని పిలుస్తారు. దీని ద్వారా గాలి నాణ్యత తక్షణమే మెరుగుపడుతుంది. ఢిల్లీ ప్రభుత్వం ఐఐటీ-కాన్పూర్ సహకారంతో, పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ నుండి అనుమతులు పొంది, ఈ పరీక్షలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి, వాతావరణంలో కనీసం 40% కంటే ఎక్కువ తేమ, తగినంత సాంద్రత కలిగిన మేఘాలు ముఖ్యంగా నింబోస్ట్రాటస్ మేఘాలు ఉండాలి. ఈ మేఘాలుఒక ముఖ్యమైన మధ్యస్థ మేఘ రకం. ఇవి దట్టంగా, బూడిద రంగుతో ఉండి, ఆకాశాన్ని పూర్తిగా కప్పేసేవిగా కనిపిస్తాయి. నింబోస్ట్రాటస్ మేఘాలు చాలా కాలం పాటు సాగే విస్తృత వర్షాలను కలిగిస్తాయి, వడగండ్ల వర్షం లేదా ఉరుములు ఇవి సాధారణంగా ఇవ్వవు. వాతావరణ పరిస్థితులు అనుకూలించనందున ఈ ప్రయోగం తరచుగా వాయిదా పడుతున్నప్పటికీ, కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అ(ౌ)తున్న ఢిల్లీకి ఇది ఒక ఆశ.

**క్లౌడ్ సీడింగ్ చరిత్ర - ఫలితాలు:** ఈ సాంకేతికత మన దేశానికి కొత్తేమీ కాదు, అయితే దీనిని కాలుష్య నివారణ కోసం ఉపయోగించడం ఇదే తొలిసారి. భారతదేశంలో పూర్వపు ప్రయోగాలను ప్రధానంగా కరువు నివారణ, వర్షపాతం పెంపుదల కోసం నిర్వహించారు. 2003లో మహారాష్ట్రలో వర్షపాతాన్ని పెంచడానికి ఈ సాంకేతికతను విజయవంతంగా ఉపయోగించారు. రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాలలో జరిపిన ప్రయోగాలలో వర్షపాతాన్ని పెంచడంలో ఇది కొంతవరకు విజయం సాధించింది. అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు కూడా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వ్యవసాయానికి, జల వనరులకు మద్దతుగా ఈ పద్ధతిని ఉపయోగించాయి. ఈ ప్రయోగాలలో 25% నుండి 40% వరకు వర్షపాతం పెరుగుదల కనిపించినట్లు కొన్ని నివేదికలు సూచించాయి.

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు దీనిని విజయవంతంగా అమలు చేశాయి. వాతావరణాన్ని నియంత్రించడంలో ప్రపంచంలోనే అత్యంత చురుకైన దేశంగా చైనా ఉంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవానికి ముందు వర్షాన్ని కురిపించి, కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ సాంకేతికతను ఉపయోగించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి ఎడారి దేశాలు ముఖ్యంగా నీటి వనరులను పెంచడానికి, వేసవిలో వర్షపాతాన్ని ప్రేరేపించడానికి ఈ పద్ధతిని నిరంతరం ఉపయోగిస్తున్నాయి. ఈ విధానం ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ, దీని ఫలితాలు పూర్తిగా మేఘాల నాణ్యత, అందుబాటులో ఉన్న తేమ, గాలి దిశ వంటి స్థానిక వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. కాలుష్య నివారణ విషయంలో, ఈ పద్ధతి ద్వారా తక్షణమే మెరుగుపడినప్పటికీ, ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. కాలుష్యానికి మూల కారణాలు పరిష్కరించబడనంత వరకు, గాలి నాణ్యత తక్కువ సమయంలోనే తిరిగి క్షీణించే అవకాశం ఉంది. అంతేకాకుండా, సిల్వర్ అయోడైడ్ వంటి రసాయనాల వల్ల పర్యావరణంపై దీర్ఘకాలిక ప్రభావాలు ఉంటాయా అనే అంశంపై శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తల మధ్య ఇప్పటికీ ఆందోళనలు, చర్చలు కొనసాగుతున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం ఈ పద్ధతి ద్వారా గాలి నాణ్యతను గరిష్టంగా 80-100 పాయింట్ల వరకు మాత్రమే మెరుగుపరచగలరు. ఇది కాలుష్యాన్ని పూర్తిగా తొలగించడానికి సరిపోదు.

**దీర్ఘకాలిక పరిష్కారాల అవసరం:** ఢిల్లీలో ప్రస్తుత ఈ చర్య అనేది వాయు కాలుష్యం అనే తీవ్రమైన సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుంది. అయినప్పటికీ, ఇది కేవలం ఒక తాత్కాలిక చర్య మాత్రమే. దేశ రాజధానిలో శాశ్వత పరిష్కారం రావాలంటే, పంట వ్యర్థాల దహనాన్ని పూర్తిగా అరికట్టడానికి రైతులకు ప్రత్యామ్నాయాలను అందించడం, పారిశ్రామిక ఉద్గారాలను తగ్గించడానికి కఠినమైన చట్టాలు, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం వంటి సుస్థిరమైన మరియు దీర్ఘకాలిక విధానాలను అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ పద్ధతి కేవలం ఒక సంక్షోభ నిర్వహణ సాధనంగా మాత్రమే చూడాలి, అంతేకానీ శాశ్వత పరిష్కారంగా చూడకూడదు.

**డి జె మోహన రావు 9440485824**

## ట్రంప్ ధోరణిపై ప్రపంచం ఒకటవ్వాలి!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయాలు, ముఖ్యంగా పని అనుమతుల (ఉద్యోగ అధికార పత్రం – ఈఏడీ) విషయంలో మరియు వాణిజ్య సుంకాల విషయంలో, భారతదేశం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పని అనుమతుల పునరుద్ధరణపై తీసుకున్న తాజా నిర్ణయం అమెరికాలోని భారతీయ నిపుణులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఇంతకుముందు, విదేశీ కార్మికులు తమ పని అనుమతి పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత, ఆ దరఖాస్తు పరిశీలనలో ఉన్నంతవరకు, వారు సుమారు 540 రోజుల పాటు తమ పనిని తమంతట తాము కొనసాగించుకొని కొనసాగించడానికి అవకాశం ఉండేది. అయితే, అక్టోబర్ 30, 2025 నుండి అమలులోకి వచ్చిన ఈ కొత్త నియమం స్వయంచాలక పొడిగింపు విధానాన్ని రద్దు చేసింది. దీని ప్రకారం, పునరుద్ధరణ దరఖాస్తు సమయానికి ఆమోదం లభించకపోతే, ముఖ్యంగా హెచ్-4 వీసా ఉన్నవారు (భారతీయ నిపుణుల జీవిత భాగస్వాములు) మరియు ఇతర కార్మికులు వెంటనే తమ పనిని ఆపేయవలసి ఉంటుంది. ఈ నిర్ణయం వేలాది మంది భారతీయ సాంకేతిక నిపుణులకు, వారి కుటుంబాలకు, అమెరికాలో వారి భవిష్యత్తుకు సంబంధించి పెద్ద అనిశ్చితిని సృష్టిస్తోంది.

పని అనుమతులతో పాటు, అదనపు పన్నుల (టారిఫ్) విధించడం ద్వారా ట్రంప్ పాలన భారతదేశంపై భారీ వాణిజ్యపరమైన ఒత్తిడిని పెంచుతోంది. భారతదేశం నుండి వచ్చే వస్తువుల దిగుమతులపై అమెరికా ఏకంగా 50 శాతం వరకు సుంకాలు విధించింది. ఈ వస్తువులో కొంత మొత్తం భారతదేశం రష్యా నుండి చమురు కొనడంపై విధించిన జరిమానాగా ఉంది. ఈ అధిక సుంకాల కారణంగా భారతీయ వస్త్రాలు, నగలు, తోలు మరియు సముద్ర ఉత్పత్తులు వంటి ముఖ్యమైన ఎగుమతి రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అమెజాన్, వాల్మార్ట్ వంటి అమెరికాలోని పెద్ద రిటైల్ సంస్థలు కూడా భారత్ నుండి కొత్త సరుకులను తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటువంటి రక్షణ కల్పించే వాణిజ్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తూ, ప్రపంచీకరణ యొక్క ఉనికిపైనే ప్రశ్నలు వేస్తున్నాయి. ఇతర దేశాలు కూడా దీనికి ప్రతిస్పందనగా పన్నులు వేసే అవకాశం ఉండటంతో, అంతర్జాతీయ వాణిజ్యం మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత సంక్లిష్టంలో పడే ప్రమాదం ఉంది.

ఈ సవాళ్లను సమగ్రంగా ఎదుర్కోవడానికి భారతదేశం మరియు ప్రపంచ దేశాలు తప్పనిసరిగా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. భారతదేశం తన ఎగుమతి మార్కెట్లను విస్తరింపచేసుకోవడంపై దృష్టి పెట్టాలి. కేవలం అమెరికాపై ఆధారపడకుండా, ఐరోపా, గల్ఫ్ దేశాలు, ఆఫ్రికా మరియు ఆగ్నేయాసియా వంటి ఇతర ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడానికి చర్చల ప్రయత్నాలను నిరంతరం కొనసాగించాలి. దేశీయంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు తగిన సహాయం అందించి, దేశంలో తయారు చేసిన వస్తువులను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలి. రష్యా చమురు కొనుగోలు వంటి అంతర్జాతీయ విధానాలలో దేశ ప్రయోజనాలకు అనుగుణంగా స్థిరమైన, ధైర్యమైన వైఖరిని కొనసాగించాలి. ప్రపంచ దేశాలు కూడా ఏకపక్ష వాణిజ్య చర్యలను ఎదుర్కోవడానికి ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి అంతర్జాతీయ వేదికలలో ఏకం కావాలి. భవిష్యత్తు కోసం డిజిటల్ మరియు పర్యావరణ అనుకూల ఆర్థిక వ్యవస్థలపై దృష్టి సారించి, అన్ని దేశాలకు ప్రయోజనం కలిగించే కొత్త అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థను రూపొందించుకోవాలి. ఈ రకమైన చర్యలు మాత్రమే ట్రంప్ పాలన నిర్ణయాల వల్ల ఏర్పడిన అనిశ్చితిని ఎదుర్కోవడానికి, స్థిరమైన ఆర్థికాభివృద్ధిని సాధించడానికి సహాయపడతాయి.

ట్రంప్ పాలనలో వలస విధానం (ఇమ్మిగ్రేషన్) అత్యంత కఠినంగా మారింది, ఇది భారతీయ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా హెచ్-1బీ వీసా రుసుములను భారీగా పెంచడం, వాటి జారీ ప్రక్రియను మరింత కష్టతరం చేయడం వంటి చర్యలు భారతీయ సాంకేతిక నిపుణులను (టెకీలను) కలవరపెడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో, వీసా రుసుము లక్ష డాలర్ల వరకు పెరగవచ్చనే వార్తలు కూడా వచ్చాయి. ఈ విధానం వల్ల ఉన్నత విద్య మరియు ఉద్యోగాల కోసం అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయుల కలలు కష్టమవుతున్నాయి. దీనికి తోడు, అమెరికాలో శాశ్వతంగా స్థిరపడటానికి ఉద్దేశించిన గ్రీన్‌కార్డు దరఖాస్తులు భారీగా పేరుకుపోవడంతో, గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూసే భారతీయుల సంఖ్య పది లక్షలు దాటిందని అంచనా. ట్రంప్ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా, అమెరికాలో పుట్టిన పిల్లలకు స్వయంచాలక పౌరసత్వాన్ని రద్దు చేసే ఆలోచన కార్యరూపం దాల్చితే, అమెరికాలో నివసిస్తున్న భారతీయ సంతతి ప్రజలకు అది పెద్ద ఎదురుదెబ్బ అవుతుంది. ఈ విధానం భారతీయ కుటుంబాలను, వారి పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉంది.

మరొక ముఖ్యమైన అంశం 'రక్షణ మరియు భౌగోళిక రాజకీయాల (జియో-పాలిటిక్స్)' పై ట్రంప్ వైఖరి. భారతదేశం, అమెరికాకు ఒక ప్రధాన రక్షణ భాగస్వామిగా ఉన్నప్పటికీ, ట్రంప్ రక్షణ ఒప్పందాలను కూడా వాణిజ్యపరమైన ఆయుధంగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారు. భారతదేశం రష్యా నుండి ఆయుధాలు, ఇంధనం కొనుగోలు చేయడాన్ని ఆయన బహిరంగంగా విమర్శించడం, దీనికి ప్రతిగా సుంకాలు విధించడం వంటివి చేశారు. ట్రంప్ తన వైఖరితో భారతదేశం, రష్యాలు చైనాకు దగ్గరయ్యే ప్రమాదం ఉందని కూడా ప్రకటించారు. క్వాడ్ (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కూటమి ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవాలని అమెరికా భావిస్తున్నప్పటికీ, ట్రంప్ కఠిన వైఖరి ఈ కూటమిపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతేకాక, పాకిస్తాన్‌తో ట్రంప్ సానుకూల వైఖరి ప్రదర్శించడం, ఇండియాను దానికి సమానంగా చూడటం వంటివి భారత్-అమెరికా రక్షణ సహకారంపై సందేహాలు పెంచుతున్నాయి.

ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారతదేశం నాలుగు ప్రధాన వ్యూహాలను అనుసరించాలి. మొదటిది, ఆత్మనిర్భరత బలోపేతం చేసుకోవడం. రక్షణ ఉత్పత్తి, సాంకేతికత మరియు కీలకమైన ఉత్పత్తుల విషయంలో ఇతర దేశాలపై, ముఖ్యంగా అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలి. సొంతంగా ఆయుధాలు, విడిభాగాలను తయారు చేసే సామర్థ్యాన్ని పెంచుకోవాలి. 'ఆత్మనిర్భర్ భారత్' వంటి కార్యక్రమాలు దీనికి కీలకం. రెండవది, బహుముఖ దౌత్య సంబంధాలు (మల్టీలేటరల్ డిప్లమసీ). కేవలం అమెరికాపై దృష్టి పెట్టకుండా, రష్యా, ఐరోపా, బ్రిక్స్ కూటమి, షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) వంటి ఇతర ప్రపంచ శక్తులతో సమతుల్య సంబంధాలను కొనసాగించాలి. ఏ ఒక్క దేశం యొక్క ఒత్తిడికి లొంగకుండా జాతీయ ప్రయోజనాల ఆధారంగా విదేశాంగ విధానాన్ని నడపాలి. మూడవది, భారతీయ కంపెనీలకు మద్దతు. అమెరికాలో వీసా సమస్యలు, సుంకాలతో ఇబ్బంది పడుతున్న భారతీయ ఐటీ మరియు ఎగుమతి కంపెనీలు ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడానికి, తమ కార్యకలాపాలను ఇతర దేశాలలో లేదా స్వదేశానికి మార్చుకోవడానికి ప్రభుత్వం తగిన సహాయం అందించాలి. చివరగా, వలసదారుల హక్కుల పరిరక్షణ. గ్రీన్‌కార్డు లేదా పౌరసత్వ విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయ నిపుణులకు చట్టపరమైన, దౌత్యపరమైన మద్దతును అందించడం ద్వారా ప్రభుత్వం కృషి చేయాలి. ఈ సామర్థ్యం మరియు సంసిద్ధతతో మాత్రమే ట్రంప్ పాలన తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను భారతదేశం ఎదుర్కోగలదు.

ట్రంప్ పరిపాలన తీసుకున్న కఠినమైన వలస విధానాలు మరియు రక్షణాత్మక వాణిజ్య పద్ధతులు, ముఖ్యంగా సుంకాలు మరియు హెచ్-1బీ వీసాలపై ఆంక్షలు, భారతదేశంతో సహా ప్రపంచ దేశాలకు పెద్ద సవాళ్లను సృష్టించాయి. ఈ చర్యలు కేవలం ఆర్థిక వ్యవస్థలపై కాక, వ్యాపార భాగస్వామ్యం మరియు భౌగోళిక రాజకీయాల సమతుల్యతపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. అమెరికా తన విధానాలను తరచుగా మార్చడం, అమెరికా ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడం వంటివి అంతర్జాతీయ సహకారంపై దేశాలకు నమ్మకం సడలడానికి కారణమవుతున్నాయి. ప్రపంచ వాణిజ్య మరియు రాజకీయ వ్యవస్థలో అమెరికా పాత్రపై అనిశ్చితి నెలకొనడంతో, భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ వ్యూహాలను మార్చుకోవడం తప్పనిసరి అవుతోంది.

ఈ నేపథ్యంలో, భారతదేశం మరియు ప్రపంచ దేశాలు దీర్ఘకాలిక సంసిద్ధతతో ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. భారతదేశం దేశీయంగా ఉత్పాదకతను పెంచడం, సాంకేతికతలో ఆత్మనిర్భరత సాధించడం మరియు రక్షణ రంగంలో స్వావలంబనను పెంచుకోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. అంతర్జాతీయంగా, ఏ ఒక్క దేశంపై అధికంగా ఆధారపడకుండా, బహుముఖ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. బ్రిక్స్ వంటి కూటములను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా ప్రపంచ వేదికపై తమ బలాన్ని పెంచుకోవాలి. ఈ విధానం స్వీయ సామర్థ్యాన్ని పెంచుకుంటూ, అంతర్జాతీయంగా సమతుల్యతను పాటిస్తేనే, భవిష్యత్తులో ఏ దేశాధినేత తీసుకునే ఏకపక్ష నిర్ణయాలనైనా ధైర్యంగా ఎదుర్కొనగలుగుతాము.

## బెంగళూరు దేవనహళ్లిలో జియో-బీపీ మొబిలిటీ కేంద్రం ప్రారంభం



జియో–బీపీ బెంగళూరులో దేవనహళ్లి ప్రాంతంలో 28 వోల్ట్ ఎలక్ట్రిక్ వాహన ఛార్జింగ్ పాయింట్లతో భారతదేశంలో అతి పెద్ద సమీకృత మొబిలిటీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇది దేశంలో పరిశుభ్రమైన మరియు స్మార్ట్ రవాణాకు మార్గం సుగమం చేస్తూ ప్రధాన మైలురాయిని సూచిస్తుంది.దేవనహళ్లి కేంద్రం పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి రిటైల్ మరియు వైల్డ్‌బీన్ కేఫ్ అనుభవాలను ఒకే స్థలంలో కలిపి కస్టమర్లకు సౌకర్యాన్ని అందిస్తుంది. 360 కిలోవాట్ వరకు వేగవంతమైన డీసీ ఛార్జర్లు వాహనాలను త్వరగా ఛార్జ్ చేస్తాయి, ప్రయాణికులకు విశ్రాంతి, షాపింగ్, మరియు సౌకర్యాలను అనుభవించే అవకాశం కల్పిస్తుంది. కేంద్రం భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నిర్మాణంతో రూపొందించబడింది, వ్యక్తిగత వాహనాలు మరియు వాణిజ్య ఫ్లీట్ ఇవి లకు మద్దతు ఇస్తుంది. కస్టమర్ సంతృప్తి కోసం లాయల్టీ రివార్డ్, ప్రీమియం సౌకర్యాలు, విశ్రాంతి మరియు కేఫ్ సదుపాయాలు అందించబడ్డాయి.జియో–బీపీ దేశవ్యాప్తంగా సుమారు 7000 ఛార్జింగ్ పాయింట్లతో 1000 ప్రదేశాల్లో వాయిదా లేకుండా విస్తరిస్తోంది. అల్ట్రా–వేగవంతమైన ఛార్జర్లు, అధిక అప్‌టైమ్, ప్రీమియం సౌకర్యాలతో వినియోగదారులకు సులభ, సురక్షిత మరియు సుస్థిర రవాణా అనుభవాన్ని అందించడం లక్ష్యంగా ఉంది. దేవనహళ్లి మొబిలిటీ కేంద్రం రేంజ్ ఆందోళనను తగ్గిస్తూ ఎలక్ట్రిక్ వాహన యజమానులకు ఆత్మవిశ్వాసంతో ప్రయాణించే అవకాశాన్ని ఇస్తుంది. సులభమైన ఛార్జింగ్, సౌకర్యాలు, మరియు వేగవంతమైన డీసీ ఛార్జర్లు ప్రయాణ సమయాన్ని తగ్గించి అనుభవాన్ని మరింత సౌకర్యవంతం చేస్తాయి.కేంద్రం సమగ్ర రిటైల్ అనుభవంతో, ఇంధనం, సిఎన్‌జి, ఇవి ఛార్జింగ్ మరియు కేఫ్ సేవలను ఒకే చోట అందిస్తోంది. ఇది ప్రయాణికుల కోసం విరామ సమయాన్ని వినోదంగా మార్చి, ప్రయాణ అనుభవాన్ని మరింత సౌకర్యం కల్పిస్తుంది. జియో–బీపీ సుస్థిర, వినియోగదారుల సౌకర్యం, మరియు ఆవిష్కరణలతో స్వచ్ఛమైన రవాణా విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నది. భవిష్యత్తులో మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసి, దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహన వినియోగాన్ని ప్రోత్సహించడానికి సంస్థ ప్రయత్నిస్తున్నది.

## భవ్య రాత్రుల నూతన గాధ-బాబిలోన్ 2.0 ఆవిష్కరణ



హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్ లో ఏర్పాటైన బాబిలోన్ బ్రూవరీ అండ్ క్లబ్ 2.0 ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమై, భోజనం, బీరు, సంగీతం, వాస్తు, వెలుగు – అన్నిటినీ కలిపిన అనుభూతి ప్రపంచంగా నిలుస్తోంది. పగలుని శాంతమైన బీరు వాతావరణం నుండి రాత్రి వేళల్లో సాంకేతిక వెలుగులతో మెరిసే నాట్య స్థలాల దాకా, ప్రతి మూలలో సృజనాత్మకత, శైలి, వైభవం ప్రతిబింబిస్తుంది. ప్రపంచ రుచులను, భారతీయ మట్టిని మేళవించిన వంటకాలతో పాటు ప్రత్యేక హస్తకళా బీర్లు, ప్రతి సందర్శనను స్మరణీయ అనుభవంగా మార్చుతున్నాయి.అనిల్ బంగ్ స్థాపించిన ఈ బాబిలోన్ 2.0, కేవలం క్లబ్ మాత్రమే కాదు %-% అది నగర ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక చిహ్నం. రాత్రి వేళల్లో సంగీతం, వెలుగులు, శక్తి ఒక్కటై ఒక జీవంత విశ్వాన్ని సృష్టిస్తాయి. గగనచుంబి గుంబజాలు, శిల్పసౌందర్యం, నీటి ప్రవాహాలు %-% ఇవన్నీ కలసి కళా వైభవాన్ని అందిస్తాయి. హైదరాబాద్ ఆధునికతను, భవ్యతను, ప్రపంచ స్థాయి జీవనశైలిని ప్రతిబింబించే ఈ కేంద్రం నగర రాత్రి సంస్కృతికి కొత్త దిశనిచ్చి, ప్రతి క్షణాన్ని ఒక సినిమాటిక్ అనుభూతిగా మార్చుతుంది.

## ఏజెంటిక్ యుగం ఆరంభం-సేల్స్‌ఫోర్స్ కొత్త దిశ



డ్రీమ్‌ఫోర్స్ 2025లో సేల్స్‌ఫోర్స్ తన ప్రధాన సందేశాన్ని స్పష్టంగా ప్రకటించింది ు కృత్రిమ మేధస్సు మనుషులను భర్తీ చేయడం కాదు, వారిని మరింత శక్తివంతం చేయడం. ఈ సదస్సు ప్రధాన అంశం "ఏజెంటిక్ ఎంటర్‌ప్రైజ్" అనే కొత్త యుగం, ఇక్కడ మనుషులు మరియు ఏఐ ఏజెంట్లు కలిసి పనిచేసి అపూర్వ ఫలితాలను సాధిస్తారు. ఈ నేపథ్యంలో "ఏజెంట్‌ఫోర్స్ 360" అనే విప్లవాత్మక ఏఐ ప్లాట్‌ఫారమ్‌ను సేల్స్‌ఫోర్స్ ఆవిష్కరించింది. ఇది మనుషులు, యంత్రాలు ఒకే విశ్వసనీయ వ్యవస్థలో కలిసి పనిచేసే తొలి వేదికగా నిలుస్తోంది. ప్రతి ఉద్యోగి ఉత్పాదకతను పెంచడం, ప్రతి కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం, ప్రతి సంస్థను వేగవంతమైన, తెలివైన వ్యవస్థగా తీర్చిదిద్దడం ఈ సాంకేతిక లక్ష్యం.ఏజెంట్‌ఫోర్స్ 360 నాలుగు ప్రధాన భాగాలపై ఆధారపడి ఉంటుంది %-% ఏజెంట్‌ఫోర్స్ 360 ప్లాట్‌ఫారమ్, డేటా 360, కస్టమర్ 360 యాప్స్ మరియు స్లాక్. ఇవి కలిసి సంస్థల్లో మనుషులు, ఏఐ ఏజెంట్లు సమన్వయంతో పనిచేయడానికి పునాది వేస్తాయి. డేటా సమగ్రత, వ్యాపార ప్రక్రియలు, కస్టమర్ పరిజ్ఞానం అన్నీ ఒకే వేదికపై కలుసుకుంటాయి. సౌత్ ఆసియా సీఈఓ అరుంధతి భట్టాచార్య మాట్లాడుతూ, "భారతదేశం వంటి మానవ వనరుల మహాశక్తి దేశానికి ఇది మానవ సామర్థ్యాలను పెంపొందించే విప్లవం," అని పేర్కొన్నారు. విశ్వసనీయ డేటాపై నిర్మితమైన ఈ వేదిక భారత వ్యాపారాలను డిజిటల్ నాయకత్వ దిశగా నడిపిస్తూ, ఏఐ యుగంలో భారతదేశాన్ని ముందంజలో నిలబెడుతుందని తెలిపారు.

## భారత ప్రజా రంగ డిజిటల్ సేవల్లో నేతగా టీసీఎస్

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) భారత ప్రజా రంగానికి సంబంధించిన ఐటీ మరియు డిజిటల్ రూపాంతర సేవల విభాగంలో ఐడీసీ మార్కెట్‌స్కేప్ నివేదికలో నాయకుడిగా గుర్తింపు పొందింది. నివేదిక ప్రకారం, పాస్‌పోర్ట్ సేవ, ఆధార్, జీ.ఐ.ఎ , స్కిల్స్, బీఎస్‌ఎన్‌ఎల్, ఆయుష్మాన్ భారత్ వంటి జాతీయ ప్రాజెక్ట్‌ల్లో టీసీఎస్ తన్న దశాబ్దాల అనుభవం మరియు లోతైన సాంకేతిక సామర్థ్యాలు సంస్థను అత్యంత నమ్మదగిన భాగస్వామిగా నిలబెట్టాయి. సంస్థ రూపొందించిన టీసీఎస్ బ్యాంక్స్, సోవరెన్‌సెక్యూర్ క్లౌడ్, డిజిల్యాబ్స్ మరియు ఐఐఎస్ సూట్ వంటి స్వదేశీ ప్లాట్‌ఫారమ్‌లు భారత డిజిటల్ పరిపాలనకు భద్రత, విస్తరణ, మరియు సామర్థ్యాన్ని అందిస్తున్నాయి.

టీసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థలు సార్వభౌమ క్లౌడ్, కృత్రిమ మేధస్సు, మరియు పౌర కేంద్రీకృత సేవలను సమగ్రపరచి ఆధునిక పాలన వైపు దూసుకుపోతున్నాయి. గిరీష్ రామచంద్రన్ ఈ గుర్తింపును టీసీఎస్ సామర్థ్యాలకు మద్దతుగా పేర్కొంటూ, భవిష్యత్తు భారత డిజిటల్ అభివృద్ధికి సంస్థ అంకితభావంగా ఉందన్నారు. సైబర్ భద్రత, క్వాంటమ్ కంప్యూటింగ్, మరియు బహుభాషా ఏఐ వేదికలు వంటి నూతన సాంకేతికతలతో టీసీఎస్ దేశ పరిపాలనను భవిష్యత్తుకు సిద్ధం చేస్తోంది. ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, మరియు ప్రపంచ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ, టీసీఎస్ ప్రజా రంగం కోసం విశ్వసనీయ, సురక్షిత, మరియు పౌరానుకూల డిజిటల్ పరిష్కారాలను అందించే భారత డిజిటల్ భవిష్యత్తుకు నమ్మదగిన భాగస్వామిగా నిలుస్తోంది.

## యూరోప్ వాయు శక్తి ప్రాజెక్టుల్లో ఎల్‌అండ్‌టీ కీలక అడుగు

లార్సన్ & టుబ్రో (ఎల్‌&టీ) తన ఆఫ్‌షోర్ విండ్ వ్యాపారంలో ఒక కీలక మైలురాయిని చేరుకుంది. దక్-ఆర్సన్ విద్యుత్ ప్రసార సంస్థ టెన్నెట్ నిర్వహిస్తున్న హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ (హెచ్‌వీడీసీ) ఆఫ్‌షోర్ విండ్ ప్రోగ్రామ్ లో ఎల్‌&టీకి ప్రధాన బాధ్యతలు అప్పగించబడ్డాయి. ప్రపంచ ప్రసిద్ధ సాంకేతిక సంస్థ హిటాచీ ఎనర్జీతో కలిసి ఎల్‌&టీ అత్యాధునిక హెచ్‌వీడీసీ కన్వర్టర్ స్టేషన్లను రూపొందించి నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూరోప్ విద్యుత్ వ్యవస్థలో భారీ స్థాయి పునరుత్పాదక శక్తిని సమగ్రపరచే దిశగా వేగవంతమైన ముందడుగు వేయనుంది.ఎల్‌&టీ ఈ విజయంతో ప్రపంచ స్థాయి సుస్థిర మౌలిక సదుపాయాల రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. బహుశాఖ ప్రక్రియలు, గ్లోబల్ భాగస్వామ్యాలు, మరియు ప్రపంచ స్థాయి తయారీ కేంద్రాలతో ఎల్‌&టీ పెద్ద స్థాయి ఆఫ్‌షోర్ ప్రాజెక్టులను అత్యుత్తమ నాణ్యత, భద్రత, మరియు సుస్థిరత ప్రమాణాలతో అమలు చేసే సామర్థ్యం కలిగి ఉంది. ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ మరియు సుబ్రమణియన్ శర్మ ఈ విజయాన్ని ఎల్‌%టీ యొక్క సాంకేతిక ప్రతిభ, విశ్వసనీయత, మరియు ప్రపంచ శక్తి మార్పులో భాగస్వామ్యం సాధించగల సామర్థ్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఎల్‌%టీ యూరోప్ ఉత్తర సముద్రంలోని శక్తి మార్పు కార్యక్రమంలో ఒక కీలక సహకారదారుగా నిలుస్తోంది.

## యూఎస్ఎఫ్‌డీఏ ఆమోదం - అలెంబిక్‌కి మరో విజయచిహ్నం

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ తన టికాగ్రెలర్ టాబ్లెట్లు 60 మి.గ్రా. కు యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ఎఫ్‌డీఏ) నుండి తుది ఆమోదం పొందింది. ఈ ఔషధం ఆస్ట్రాజెనెకా సంస్థ తయారు చేసిన బ్రిలింటా 60 మి.గ్రా. టాబ్లెట్లకు సమానమైన చికిత్స ప్రభావం కలిగి ఉంటుంది. ఈ ఔషధం గుండె సంబంధిత వ్యాధులు (హృదయాఘాతం, స్ట్రోక్, లేదా అక్యూట్ కోరోనరీ సిండ్రోమ్) ఉన్న రోగుల్లో మరణ ప్రమాదాన్ని తగ్గించడానికి, అలాగే స్టెంట్ చికిత్స పొందిన రోగుల్లో రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించడానికి ఉపయోగించబడుతుంది.ఈ ఉత్పత్తి మార్కెట్ పరిమాణం 2025 జూన్‌తో ముగిసిన పన్నెండు నెలల్లో సుమారు 236 మిలియన్ అమెరికన్ డాలర్లుగా అంచనా వేయబడింది. అంతకుముందు అలెంబిక్ సంస్థ టికాగ్రెలర్ 90 మి.గ్రా. టాబ్లెట్లకు కూడా యూఎస్ఎఫ్‌డీఏ తుది ఆమోదం పొందింది. ప్రస్తుతం అలెంబిక్‌కు మొత్తం 227 అండా ఆమోదాలు (206 తుది, 21 తాత్కాలిక) లభించాయి. ఈ తాజా ఆమోదం అలెంబిక్ యొక్క అమెరికా మార్కెట్‌లో స్థిరమైన ప్రగతికి, అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలపై ఉన్న అంకితభావానికి మరో మైలురాయిగా నిలుస్తోంది.అలెంబిక్ గతంలో టికాగ్రెలర్ టాబ్లెట్లు, 90 మి.గ్రా.లకు తుది ఆమోదం పొందింది.

## నష్టాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పెట్టుబడిదారులు అమెరికా ఫెడ్ రిజర్వ్ రేట్లపై అప్రమత్త పాటించడం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ తదితర అంశాలు.. దేశీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు తర్వాతి గంటల్లో ఒత్తిడికి లోనై పడిపోయాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, మెటల్, పవర్ రంగాల్లో నష్టాలు నమోదయ్యాయి. సెన్సెక్స్ 460 పాయింట్లు మేర క్షీణించగా.. నిఫ్టీ 150 పాయింట్లకు పైగా తగ్గింది. సెన్సెక్స్ ఈ ఉదయం 84,379.79 పాయింట్ల (క్రితం ముగింపు 84,404.46) వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 84,712.79 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సూచీ చివరకు 465.75 పాయింట్ల నష్టంతో 83,938.71 వద్ద స్థిర పడింది. నిఫ్టీ కూడా 155.75 పాయింట్లు నష్టపోయి 25,722.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో ఎటర్నల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, టీసీఎస్, ఐటీసీ, ఎస్‌బీఐ లాభపడ్డాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా ఉంది.

## రిటైర్మెంట్ ప్లానింగ్ లో సమగ్ర దృక్పథం

**ముందస్తు పొదుపులపై ఆసక్తి- యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సుమిత్ మదన్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి :రిటైర్మెంట్ ప్లానింగ్ లో సమగ్ర దృక్పథంతో వ్యవహరిస్తున్నామని యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సుమిత్ మదన్ తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత జీవితం కోసం ముందస్తు పొదుపులపై ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గతంలో మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ గా పిలవబడే ఈ సంస్థ ప్రముఖ గ్లోబల్ మార్కెటింగ్ డేటా, అనలిటిక్స్ సంస్థ కాంతార్ భాగస్వామ్యంతో నిర్వహించిన వార్షిక అధ్యయనం ఇండియా రిటైర్మెంట్ ఇండెక్స్ స్టడీ - ఐఆర్ఐఎస్ 5.0 ఐదో సంచిక నివేదికను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంచిక రిటైర్మెంట్ ప్లానింగ్ సంసిద్ధతను వేసేందుకు దేశంలో ఆర్థిక, ఆరోగ్యాన్ని విశ్లేషించారని తెలిపారు. 2022లో 44గా ఉన్న ఇండెక్స్ స్కోరు, 2025లో 48కు పెరిగిందన్నారు. దీనికి ఉత్తమ ఫిట్‌నెస్ అలవాట్లు, నియమిత ఆరోగ్య పరీక్షలు, బీమా స్వీకరణ పెరగడం ప్రధాన కారణాలు అన్నారు. ఆర్థిక పరంగా విశ్వాసం ఉన్నప్పటికీ, రిటైర్మెంట్‌కు అవసరమైన పొదుపుపై అవగాహన మాత్రం తక్కువగా ఉందన్నారు. ఈ సర్వే ప్రకారం 10 మందిలో ఏడుగురు రిటైర్మెంట్ తర్వాత సుఖమైన జీవనం కోసం కోటి చాలని భావిస్తున్నారన్నారు. ఇంకా, చాలామంది ఎక్కువ నుంచి రిటైర్మెంట్ ప్లానింగ్ ప్రారంభించాలన్న సందర్భంలో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా కాంతార్ దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ క్లయింట్ ఆఫీసర్ సౌమ్య మోహంతి మాట్లాడుతూ ఈ సంచిక భారతదేశం అంతా మారుతున్న రిటైర్మెంట్ అలవాట్లను వెలుగులోకి తెస్తోందన్నారు. పెట్టుబడి/బీమా ఉత్పత్తులపై అవగాహన పెరగడం, ఆరోగ్యాన్ని ప్రథమ ప్రాధాన్యంగా చూడడం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

## జోవీ ఎస్పోర్ట్స్ మహోత్సవం - హైదరాబాదులో గేమ్‌ఆన్ 2025 సందడి




బెన్‌క్యూ సంస్థకు చెందిన ప్రత్యేక ఈస్పోర్ట్స్ బ్రాండ్ జోవీ , భారతదేశంలో గేమింగ్ ప్రపంచాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఎవండీ గేమ్ఆన్ 2025 కార్యక్రమంలో భాగమయ్యింది. ఈ మహోత్సవం నవంబర్ 1 నుండి 2 వరకు హైదరాబాద్‌లోని నోవోటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది. గేమింగ్, సాంకేతికత, మరియు సృజనాత్మక వినోద రంగాల అభివృద్ధిని ప్రతిబింబించే ఈ వేదికలో, జోవీ తమ తాజా సాంకేతికతలను ప్రదర్శించనుంది. ఈ ఈవెంట్ ద్వారా గేమర్లకు, సృష్టికర్తలకు, మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న గేమింగ్-వీఎఫ్ఎక్స్ పరిశ్రమకు ప్రేరణ కలిగించడమే లక్ష్యం.జోవీ అనుభవ కేంద్రంలో సందర్శకులు ఎక్స్‌ఎల్ 2566ఎక్స్+ 400 హెర్ట్జ్ ఈస్పోర్ట్స్ మానిటర్, డీఏప్స్ వైరెస్ మౌస్ సిరీస్, మరియు హోస్‌స్పోర్ట్ ఛార్జ్ శ్రేణి వంటి ప్రొఫెషనల్ గేమింగ్ పరికరాలను అనుభవించవచ్చు. వీటితో పాటు 1v1 ఈస్పోర్ట్స్ ఛాలెంజ్‌లలో పాల్గొనే అవకాశం, ప్రత్యేక జోవీ వస్తువులను గెలుచుకునే అవకాశమూ లభిస్తుంది. ఈ పరికరాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రొఫెషనల్ గేమర్ల విశ్వాసాన్ని పొందినవిగా పేరుగాంచాయి, ముఖ్యంగా వాటి ఖచ్చితత్వం, వేగం, మరియు స్పందన శక్తి కారణంగా.బెన్‌క్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సింగ్ మాట్లాడుతూ, "ఈస్పోర్ట్స్ కేవలం పోటీ మాత్రమే కాదు, ఇది ప్రతిభను పెంపొందించే మరియు సమాజాన్ని కలిపే వేదిక" అని తెలిపారు. ఆయన పేర్కొన్నదాని ప్రకారం, జోవీ బ్రాండ్ గేమర్లకు అత్యుత్తమ సాంకేతిక అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా భారత ఈస్పోర్ట్స్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో బలపరచడం, గేమింగ్‌ను ప్రధాన క్రీడా రంగంగా నిలబెట్టడం అన్నది సంస్థ ధ్యేయమని చెప్పారు.జోవీ ప్రదర్శనలోని పరికరాలు సాంకేతిక ప్రతిభకు నిదర్శనం. ఎక్స్‌ఎల్ 2566ఎక్స్+ మానిటర్ 400 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, డైయాక్ 2 టెక్నాలజీ, మరియు ఉత్తమ దృశ్య నాణ్యతతో రూపొందించబడింది. డీఏప్స్ వైరెస్ మౌస్ సౌకర్యవంతమైన ఆకృతి, తక్కువ ఆలస్యం, మరియు స్థిరమైన వైరెస్ కనెక్టివిటీతో మన్నికైన గేమింగ్ అనుభవాన్ని ఇస్తుంది. మౌస్‌ప్యాడ్లు సున్నితమైన కదలిక నియంత్రణ, సరైన గ్లైడ్ సామర్థ్యంతో రూపుదిద్దుకున్నాయి. ఈ సమగ్ర ప్రదర్శనతో జోవీ బ్రాండ్ భారత గేమర్లకు అత్యుత్తమ ఈస్పోర్ట్స్ అనుభవాన్ని అందిస్తూ, "విజేతల ఎంపిక"గా తన స్థానాన్ని మరింత బలపరుస్తోంది.

## కోరోమాండల్ అంతర్జాతీయం బలవంతమైన ఆర్థిక ప్రదర్శన

కోరోమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం ముగింపు సగం ఫలితాలను ప్రకటించింది. సమస్త వ్యాపార రంగాల్లో కంపెనీ తన ఆధిపత్యాన్ని మరింత బలపరిచింది, ముఖ్యంగా ఎరువులు, పంట సంరక్షణ, బయో-ప్రొడక్ట్స్, స్పెషల్ న్యూట్రియెంట్స్, ఆర్గానిక్ ఎరువులు, మరియు అగ్రి-రిటైల్ విభాగాలలో. కంపెనీ డ్రోన్ ద్వారా ఎరువుల చుట్టుప్రక్కల, డిజిటల్ సేవల ద్వారా వ్యవసాయ ఉత్పాదకత మరియు సుస్థిరతను పెంపొందిస్తోంది.

రెండో త్రైమాసికంలో స్టాండలోన్ ఫలితాలలో మొత్తం ఆదాయం రూ. 9,513 కోట్లు (+27% సంవత్సరం), ఇబిఐటిడిఎ రూ. 1,147 కోట్లు (+17% సంవత్సరం), పిఏటి రూ. 816 కోట్లు (+17% సంవత్సరం) గా నమోదయింది. హెచ్1 స్టాండలోన్ ఫలితాల్లో మొత్తం ఆదాయం రూ. 16,596 కోట్లు (+35% సంవత్సరం), ఇబిఐటిడిఎ రూ. 1,885 కోట్లు (+26% సంవత్సరం), పిఏటి రూ. 1,325 కోట్లు (+29% సంవత్సరం) గా ఉంది. ఏకీకృతం చేయబడిన ఫలితాల్లో రెండో త్రైమాసికం ఆదాయం రూ. 9,771 కోట్లు, పిఏటి రూ. 793 కోట్లు కాగా, హెచ్1 ఆదాయం రూ. 16,897 కోట్లు, పిఏటి రూ. 1,295 కోట్లు గా ఉంది.

పెద్ద పంట ఉత్పత్తి మరియు అనుకూల వర్షాల కారణంగా కంపెనీ ఎరువుల పంపిణీ విస్తరణ, మార్కెట్ ప్రాప్తిని విస్తరించింది. ఫాస్ఫేటిక్ ఎరువుల విభాగం హెచ్1 లో 17% వృద్ధి సాధించింది. పంట సంరక్షణ విభాగం దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో సాంకేతిక విక్రయాల ద్వారా స్థిరమైన ప్రదర్శన చూపింది. రిటైల్ విభాగం 100 కొత్త స్టోర్లు జోడించి 1,000 స్టోర్లు దాటింది. నూతన మ్యాప్ ఎరువుల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు కొనసాగుతున్నాయి.

న్యూట్రియెంట్ మరియు మిత్ర వ్యాపార రెండో త్రైమాసికంలో స్టాండలోన్ ఆదాయం రూ. 8,658 కోట్లు, ఇబిఐటి రూ. 999 కోట్లు గా ఉంది. హెచ్1 స్టాండలోన్‌ఆదాయం రూ. 14,969 కోట్లు, ఇబిఐటి రూ. 1,635 కోట్లు గా ఉంది. ఫాస్ఫోరిక్ మరియు సల్ఫ్యూరిక్ యాసిడ్ ప్లాంట్ల విస్తరణ ప్రాజెక్టులు ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం 4 లో పూర్తి కానుంది. పంట సంరక్షణ మరియు బయో వ్యాపారంలో రెండో త్రైమాసికంలో స్టాండలోన్ ఆదాయం రూ. 829 కోట్లు, ఇబిఐటి రూ. 162 కోట్లు గా ఉంది. హెచ్1 స్టాండలోన్ ఆదాయం రూ. 1,553 కోట్లు, ఇబిఐటి రూ. 272 కోట్లు. ఎన్ఏసిఎల్ ఇండస్ట్రీస్ కొనుగోలు ద్వారా దేశంలో ప్రముఖ పంట సంరక్షణ కంపెనీలలో చేరింది.

## గ్లోబల్ ర్యాలీ మధ్య భారత మార్కెట్ పునరుద్ధరణ

పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ తొలి విభాగం, సెప్టెంబర్ 2025లో గ్లోబల్ మార్కెట్లు సానుకూల ప్రదర్శను చూపాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్ల తగ్గింపు మరియు చైనా ఉద్దీపన నిధుల కారణంగా ఎస్‌%పీ 500 3.1%, నాస్‌డాక్ 5.1%, హాంగ్ సెంగ్ 7.1% పెరుగుదల సాధించాయి. భారత నిఫ్టీ 50 కేవలం 0.75% పెరిగింది, అయితే మిడ్‌క్యాప్ 150 1.39% మరియు స్మాల్‌క్యాప్ 250 1.13% వృద్ధి పొందాయి. సెక్టోరల్ విభాగాల్లో (బ్యాంకులు, ఆటోమొబైల్స్, మెటల్స్) మార్కెట్ నడిపించాయి, ఐటీ, ఎఫ్ఎంసిజి స్టాక్స్ హెచ్-1బి వీసా రుసుము పెంపు కారణంగా తగ్గుదల చూపాయి.భారతదేశంలో మాక్రో ఫండమెంటల్స్ స్థిరంగా ఉన్నాయి. కన్జ్యూమర్ ద్రవ్యోల్బణం 2.07% వరకు పెరిగింది, ఆర్బిఐ రెపో రేటును 5.5% వద్ద నిలిపింది. రుపీ 0.76% డెప్రిషియేట్ 88.84 వద్ద మారింది. పిఎమ్ఐ మరియు వినియోగ సూచికలు 3.5% మరియు 6.3% పెరుగుదలతో తయారీ మరియు సేవల రంగాలు స్థిరమైన వేగాన్ని సూచిస్తున్నాయి. జీఎస్టీ 2.0 అమలుతో వినియోగం పెరుగుతూ ఎఫ్ఎంసిజి, ఆటో మరియు వినిమయ పూర్తకమైన విభాగాలను ప్రోత్సహిస్తుంది. సిప్ ఫండ్ ఇన్‌ఫ్లోలు ₹28,000 కోట్లు ఉండగా రిటైల్ ఇన్వెస్టర్ల ప్రవర్తన స్థిరంగా ఉంది.మార్కెట్ ఇంటర్నల్స్ మెరుగుపడుతూ, స్మాల్ వ్యాపారాలకు మారిన గ్లోబల్ ప్రవాహాలను అందించాయి. హై-బీటా మరియు విలువ-ఆధారిత స్టాక్స్ మెరుగైన ప్రదర్శన చూపుతున్నాయి. సెక్టోరల్ మరియు గ్రోత్-ఆధారిత విభాగాలపై పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతోంది,డిఫెన్సివ్ విభాగాలు తగ్గుతున్నాయి. పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ ఆక్వా ఫండ్ సెప్టెంబరులో 3.4% లాభాన్ని సాధించి బిఎస్ఇ 500 టిఆర్ఐ 1.2% ను అధిగమించింది, ద్రవ్య విధానాల సడలింపు మరియు ఆదాయ పెరుగుదలతో ఆర్థిక సంవత్సరం 26 త్రైమాసికం 2 అర్ధవేల ఫలితాలు మరియు పండుగ వినియోగ బలంతో సానుకూలతను ప్రేరేపిస్తాయి. గ్లోబల్ టారిఫ్ మార్పులు, క్రూడ్ ధరలు, కరెన్సీ వోలటిలిటీ తాత్కాలిక తారుమారులు కలిగించవచ్చు. జీఎస్టీ ఆధారిత వినియోగ పెరుగుదల, రేట్ల మరియు కార్పొరేట్ ఆదాయాల పునరుద్ధరణ కారణంగా భారత మార్కెట్ మధ్యకాలంలో బలమైన వృద్ధి చక్రంలో ప్రవేశిస్తుందని పిఎల్ అసెట్ మేనేజ్మెంట్ భావిస్తుంది.

## గిఫ్ట్-ఐఎఫ్ఎస్‌సీ లో పేమెంట్ సేవలకు ఇన్ఫిబీమ్ అనుమతి

ఇన్ఫిబీమ్ అవెన్యూస్ లిమిటెడ్ సంస్థకు చెందిన పూర్తిగా అనుబంధ సంస్థ ఐఏ ఫిన్‌టెక్ ఐఎఫ్ఎస్‌సీ ప్రైవేట్ లిమిటెడ్ కు గిఫ్ట్-సిటీలో పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ గా కార్యకలాపాలు నిర్వహించేందుకు ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ నుంచి ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ అనుమతితో ఐఏ ఫిన్‌టెక్ గిఫ్ట్-ఐఎఫ్ఎస్‌సీ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న వ్యాపార సంస్థలకు ఎస్క్రో సేవలు, క్రాస్-బోర్డర్ మనీ ట్రాన్స్‌ఫర్, మరియు వ్యాపార పేమెంట్ ప్రాసెసింగ్ వంటి సాంకేతిక ఆధారిత డిజిటల్ ఫైనాన్షియల్ సేవలను అందించనుంది.ప్రస్తుతం గిఫ్ట్-ఐఎఫ్ఎస్‌సీ లోని సంస్థలు అంతర్జాతీయ చెల్లింపుల కోసం విదేశీ బ్యాంకుల ద్వారా సుదీర్ఘ ప్రక్రియలను అనుసరిస్తున్నాయి, దీని వల్ల సమయం మరియు ఖర్చు రెండూ పెరుగుతున్నాయి. ఐఏ ఫిన్‌టెక్ అభివృద్ధి చేస్తున్న డిజిటల్ సెటిల్‌మెంట్ వేదిక ఈ వ్యవస్థను తక్షణ, పారదర్శక, మరియు తక్కువ వ్యయంతో కూడిన పరిష్కారంగా మార్చనుంది. గిఫ్ట్-సిటీ ప్రస్తుతం పెట్టుబడులు, ట్రేడ్ ఫైనాన్స్, లీజింగ్, మరియు విత్త రంగాలలో వేగంగా విస్తరిస్తోంది ు ఇది ఐఏ ఫిన్‌టెక్‌కు భారీ వ్యాపార అవకాశాలను తెరిచింది. విశాల్ మెహతా, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, ఈ ఆమోదం సంస్థ అభివృద్ధిలో కీలక ఘట్టమని పేర్కొంటూ, గిఫ్ట్-ఐఎఫ్ఎస్‌సీని ప్రపంచ స్థాయి ఫిన్‌టెక్ మరియు క్రాస్-బోర్డర్ పేమెంట్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

## సెలబ్రిటీ ఇన్ఫ్లుయెన్సర్ భార్గవితో ప్రచారాన్ని ప్రారంభించిన హెరిటేజ్ ఫుడ్స్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :మల్టీ - సిటీ పోటీ అందిస్తోంది బంగారు నాణెం గ్రాండ్ ప్రైజ్ మరియు కుకింగ్ మాస్టర్ క్లాసెస్ ప్రైజెస్ అక్టోబర్ 31, 2025 - భారతదేశ అత్యంత మన్నికైన పాల బ్రాండ్‌లో ఒకటైన హెరిటేజ్ ఫుడ్స్, "ఎవ్విరీడే యమ్మీ విత్ హెరిటేజ్ పనీర్" అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 2025 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్య పట్టణాలు, హైదరాబాద్, బెంగళూరులలో నిర్వహించ బడే ఈ కార్యక్రమం పనీర్‌ను పోషకాహారం, రుచి రెండింటినీ పెంచేలా రోజువారీగా ఇంట్లో వండే వంట కాలాల్లో, రోజువారీ వాడే పదార్థంగా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రత్యేక సందర్భాలలో మాత్రమే పనీర్ తినాలనే ఆలోచనను తొలగిస్తూ, పనీర్ ను రోజువారీ వంటకాల్లో ప్రధాన పదార్థంగా మార్చడమే ఈ ప్రచార కార్యక్రమ లక్ష్యం. ఈ సందేశాన్ని ఆదరణలో పెట్టడానికి, హెరిటేజ్ ఫుడ్స్, అమ్మ చేతి వంట ఛానల్ ద్వారా బాగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ సెలబ్రిటీ ఫుడ్ ఇన్ఫ్లుయెన్సర్ భార్గవితో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆమె ఈ ప్రచారానికి సారథ్యం వహిస్తారు మరియు ఇంటరాక్టివ్ కుకింగ్ మాస్టర్ క్లాస్‌ను నిర్వహిస్తారు. www.heritagefoods.in/Paneerకి లేదా ప్రచార సామగ్రిలో ప్రదర్శించబడే క్యూఆర్ కోడ్ ల ద్వారా అప్‌లోడ్ చేయడం ద్వారా పాల్గొనవచ్చు. ఎంట్రీలను 29 అక్టోబర్ 2025 నుండి పంపించవచ్చు మరియు మాస్టర్ క్లాస్ 2025 డిసెంబర్ మధ్యలో హైదరాబాద్‌లో జరగనుంది. ఈ పోటీ అద్భుతమైన బహుమతులను అందిస్తుంది, ఇందులో గ్రాండ్ ప్రైజ్‌గా 10 గ్రాముల 22-క్యారెట్ బంగారు నాణెం కూడా ఉంటుంది.

## హ్యుందాయ్ మోటార్ ఇండియా రెండో త్రైమాసికంలో బలమైన వృద్ధి

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరపు రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సంస్థ లాభదాయకతలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం ₹15,723 మిలియన్‌గా ఉండి, గత సంవత్సరంతో పోలిస్తే 14.3% పెరుగుదల సాధించింది. ఇబిఐటిడిఏ ₹24,289 మిలియన్‌గా, 13.9% మార్జిన్ తో ఉండి, ఇది 113 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది. మొత్తం ఆదాయం ₹174,608 మిలియన్‌గా ఉండి, 1.2% వృద్ధిని చూపింది. ఈ వృద్ధికి ఉత్పత్తి మిశ్రమం, ఎగుమతి బలం, మరియు వ్యయ నియంత్రణ చర్యల ప్రధాన కారణమని సంస్థ తెలిపింది.దేశీయ అమ్మకాలు పండుగ సీజన్ ఉత్సాహంతో 5.5% క్వార్టర్ వృద్ధి సాధించగా, ఎస్‌యూవీ విభాగం 71.1% తో అత్యధిక వాటా సాధించింది. గ్రామీణ మార్కెట్లో కూడా 23.6%తో చరిత్రాత్మక స్థాయి చేరుకుంది. ఎగుమతులు 21.5% వార్షిక వృద్ధితో దృఢంగా కొనసాగుతూ, మొత్తం అమ్మకాలలో 27% వాటా అందించాయి. మేనేజింగ్ డైరెక్టర్ ఉన్సూ కిమ్ మాట్లాడుతూ, "దృఢమైన ఆదాయ వృద్ధి, సుస్థిర లాభదాయకత, మరియు ఖర్చు ఆప్టిమైజేషన్ వ్యూహం సంస్థకు గుణాత్మక వృద్ధిని అందించాయి. జీఎస్టీ 2.0 సంస్కరణలు ఈ వృద్ధికి ప్రేరణగా మారాయి" అన్నారు. ఎఫ్‌వై26 రెండవ భాగంలో కూడా ఈ వృద్ధి ఉత్సాహం కొనసాగుతుందని సంస్థ విశ్వాసం వ్యక్తం చేసింది.

## భారత వినియోగ వృద్ధిని లక్ష్యంగా ఎల్ఐసీ ఎంఎఫ్ కొత్త ఫండ్



ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ సంస్థ తన కొత్త థీమాటిక్ ఈక్విటీ పథకమైన "ఎల్ఐసీ ఎంఎఫ్ కన్సంప్షన్ ఫండ్" ను ప్రకటించింది. ఇది వినియోగ రంగంపై ఆధారపడిన ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఈ పథకం 31 అక్టోబర్ 2025న ప్రారంభమై 14 నవంబర్ 2025న ముగుస్తుంది, కాగా 25 నవంబర్ నుండి నిరంతర కొనుగోలు%-%విక్రయాల కోసం తెరవబడుతుంది. ఈ పథకం నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ ను బెన్చ్‌మార్క్ చేయబడింది.


**MUTHOOT FINCORP LTD.**
బంగారం వేలం ప్రకటన

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-12-2024 & All other 6 months tenure gold loans up to 31-03-2025 and EMI gold loans due up to 30.09.2025.Also those gold loans where interest is due and not paid up to 30.09.2025 are also included in this auction. ... 21.11.2025 ... 10. 00 గంటల నుండి వేలం వేయబడతాయి.

NELLORE DISTRICT - ALLUR, ATMAKUR, BUCHIREDDYPALEM, GUDUR, KAVALI-GNT ROAD, KOTA-NELLORE, KOVUR-NELLORE, MUTHUKUR-NELLORE, NAIDUPETA, NELLORE, NELLORE-GNT ROAD, NELLORE-NETAJI NAGAR, NELLORE-PODALAKUR, NELLORE-STONEHOUSEPET, SULLURUPET-NELLORE, UDAYAGIRI-NELLORE, VENKATAGIRI-NELLORE: [loan account numbers illegible]

వేలం సంబంధిత ఖాతాలో నిర్వహించబడుతుంది. ... 03.12.2025 ఉ. 10.00 గం.లకు NELLORE DISTRICT - NELLORE: FIRST FLOOR, CCS COMPLEX , 15-184, RR STREET, ABOVELIFE STYLE FURNITURE , NELLORE, ANDHRA PRADESH , 524002 ...

MUTHOOT FINCORP LTD



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడం."
స్టీవ్ జాబ్స్



"మీరు చేయలేరని మీరు అనుకునే పనిని మీరు చేయాలి."
ఎలియనోర్ రూజ్‌వెల్ట్



"మీరు ఎగరాలనుకుంటే, మిమ్మల్ని బరువుగా ఉంచే వాటిని మీరు వదులుకోవాలి."ు
టోనీ మోరిసన్

# కాంగ్రెస్ వల్లే కశ్మీర్‌లో ఉగ్రవాదం

● పటేల్ అభిప్రాయాలను గౌరవించని నెహ్రూ ● దేశ ఏకత్వానికి పటేల్ చేసిన సేవలు అద్వితీయం
● ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ఆయన కల నెరవేర్చడం మన బాధ్యత" ● వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో ప్రధాని
● కెవాడియాలో ప్రసంగించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : దేశాన్ని ఐక్యం చేసి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఆయన స్ఫూర్తితో భారతీయులంతా ఐక్యంగా ఉంటూ, విభజన శక్తులకు దూరంగా ఉండాలని మోదీ సూచించారు. గుజరాత్లోని నర్మదా జిల్లా కేవడియాలో ఉన్న ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ ఏకత్వానికి పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కెవాడియాలో ప్రసంగించిన ప్రధాని మోదీ, స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే జాతీయ ఐక్యత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు గణతంత్ర దినోత్సవం తరహాలో నిర్వహించే సాయుధ దళాల కవాతును వీక్షించారు మోదీ. ఈ కవాతులో బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్బీకి చెందిన దళాలు పాల్గొన్నాయి. సుందరంగా అలంకరించిన 10 శకటాలు కూడా సందడి చేశాయి. వీటిలో గుజరాత్ ప్రభుత్వ శకటాన్ని సర్దార్ పటేల్ గొప్పదనాన్ని చాటేలా రూపొందించారు. పోలీసులు, సాయుధ బలగాల్లోని మహిళా అధికారులతో ఏర్పాటు చేసిన బృందాల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. గౌరవ వందనానికి గుజరాత్ కేడర్ ఐపీఎస్ అధికారి సిమ్రాన్ భరద్వాజ్ నాయకత్వం వహించారు. సీఆర్పీఎఫ్కు చెందిన ఐదుగురు శౌర్య చక్ర అవార్డు గ్రహీతలను మోదీ సత్కరించారు.దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించిందని, దాన్ని అంతం చేస్తున్నామని వివరించారు. పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరచిపోయిందన్న ప్రధాని, ఆయన అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదని చెప్పారు. కాంగ్రెస్ తప్పు వల్ల కశ్మీర్లో కొంతభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించిందని వివరించారు. ఇప్పుడు చొరబాటుదారులతో కలిసి విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచమంతా చూసిందని అన్నారు. దేశ తొలి హోంమంత్రి, ఉక్కు మనిషిగా పిలుచుకునే సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు శుక్రవారం గుజరాత్లోని ఏకతా నగర్లో జరుగుతున్నాయి. ఆ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అందుకు గాను గురువారమే ఇక్కడికి చేరుకున్న ప్రధాని మోదీ, శుక్రవారం ఉదయం సర్దార్ పటేల్ 597 అడుగుల భారీ ఐక్యతా విగ్రహం వద్ద నివాళులర్పించారు. పటేల్ పాదాల వద్ద పూలు సమర్పించారు. అర్ఘ్యం కూడా సమర్పించారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన పౌరులు, అధికారులతో ఏకతా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. అదే సమయంలో అధికారులు హెలికాప్టర్ నుంచి సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ విగ్రహంపై పూలవర్షం కురిపించారు.దేశ చరిత్రను రాయడం కాదు, దానిని సృష్టించడమే సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ ధ్యేయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. "దేశ ఏకతకు పటేల్ చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయం. స్వాతంత్ర్యం అనంతరం 550 సంస్థానాలను ఏకం చేయడం అసాధ్యమని అనుకున్నప్పటికీ, ఆయన దూరదృష్టితో సాధ్యమైంది. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ ఆయన కల, దానిని నెరవేర్చడం మన బాధ్యత" అని ప్రధాని మోదీ అన్నారు.

దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, విభజన శక్తుల కుట్రలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. "భారతీయ సమాజం ఒకటిగా ఉండాలి. మనం కలిసే ఉన్నప్పుడు దేశం బలంగా ఉంటుంది. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవంలాగే ఏక్తా దివస్ కూడా జాతీయ వేడుకగా జరుపుకుంటున్నాం" అని చెప్పారు. దేశ సమగ్రతకు నక్సలిజం ప్రధాన ప్రమాదమని ప్రధాని హెచ్చరించారు. "దేశం నుండి నక్సలిజాన్ని వేరు చేయడానికి అనేక ఆపరేషన్లు చేపట్టాం. నక్సలిజం మూలాలను సమూలంగా పీకివేస్తాం" అని స్పష్టం చేశారు.

**కశ్మీర్పై పటేల్ ఆకాంక్షలు :** కశ్మీర్ పూర్తిగా భారత్లో కలవాలని పటేల్ కోరుకున్నారని, అయితే ఆ సమయంలో నెహ్రూ ఆ అభిప్రాయాన్ని గౌరవించలేదని ప్రధాని విమర్శించారు. "పటేల్, అంబేద్కర్లను కాంగ్రెస్ అవమానించింది. వారి దూరదృష్టిని మరచిపోయింది. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్లో కొంతభాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది" అని మోదీ అన్నారు. దాని ఫలితంగా కశ్మీర్లో అశాంతి నెలకొని, ఉగ్రవాదం పెరిగిందని పేర్కొన్నారు. "దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషించింది. కానీ కాంగ్రెస్ దానికి ఎదుర్కొనే ధైర్యం చూపలేదు. ఉగ్రవాదుల ముందు తలవంచింది" అని విమర్శించారు.

**భారత్ బలం ప్రపంచానికి చూపాం :** "ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత బలం ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం ఎటువంటి పరిస్థితుల్లోనైనా తన భద్రతను కాపాడగలదని నిరూపించాం" అని మోదీ పేర్కొన్నారు. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. "దేశంలో అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటే కొందరికి బాధగా ఉంటుంది. కానీ దేశ భద్రతకే అది అవసరం. చొరబాటుదారులను తరిమికొట్టాలనే సంకల్పం మనందరిలో ఉండాలి" అని ప్రధాని స్పష్టం చేశారు.

ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల : పటేల్ జయంతి సందర్భంగా ఆయన స్మారకార్థం ప్రత్యేక నాణెం, పోస్టల్ స్టాంపును విడుదల చేసినట్టు మోదీ వెల్లడించారు. ఈ వేడుకల్లో సైనిక దళాల కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన పటేల్ విగ్రహం వద్ద ప్రతి సంవత్సరం జరుపుకునే ఐక్యతా దివస్ వేడుకలకు ఈసారి భారీ ప్రజాసమూహం హాజరైంది.

'సర్దార్ కలను నెరవేర్చిన మోదీ'- వల్లభ్ భాయ్ పటేల్కు రాష్ట్రపతి, అమిత్ షా నివాళులు.

**దార్శనికతను నిలబెట్టాలనే మా సమష్టి సంకల్పాన్ని!**

మరోవైపు, సోషల్ మీడియాలో మోదీ ట్వీట్ చేశారు. "సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారతదేశం ఆయనకు నివాళులు అర్పిస్తోంది. భారతదేశ సమైక్యతకు చోదక శక్తిగా ఆయన నిలిచారు, తద్వారా మన దేశం



నిర్మాణాత్మక సంవత్సరాల్లో దాని విధిని రూపొందించారు. జాతీయ సమగ్రత, సుపరిపాలన, ప్రజా సేవ పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. ఐక్యమైన, బలమైన, స్వావలంబన భారతదేశం అనే ఆయన దార్శనికతను నిలబెట్టాలనే మా సమష్టి సంకల్పాన్ని కూడా మం పునరుద్ఘాటిస్తున్నాము" అని తెలిపారు.

**పటేల్ మనవడితో భేటీ :** రెండు రోజుల పర్యటన నిమిత్తం నర్మదా జిల్లాలోని ఏకతా నగర్కు గురువారం సాయంత్రం చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సుమారు రూ.1,220 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ మనవడు గౌతమ్ పటేల్ను, ఆయన కుటుంబ సభ్యులను కలిసినట్లు ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా వెల్లడించారు. గౌతమ్ పటేల్, అతని భార్య నందిత, వారి కుమారుడు, కోడలు, మనవరాలితో కలిసి ప్రధాని మోదీ గురువారం రాత్రి ఏకతా నగర్లో సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారని గుజరాత్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఇకపై ప్రతి ఏడాదీ సర్దార్ పటేల్ జయంతి నాడు ఏకతా నగర్లో సాయుధ దళాల కవాతు జరుగుతుందని అమిత్ షా వెల్లడించారు. వేడుకలను జాతీయ ఐక్యతా దినోత్సవం పేరుతో నిర్వహిస్తున్నారు.

# ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయాలి

● దేశంలో అనేక సమస్యలు దానివల్లే!
● బీజేపీ-ఆరెస్సెస్ కారణంగానే దేశంలో శాంతి భద్రతల సమస్యలు ● కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ )పై నిషేధం విధించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అది తన వ్యక్తిగత అభిప్రాయమని తెలిపారు. దేశంలోని అనేక శాంతిభద్రతల సమస్యలు బీజేపీ- ఆరెస్సెస్ కారణంగానే తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఈ మేరకు దిల్లీలో మీడియాతో మాట్లాడుతూ పలు వ్యాఖ్యలు చేశారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ప్రస్తావించిన ఖర్గే అదే సమయంలో గుజరాత్లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారీ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ను ఉద్దేశించి చేసిన విమర్శలపై స్పందించారు. 1948లో జాతిపిత మహాత్మా గాంధీ హత్య తర్వాత ఆరెస్సెస్ను విమర్శిస్తూ పటేల్ చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. పటేల్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి రాసిన లేఖను ప్రస్తావించారు. అందులో మహాత్మా గాంధీ హత్య విషాదానికి దారితీసిన వాతావరణాన్ని ఆరెస్సెస్ సృష్టించిందని అప్పటి హోంమంత్రి వల్లభభాయ్ పటేల్ అన్నారు.

**పటేల్, ఇందిర గొప్ప నాయకులు :** నేడు (అక్టోబర్ 31) పటేల్ జయంతితోపాటు మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కూడా ఉందని గుర్తు చేశారు. వల్లభభాయ్ పటేల్తోపాటు ఇందిరా గాంధీ గొప్ప నేతలు అంటూ కొనియాడారు. ఒకరు ఉక్కు మనిషి అయితే, మరికొరు ఉక్కు మహిళ అంటూ వర్ణించారు. ఇద్దరూ దేశానికి గొప్ప కృషి చేశారని తెలిపారు. ఐక్యతను కాపాడుకోవడానికి ప్రయత్నించారని చెప్పుకొచ్చారు.

**చీలికలు తీసుకురావడానికి ప్రయత్నించారు!**

భారతదేశ ఐక్యతను రూపొందించినందుకు పటేల్ను మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ప్రశంసించారని, పటేల్ నెహ్రూను దేశానికి ఆదర్శంగా అభివర్ణించారని తెలిపారు. ఇద్దరి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని చెప్పారు. కానీ వారి మధ్య చీలికలు తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు. అయితే బ్రిటిష్ పాలన తర్వాత కశ్మీర్ భారత్లో ఏకం చేయాలన్న పటేల్ అభిప్రాయంతో నెహ్రూ అంగీకరించలేదని మోదీ వ్యాఖ్యానించాక ఖర్గే ఇలా స్పందించారు.

భారత రాజ్యాంగానికి ఆత్మగా నిలిచాయి!

మరోవైపు, వల్లభభాయ్ పటేల్కు నివాళులు అర్పిస్తూ మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. పటేల్ను భారతదేశ ఐక్యత స్థాపకుడని అప్పటి ప్రధాని నెహ్రూ అభివర్ణించేవారని ఖర్గే గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కరాచీ కాంగ్రెస్లో ప్రాథమిక హక్కులపై ఆమోదించిన తీర్మానాలు భారత రాజ్యాంగానికి ఆత్మగా నిలిచాయని వివరించారు. సామరస్యం, సోదరభావాన్ని ప్రబోధించే సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంలో అంతర్భాగమని వెల్లడించారు.

**బలమైన పునాది వేసిన పటేల్ :** ఐక్యత, సమగ్రత అనే దారంతో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్కు నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా నివాళులు అర్పించారు. భారతదేశాన్ని ఏకం చేయడం ద్వారా దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ బలమైన పునాది వేశారని రాహుల్ గాంధీ అన్నారు. ఆయన అజేయ ధైర్యం, దార్శనికత, ఆదర్శాలు ఎల్లప్పుడూ మనకు మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు.



న్యూఢిల్లీ : సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ్ ఏకతా దివస్ను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. దిల్లీలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకం వద్ద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నివాళులర్పించారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో కూడా పోస్ట్ చేశారు. సర్దార్ పటేల్ గొప్ప దేశభక్తుడు, దార్శనిక నాయకుడిగా కొనియ్యాడారు. ఆయన తన అచంచల సంకల్పం, అజేయమైన ధైర్యం, నైపుణ్యం కలిగిన నాయకత్వంతో దేశాన్ని ఏకం చేసే చరిత్రాత్మక పనిని సాధించారని చెప్పారు. ఆయన అంకితభావం, దేశానికి సేవ చేయడం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

**పటేల్ కలను మోదీని నెరవేర్చారు!**

అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకం వద్ద కేంద్ర హోంమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. అనంతరం మేజర్ ధ్యాన్ చంద్ జాతీయ స్టేడియంలో రన్ ఫర్ యూనిటీని ప్రారంభించారు. ఆ సమయంలో ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా సర్దార్ పటేల్ సమైక్య భారతదేశ కలను ప్రధాని మోదీ నెరవేర్చారని అమిత్ షా

# సర్దార్ కలను నెరవేర్చిన మోడీ

● వల్లభ్ భాయ్ పటేల్‌కు రాష్ట్రపతి, అమిత్‌షా నివాళులు ● దేశవ్యాప్తంగా ఘనంగా రాష్ట్రీయ్ ఏకతా దివస్

తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, బ్రిటిష్ వారు దేశాన్ని 562 రాచరిక రాష్ట్రాలుగా విభజించి వదిలివేయాలని నిర్ణయించుకున్నారని షా అన్నారు."ఆ సమయంలో 562 సంస్థానాలను ఒకే దేశంగా ఏకం చేయడం అసాధ్యమని ప్రపంచం మొత్తం భావించింది. అయితే, తక్కువ సమయంలోనే సర్దార్ పటేల్ 562 సంస్థానాలను ఏకం చేసే బృహత్ కార్యాన్ని పూర్తి చేశారు. నేడు మనం చూస్తున్న ఆధునిక భారతదేశ పటం ఆయన దార్శనికత, ప్రయత్నాల ఫలితమే. కొన్ని రాష్ట్రాలు విలీనం కావడానికి ఇష్టపడలేదు. కానీ సర్దార్ పటేల్ ప్రతి సమస్యను దృఢ సంకల్పంతో పరిష్కరించారు" అని అమిత్ షా అన్నారు.ఆర్టికల్ 370 కారణంగా జమ్ముకశ్మీర్ పూర్తిగా భారతదేశంలో విలీనం కాలేదని కాబట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్టికల్ను రద్దు చేయడం ద్వారా సర్దార్ పటేల్ పనిని సాధించారని తెలిపారు. ఇప్పుడు మన దగ్గర 'అఖండ భారత్' ఉందని షా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సమైక్య భారతదేశ నిర్మాత సర్దార్ పటేల్కు తగిన గౌరవం ఇవ్వలేదని, గొప్ప వ్యక్తికి కూడా 41 సంవత్సరాల ఆలస్యం తర్వాత భారతరత్న లభించిందని ఆయన అన్నారు."దేశంలో ఎక్కడా స్మారక చిహ్నం నిర్మించలేదు. మోదీ జీ గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పుడు మాత్రమే ఆయన స్టాట్యూ ఆఫ్ యూనిటీని రూపొందించి, సర్దార్ పటేల్ గౌరవార్థం ఒక గొప్ప స్మారక చిహ్నాన్ని నిర్మించారు. 2013 అక్టోబర్ 31న స్టాట్యూ ఆఫ్ యూనిటీకి పునాది రాయి వేశారు. దేశం అంతటా సేకరించిన రైతుల పనిముట్ల నుంచి ఇనుమును ఉపయోగించి 182 మీటర్ల పొడవైన విగ్రహాన్ని కేవలం 57 నెలల్లోనే పూర్తి చేశాం. ఈ పనిముట్లను సేకరించి



కరిగించి విగ్రహ నిర్మాణంలో దాదాపు 25,000 టన్నుల ఇనుమును ఉత్పత్తి చేశాం" అని తెలిపారు. భారతదేశం, విదేశాల నుంచి 2.5 కోట్లకు పైగా సందర్శకులతో, స్టాట్యూ ఆఫ్ యూనిటీ భారతీయ ఇంజనీరింగ్ నిజమైన అద్భుతంగా ఉద్భవించిందని షా అన్నారు.

# ఇంటి నుంచి యువరాజుని గెంటేసిన బ్రిటన్ రాజు

జెఫ్రీ ఎప్స్టీన్ సెక్స్ కుంభకోణం కేసులో ఆండ్రూ పేరు.. ఉండటమే కారణం



బ్రిటన్ : అమెరికాలో ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టీన్ సెక్స్ కుంభకోణం కేసు సంచలనం రేపుతోంది. తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్యక్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసు పత్రాల్లో బ్రిటన్ యువరాజు ఆండ్రూ పేరు కూడా బయటకొచ్చింది.ఈ ఆరోపణల నేపథ్యంలో సోదరుడిపై బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ 3) కఠిన చర్యలు తీసుకున్నారు. డ్యూక్ ఆఫ్ యార్క్ సహా అన్ని రాచరిక హక్కులను, గౌరవాలు, అధికారాలను వదులుకోవడంతో పాటు లండన్లోని విండ్సర్ ఎస్టేట్ను ఖాళీ చేయాలని ఆదేశించారు. ఈ విషయాన్ని బకింగ్హామ్ ప్యాలెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. రాజు ఆదేశాలతో ఆండ్రూ తూర్పు ఇంగ్లాండ్లోని సాండ్రిగ్హామ్ ప్రైవేటు ఎస్టేట్లోకి మారతారని తెలిపింది. తనపై వచ్చిన ఆరోపణలను ఆండ్రూ తిరస్కరించినా.. ఈ చర్యలు నైతికంగా అవసరమైనవేనని రాజు భావిస్తున్నట్లు బకింగ్హామ్ ప్యాలెస్ ఆ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవహారంలో రాజు చార్లెస్, రాణి కెమిల్లా బాధితులవైపే ఉంటారని స్పష్టం చేసింది.సెక్స్ కుంభకోణం కేసు అమెరికాను కుదిపేసిన విషయం తెలిసిందే. జెఫ్రీ ఎప్స్టీన్పై అమెరికాలో చైల్డ్ సెక్స్ ట్రాఫికింగ్ కేసు నమోదు అయ్యింది. సెక్స్ క్రైంలో దోషిగా తేలిన అతన్ని జైలులో వేశారు. అయితే మన్హట్టన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న అతను 2019లో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఎప్స్టీన్ కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయ శాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఇక ఈ కేసులో ఆండ్రూపై కూడా ఆరోపణలు వచ్చాయి. అయితే, ఆ ఆరోపణలను అతను ఎప్పటికప్పుడు తిరస్కరిస్తూ వస్తున్నారు. అమెరికాకు చెందిన వర్జినియా గ్రిఫీ అనే బాధితురాలు ఆండ్రూపై లైంగిక ఆరోపణలు చేసింది.తనను 2019 లో సెక్స్ కోసం బ్రిటన్ యువరాజు ఆండ్రూకు అప్పుగా ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టెయిన్ ఇచ్చాడని తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్స్టెయిన్ 2019 లో న్యూయార్క్ జైలులో ఆత్మహత్య చేసుకున్నాడు. 20 ఏండ్ల క్రితం తాను 18 ఏండ్ల కన్నా తక్కువ వయసులో ఉన్నప్పుడు లండన్ సోషియల్ జిస్లైన్ మాక్స్వెల్ ఇంట్లో తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. ఎప్స్టెయిన ఇంటితోపాటు వర్జిన్ దీవుల్లోని లిటిల్ సెయింట్ జేమ్స్ దీవిలో కూడా ఆండ్రూ తనను దుర్భాషలాడారని గ్రిఫే పేర్కొన్నది. అయితే, ఇదంతా అభూతకల్పన అని, ఆమె ఎవరో కూడా తనకు తెలియదని, ఎప్పుడూ కలువలేదని యువరాజు ఆండ్రూ తేల్చిచెప్పారు. ఆమె చేస్తున్న ఆరోపణలతో బ్రిటన్ రాజ కుటుంబం పరువుకు భంగం కలిగిందని ఆయన అన్నారు.

# కేజ్రీవాల్‌కు అద్దాలమేడ కేటాయింపు

పంజాబ్ సర్కార్ కేటాయింపులపై బీజేపీ విమర్శలు



ఢిల్లీ : దిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్కు పంజాబ్ సర్కార్ చండీగఢ్లో విలాసవంతమైన భవనం కేటాయించినట్లు బిజేపి ఆరోపించింది. ఆ భవనానికి సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా పంచుకుంది. కామన్ మ్యాన్గా ప్రచారం చేసుకునే కేజ్రీవాల్కు పంజాబ్ సర్కార్ దిల్లీలో కంటే మరింత విలాసవంతమైన భవనం కేటాయించినట్లు బిజేపి ఆరోపించింది. చండీగఢ్ సెక్టార్ – 2లో రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న ఏడు నక్షత్రాల ప్రభుత్వ భవనాన్ని సిఎం భగవంత్ మాన్ కోటాలో ఆయనకు కేటాయించినట్లు పేర్కొంది."కామన్ మ్యాన్గా ప్రచారం చేసుకున్న వ్యక్తికి సంబంధించి మరో శీష్ మహల్ ఇది. దిల్లీలోని మహల్ నుంచి ఖాళీ చేసిన తర్వాత పంజాబ్ సూపర్ సీఎంగా చలామణి అవుతోన్న అరవింద్ కేజ్రీవాల్ కోసం మరో విలాస భవనాన్ని నిర్మించారు. చండీగఢ్ సెక్టార్2లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 7 స్టార్ భవనం కేజ్రీవాల్కు కేటాయించారు" అని భవనం చిత్రాన్ని బీజేపీ షేర్ చేసింది. అయితే, ఈ ఫొటోను ముందుగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతీ మాలీవాల్ నెట్టింట్లో షేర్ చేసుకున్నారు. కాగా, ఆమె కొంతకాలంగా సొంత పార్టీపైనే విమర్శలు చేస్తున్నారు.

**బీజేపీ విమర్శలను తిప్పికొట్టిన ఆప్ :** మరోవైపు బీజేపీ చేస్తున్న విమర్శలపై అమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కేజ్రీవాల్కు ఇల్లు కేటాయించారంటూ బోగస్ ప్రచారం చేస్తున్నారని తిప్పికొట్టింది. కేటాయించినట్లు అలాట్మెంట్ ఆర్డర్ ఎక్కడ ఉందని ప్రశ్నించింది. బీజేపీ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన ఫేక్ యమూనా స్టోరీ బయటపెట్టిన నాటి నుంచి బీజేపీ ఆందోళన చెందుతుందని ఎద్దేవా చేసింది.అంతకుముందు దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ సమయంలో దానికి కోట్లలో ఖర్చు చేసి అనేక హంగులతో పునర్నిర్మించారు.

# కోటి మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

● కోటి మంది లఖ్పతి దీదీలు' ● బిహార్ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసిన ఎన్డీఏ
● నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ● రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్‌ను నిర్వహిస్తాం
● బిహార్ ప్రజలపై ఎన్డీఏ హామీల వర్షం




పట్నా : బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను సంకల్ప్ పత్ర పేరుతో అధికార ఎన్డీఏ కూటమి శుక్రవారం పట్నాలో విడుదల చేసింది. రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటికిపైగా ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. వీటిలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ఇతరత్రా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపింది. నైపుణ్యం ఆధారంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ సెన్సస్ను నిర్వహిస్తామని పేర్కొంది.ప్రతి జిల్లాలో మెగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. గ్లోబల్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్గా బిహార్ను మారుస్తామని తెలిపింది. కేంద్ర మంత్రి, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, బిహార్ సీఎం నీతీశ్ కుమార్, కేంద్ర మంత్రి, హిందుస్తాన్ అవామ్ మోర్చా అధినేత జితన్ రామ్ మాంఝీ, కేంద్ర మంత్రి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎల్జేపీ అధినేత చిరాగ్ పాస్వాన్, ఆర్ఎల్ఎం పార్టీ అధినేత ఉపేంద్ర కుశ్వాహ, డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి సహా పలువురు ముఖ్య నేతలు కలిసి 69 పేజీల మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులోని వివరాలను బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరీ వెల్లడించారు.

**మేనిఫెస్టోలోని ఇతర హామీలు :** ఈబీసీలలోని వివిధ వృత్తుల నిపుణులకు రూ.10 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈబీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి, వారి అభ్యున్నతికి చేపట్టాల్సిన చర్యలపై సిఫార్సులు చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జీ ఛైర్మన్గా కమిషన్ను ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రంలోని మహిళా వ్యాపారులను మిలియనీర్లు చేయడమే లక్ష్యంగా సర్కారు పనిచేస్తుంది. 1 కోటి మహిళలను 'లక్పతీ దీదీ'లుగా మారుస్తామని ఎన్డీఏ కూటమి వెల్లడించింది.స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేసే మహిళలకు ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన ద్వారా రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తారు.

బిహార్లో 7 ఎక్స్ప్రెస్ వేస్ను నిర్మిస్తారు.పట్నాతో పాటు రాష్ట్రంలోని మరో నాలుగు నగరాల్లో మెట్రో ట్రైన్ సేవలను ప్రారంభిస్తారు.రాష్ట్రంలో 10 కొత్త ఇండస్ట్రియల్ పార్క్లను ప్రారంభిస్తారు. వీటి ద్వారా ఐదేళ్లలో రూ.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కర్పూరీ ఠాకూర్ కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు ఏటా రూ.3వేల సాయాన్ని అందిస్తారు. వారికి మొత్తం రూ.9వేల లబ్ధి జరిగేలా చేస్తారు.కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తారు.ఉన్నత విద్యను చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు నెలకు రూ.2వేల సాయాన్ని అందిస్తారు.రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మెడిసిటీని నిర్మిస్తారు.ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని నిర్మిస్తారు.రాష్ట్ర ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తారు.

పేదలకు 50 లక్షలకుపైగా పక్కా ఇళ్లను నిర్మిస్తారు.

రాష్ట్ర ప్రజలకు రూ.5 లక్షల దాకా ఉచిత వైద్య చికిత్సల సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తారు.

బిహార్ కా తేజస్వి ప్రణ్ విపక్ష ఇండియా (మహాగఠ్బంధన్) కూటమి మంగళవారం .

# పహల్గాం పోలీసులకు పురస్కారాలు

ఉగ్రవాదులను హతమార్చడంలో అసాధారణ ప్రతిభాపాటవాలు

న్యూఢిల్లీ : ఏక్తా దివస్ను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా వివిధ ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన 1466 మంది పోలీసులకు కేంద్ర హోంశాఖ అత్యుత్తమ పురస్కారాలు ప్రకటించింది. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పోలీసులు సహా కేంద్ర బలగాలను 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పదక్ 2025'కు ఎంపిక చేశారు. వీరిలో పహల్గాం ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్లో పాల్గొన్న 40 మంది జమ్మూ కశ్మీర్ పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు.పహల్గాం దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేసేందుకు భారత సైన్యం, జమ్మూ పోలీసులు, ఇతర భద్రతా దళాలు సంయుక్తంగా 'ఆపరేషన్ మహాదేవ్' చేపట్టి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇందులో పాల్గొన్న ఐజీ (కశ్మీర్ రేంజ్) వీకే బిర్దీ, సీనియర్ ఎస్పీ (శ్రీనగర్) జీవీ సందీప్ చక్రవర్తితోపాటు జమ్మూకశ్మీర్కు చెందిన 19 మంది పోలీసులు హోంశాఖ అవార్డుకు ఎంపికయ్యారు. ఓ డీఐజీ సహా పలువురు ఎస్పీ స్థాయి నుంచి కానిస్టేబుళ్ల వరకు ఈ అవార్డు ఎంపికైన వారిలో ఉన్నారు. 21 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది కూడా ఈ మెడల్ను తీసుకోనున్నారు.తెలంగాణకు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు (లక్ష్మణరావు, జాకబ్), ముగ్గురు ఇన్స్పెక్టర్లు (చంద్రబాబు, ఉపేందర్ రావు, తిరుపతి) .



"మనమందరం విరిగిపోయాము, ఆ విధంగానే వెలుగు వస్తుంది." - ఎర్నెస్ట్ హెమింగ్వే



"వెలుగును వెలిగించాలని గుర్తుంచుకుంటే చీకటి సమయాల్లో కూడా ఆనందం దొరుకుతుంది." - జె.కె. రౌలింగ్



"మన వెనుక ఉన్నది మరియు మన ముందు ఉన్నది మనలో ఉన్నదానితో పోలిస్తే చాలా చిన్న విషయాలు." - రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

# యూకేకు ముఖ్యమంత్రి చంద్రబాబు

● నేటి రాత్రి సతీమణి భువనేశ్వరితో కలిసి లండన్ వెళ్లనున్న సీఎం ● ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్ - 2025కు ఎంపికైన నారా భువనేశ్వరి ● ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్న భువనేశ్వరి ● లండన్‌లో 4 తేదీ జరిగే రెండు అవార్డులు కార్యక్రమంలో పాల్గొననున్న చంద్రబాబు దంపతులు



అమరావతి : వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... సతీమణి భువనేశ్వరితో కలిసి శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్ కు బయల్దేరి వెళ్లనున్నారు. నవంబరు 4 తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ లండన్ లో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు అవుతారు. విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నారా భువనేశ్వరిని డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును సంస్థ ఆమెకు అందించనుంది. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ లో జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరి ఈ అవార్డును అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సామాజిక సాధికారితకు పాటుపడుతున్న వ్యక్తిగా ఆమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో ఛైర్మన్ గోపిచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ, దుబాయ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల ఛైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు గతంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. లిహెరిటేజ్ ఫుడ్స్ కు గోల్డెన్ పీకాక్ అవార్డులి ఎక్స లెన్స ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ కు జాతీయ స్థాయిలో ఎక్స లెన్స ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది. లిపారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలులి లండన్ లో వ్యక్తిగత పర్యటన అనంతరం పలు కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి లండన్ లోని పారిశ్రామికవేత్తలు, పలువురు ప్రవాసాంధ్రులతోనూ సీఎం భేటీ కానున్నారు. నవంబరు 6 తేదీన సీఎం తిరిగి రానున్నారు.

# విధ్వంసం కోరుకునే మనస్తత్వం జగన్‌ది

● జగన్ హయాంలో తుఫాను సహాయక చర్యలు జరగలేదు ● ఎప్పుడూ ఆయన పంట చేలులో అడుగు పెట్టలేదు
ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మొంతా తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవడం అధికార యంత్రాంగాన్ని సకాలంలో అప్రమత్తం చేయడం వలనే ప్రాణ నష్టాన్ని తగ్గించగలిమని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. నేడు మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారిని వెంటనే గుర్తించి, పునరావాస శిబిరాలకు తరలించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షణకు నియమించడం ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షలు నిర్వహించడం వల్ల అధికార యంత్రాంగం వెంటనే స్పందించిందని పేర్కొన్నారు. నెల్లూరులోని సంగం బ్యారేజీ వద్ద బోటు ఇరుక్కుపోవడం వంటి సంఘటనలను కూడా అధికారులు తక్షణమే పరిష్కరించారని, ఎన్డీఆర్ఎఫ్ సహకారంతో వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగామని వివరించారు. ఈ విజయం అంతా ప్రభుత్వ అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. ఇటువంటి ఆపద సమయంలో ప్రభుత్వానికి ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష నేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా బాధ కలిగిస్తున్నాయని విమర్శించారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎన్నో తుపానులు వచ్చినా, వేలాది ఎకరాల పంట నష్టం జరిగినా ఆయన ఎప్పుడూ పంట చేనులో కాలు పెట్టని వ్యక్తి అని ఆక్షేపించారు. ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని సమీక్షలు జరిపి తుపాను రావడం ప్రభుత్వ వైఫల్యం వల్లేనని చెప్పడం ఆయన కనీస ఆలోచనా రహితాన్ని చూపుతుందని అన్నారు. తుపానులు ఎవరికీ చెప్పి రావని, వాటిని ఆపడం ప్రభుత్వాల వల్ల లేదా మనుషుల వల్ల సాధ్యం కాదని గుర్తు చేశారు. కాకపోతే తుపాను వల్ల జరిగే ప్రాణ నష్టాన్ని ఆపడం, ప్రజలను అప్రమత్తం చేసి పునరావాసం కల్పించడం వంటివి మాత్రమే ప్రభుత్వాలు చేయగలవని తెలిపారు. జగన్ కేవలం రాజకీయ కోణంలోనే మాట్లాడుతున్నారని, ప్రభుత్వంపై నిరంతరం బురద జల్లి రాజకీయ ప్రయోజనం పొందాలనే ఆలోచన తప్ప, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవాలనే ఆలోచన లేదని విమర్శించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి రైతులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం గతంలోనూ చూశామని తెలిపారు. గతంలో పంట నష్టం జరిగితే వారం రోజుల్లోనే పరిహారం రైతుల అకౌంట్లలో జమ చేశామని ఈసారి కూడా పంట నష్టం వివరాలు సేకరించి త్వరలోనే నష్టపరిహారం చెల్లించడానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చామని



వివరించారు. ముందస్తుగా క్యాంపులకు తరలించిన వారికి తక్షణ సాయంగా రూ. 3,000, నిత్యావసర వస్తువులు ఇచ్చామని తెలిపారు. జగన్ హయాంలో పంట నష్టం జరిగినా కొన్న ధాన్యానికి కూడా నెలల తరబడి డబ్బులు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ. 1,100 కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రైతాంగం కోసం పనిచేసే ప్రభుత్వమని, ఇన్సూరెన్స్ కట్టినా కట్టకపోయినా నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం ఇస్తామని, నష్టపోయిన పంటను కొంటామని హామీ ఇచ్చారు.

జగన్మోహన్ రెడ్డికి విధ్వంసం చేయడం అలవాటు అయిపోయి.. విధ్వంసం జరిగితే ఆనందించాలనే మనస్తత్వం కనిపిస్తోంది. ఐదేళ్లలో చేసిందంతా విధ్వంస పాలనే కానీ ఈ ప్రభుత్వం ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని ఇచ్చి వారిని ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

# పరకామణి కేసులో అడుగడుగునా తప్పిదాలు

● ఇది దొంగతనం కాదు....పెద్ద కుట్ర ● దీనికి నాటి ఛైర్మన్, టీటీడీ అధికారులు, ఈవో బాధ్యులు
● నా హయాంలో తప్పు జరిగితే తల నరుక్కుంటా' అన్న భూమన ఎక్కడా? ● టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం 2023లో జరిగిన పరకామణి దొంగతనం కేసు దర్యాప్తును సునిశితంగా పరిశీలిస్తే ఇది కేవలం దొంగతనం కాదని ఒక పెద్ద కుట్రలా కనిపిస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ కేసు దర్యాప్తులో అడుగుఅడుగునా తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని దీనికి నాటి ఛైర్మన్, టీటీడీ అధికారులు, ఈవో బాధ్యులని విమర్శించారు. స్వామివారి సొమ్ము తింటూ, స్వామివారికి ఇంత అన్యాయం చేస్తారా ఈ కుట్ర రాష్ట్ర ప్రజలందరికీ అర్థమవుతోందని అన్నారు. ఈ కుట్రను వెలికితీయడానికి సునిశితంగా దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దొంగతనం జరిగిన తర్వాత 29-04-2023 రాత్రి 11 గంటలకు విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు తిరుపతి టూటౌన్ ఎస్ఐ క్రైమ్ నెంబర్ 19/2023గా సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. అయితే, కోట్లాది రూపాయల దొంగతనం చేసిన పరకామణి సూపర్ వైజర్, ముద్దాయి రవికుమార్‌పై 10 ఏళ్ల శిక్ష పడే 409 ఐపీసీ (నమ్మక ద్రోహం) సెక్షన్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఈ కేసులో మొదటి నుంచే తప్పటడుగులు పడడానికి ఆనాటి ఈవో ధర్మారెడ్డా, ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డా ఎవరు ఆదేశించారు? అని ఆయన నిలదీశారు. స్వామివారి దగ్గర దొంగతనం జరిగితే ఎస్పీ, డీఎస్పీ, సీఐ వంటి ఉన్నతాధికారులు పరుగులు తీయాలి, కానీ వారెవరూ 409 ఐపీసీ ఎందుకు వేయలేదని ప్రశ్నించకపోవడం చూస్తుంటే, అందరూ ఇందులో పాలుపంచుకున్నారా అనే అనుమానం కలుగుతుందని అన్నారు. ముద్దాయి రవికుమార్‌ను స్టేషన్‌కు తీసుకొచ్చి ఇంటరాగేషన్ చేయకుండా మరుసటి రోజు రాచమర్యాదలతో 41%ూ% సీఆర్‌పీసీ నోటీసు ఇచ్చి సగర్వంగా కాఫీ, టీ, టిఫిన్ ఇచ్చి వెళ్లిపోమని పంపడం అత్యంత దారుణమని విమర్శించారు. ఇలా చేయడానికి ఎవరు ఆదేశించారు? అని ప్రశ్నించారు. దర్యాప్తు చేయకుండానే, ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయిన కచ్చితంగా నెల రోజుల్లోనే (31-05-2023న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పోలీసులు ఛార్జ్ షీట్ వేశారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆత్రుత దీనికి కారణమని ఆరోపించారు. ఛార్జ్ షీట్ వేసిన రోజే న్యాయమూర్తి దానిని పరిగణలోనికి తీసుకుని సీసీ నెంబర్ ఇవ్వడం విచిత్రమని, ఈ విషయంలో మేజిస్ట్రేట్ తప్పుడు అడుగులు వేశారని, ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరారు.జూన్ 1న ఫిర్యాది సతీష్ కుమార్, ముద్దాయి రవికుమార్ చట్టపట్టాలేసుకుని కోర్టుకు వెళ్లి ఈ కేసు రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇచ్చారని, అయితే ఈ కేసు రాజీ పడటానికి ఫిర్యాదు చేసిన సతీష్ కుమార్‌కు ఏమాత్రం అర్హత లేదు. స్వామివారి ఆస్తికి యజమాని స్వామివారేనని, దానికి సంరక్షకులు టీటీడీ బోర్డు మాత్రమేనని, కానీ బోర్డు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫిర్యాదు చేయకుండా సంబంధం లేని వ్యక్తి రాజీ పడతానంటే మేజిస్ట్రేట్ ఎలా అంగీకరించారని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలు దొంగతనం చేసిన వ్యక్తి లోక్ అదాలత్‌లో రాజీ పడటం న్యాయానికే సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ముద్దాయి రవికుమార్ తన, తన భార్య పేరిట ఉన్న రూ.14.5 కోట్ల విలువైన ఆస్తులను స్వామివారికి బహుమతిగా తిరిగి ఇవ్వడం మరో విడ్డూరమన్నారు. ఈ ఆస్తులు దొంగతనం ద్వారా సంపాదించినవా కాదా అని దర్యాప్తు అధికారి విచారించకుండానే బహుమతిని అంగీకరించారు. అంతేకాక రూల్ 159 నిబంధన ప్రకారం గిఫ్ట్ తీసుకునే ముందు 30 రోజుల ముందు పత్రికా ప్రకటన చేయకుండా, నాటి ఛైర్మన్ ఒక్కడే సంతకం పెట్టి ఈ గిఫ్ట్‌ను ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. ఇది వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డిల సొత్తా లేక కోట్లాది మంది ఆరాధించే వెంకటేశ్వరస్వామి సొత్తా అని నిలదీశారు. స్వామివారి సొమ్ము కొట్టేయడానికి ఇది ఒక కుట్ర అని అందుకే హైకోర్టు సీఐడీతో దర్యాప్తు చేయమని చెప్పిందని అన్నారు. ఈ కేసులో అడుగడుగునా పాలనాపరమైన పద్ధతులు, చట్టబద్ధమైన నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి దర్యాప్తును కుక్కలు చింపిన విస్తరిలా చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ గిరిధర్ రెడ్డి అడిగిన వివరణకు ఇదంతా పోలీసుల "ఒత్తిడి" వల్ల చేయాల్సి వచ్చిందని టీటీడీ సమాధానం ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి? ఆ ఒత్తిడి నాటి డీజీపీదా? పోలీసులదా? లేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదా? అని ప్రశ్నించారు. ఒక్క రోజు కూడా జైలుకు పోకుండా ముద్దాయి రవికుమార్‌ను సగర్వంగా బయటికి తీసుకొచ్చింది టీటీడీ బోర్డు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని అన్నారు. తిరుపతి లోక్ అదాలత్ ఇచ్చిన తీర్పును పక్కన పెట్టి ఈ కేసు పునఃవిచారణ జరిపించాలని టీటీడీ హైకోర్టులో అప్పీల్ చేయాలని కోరారు. సీఐడీ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేసి తప్పు చేసిన వారు ఎంతటివారైనా (ఛైర్మన్, ఈవో, ఇతర ఉన్నతాధికారులు) వదలకుండా చట్టానికి పట్టించాలని డిమాండ్ చేశారు. ఆ దర్యాప్తు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని అతనికి పోలీసు అధికారిగా కొనసాగే హక్కు లేదని అన్నారు. ఏసీబీ కూలంకషంగా దర్యాప్తు చేసి అసలు ముద్దాయిలను చట్టానికి పట్టించడం ద్వారా స్వామివారి భక్తుల విశ్వాసం సన్నగిల్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి తల నరుక్కోవద్దు పరకామణి కేసును ఎందుకు ఇంత నీరుగార్చారో, దొంగతనం గురించి నిజాలు చెబితే చాలు అని విమర్శించారు.

# మొంథా తుఫాన్ నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

● రూ.5,244 కోట్లు నష్టం - తక్షణ సాయానికి వినతి
● తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు కేంద్ర బృందాలు పంపాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మొంథా తుఫాన్ నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కేంద్ర హోం శాఖ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదికను పంపారు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం 17 శాఖలు, రంగాలకు సంబంధించి మొత్తం రూ.5,244 కోట్లు నష్టం వాటిల్లినట్టు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. ప్రస్తుతం ప్రాథమిక అంచనాల ప్రకారమే నివేదిక సమర్పించామని, పూర్తి స్థాయిలో వివరాలు వస్తే నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని కోరింది. ప్రాథమిక నివేదికలో అంశాలవారీగా ఏయే శాఖలు, ఏయే రంగాల వారీగా ఎంతమేర నష్టం వాటిల్లిందన్న సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొందుపర్చింది. అలాగే, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలను పేర్కొంది. ఆర్టీజీఎస్ నుంచి తుఫాన్ ప్రభావాన్ని గమనిస్తూ ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు ప్రభుత్వం ఏ విధంగా తీసుకుందో వివరించింది. 19 జిల్లాలకు ప్రత్యేక అధికారులను కూడా నియమించినట్టు తెలిపింది. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉందని నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలోని 249 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుఫాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని స్పష్టం చేసింది. తుఫాన్ వల్ల సంభవించిన నష్టాన్ని శాస్త్రీయంగా మదింపు చేసినట్టు పేర్కొంది. ఈ మేరకు తుఫాన్ తీవ్రతను అద్దం పట్టేలా ఫోటోలను లేఖతో జతపరిచి... తుఫాన్ నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రాష్ట్రానికి కేంద్ర బృందాలను పంపాల్సిందిగా కోరింది.

**దెబ్బతిన్న 4,794 కి.మీ. ఆర్ అండ్‌బీ రహదారులు**

అధికారులు రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం... అత్యధికంగా రహదారులు, వ్యవసాయం-అనుబంధ రంగాల్లో నష్టం సంభవించినట్టు పేర్కొన్నారు. తుఫాన్ వల్ల ముగ్గురు మరణించినట్టు వెల్లడించారు. 4,794 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రహదారులు, 311 కల్వర్టులు-బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని స్పష్టం చేశారు. ఈ నష్టం రూ.2,774 కోట్ల మేర ఉందని వివరించారు. 18 జిల్లాల్లోని 862 కి.మీ. మేర పంచాయతీ రాజ్ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో ఈ శాఖకు రూ.454 కోట్ల నష్టం జరిగింది. 48 పట్టణ ప్రాంతాల్లోని రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక వసతులు విధ్వంసమయ్యాయి. వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు వ్యయం కానుందని నివేదికలో చెప్పారు.

**1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం**

వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్లలోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయని... దీంతో రూ.829 కోట్ల వరకు రైతులు నష్టపోయినట్టు నివేదిక చెబుతోంది. మొత్తం 1.74 లక్షల మంది రైతులపై తుఫాన్ ప్రభావం చూపించింది. 12,215 హెక్టార్లలోని రూ.40 కోట్ల విలువైన ఉద్యానపంటలు దెబ్బతినగా 23,979 మంది ఉద్యాన రైతులకు నష్టం జరిగింది. ఆక్వారంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను రైతులు



కోల్పోయారు. మరోవైపు 2,261 పశు సంపదను నష్టపోయారు.

**విరిగిపడ్డ 2,817 విద్యుత్ స్తంభాలు**

రాష్ట్రంలోని 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా, 26,575 డీటీఆర్లు ధ్వంసమయ్యాయి. 429 కి.మీ. మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీని వల్ల విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల వరకు నష్టం జరిగింది. ఇక, రూ.234 కోట్ల మేర నష్టం నీటిపారుదల శాఖకు కలిగింది. అలాగే, 23 జిల్లాల పరిధిలోని 3,045 ఇళ్లు ధ్వంసమైనట్టు ప్రాథమిక నివేదికలో గుర్తించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, సీహెచ్సీలు, పీహెచ్సీలు, చేనేత మగ్గాలు అన్నీ కలిపి రూ.122 కోట్ల నష్టం వాటిల్లింది. మరోవైపు, 1,464 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయగా 1,36,907 మందికి పునరావాసం కల్పించారు. సహాయక చర్యల కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ.32 కోట్లు ఖర్చు పెట్టినట్టు అధికారులు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలు పునరుద్ధరణ



అమరావతి : రాష్ట్రంలో కొద్ది రోజులుగా నిలిచిన ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు విజవంతమయ్యాయి. వైద్య సేవలను నిలిపిన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) ప్రతినిధులతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. నిలిచిన ఎన్టీఆర్ వైద్య ఆరోగ్య సేవలు ఈ రోజు నుంచే తిరిగి ప్రారంభమయ్యాయి. బకాయిలు అన్నింటినీ చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తున్నట్లు ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాల ప్రతినిధులు ప్రకటించారు.ఎన్టీఆర్ వైద్య సేవలకు సంబంధించి రూ.2,700 కోట్లు బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలను యాజమాన్యాలు నిలిపివేశాయి. ఈ డిమాండ్తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు అసోషియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపిన ప్రభుత్వం రూ.250 కోట్లు చెల్లింపులు చేసింది. ఇవాళ వెలగపూడిలోని సచివాలయంలో ఆస్పత్రుల అసోషియేషన్ ప్రతినిధులతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమావేశమై సమగ్రంగా చర్చించారు.బకాయిలు మొత్తం వన్ టైం సెటిల్మెంట్: వెంటనే మరో రూ. 250 కోట్లు చెల్లింపునకు హామీ ఇచ్చిన మంత్రి నవంబర్ చివరి కల్లా పెండింగ్ బకాయిలు మొత్తం వన్ టైం సెటిల్మెంట్ చేస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇచ్చారు. ఈ క్రమంలో వెంటనే ఆందోళన విరమించి ప్రజలకు వైద్య సేవలన్నింటినీ పునరుద్ధరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతోన్న యూనివర్సల్ హెల్త్ స్కీం విధి విధానాలపైనా చర్చించారు. ప్రైవేటు ఆస్పత్రుల అనుమానాలనూ మంత్రి సత్యకుమార్ నివృత్తి చేశారు.ఇన్సూరెన్స్తో ప్రైవేటు ఆస్పత్రులకు ఎక్కడా అన్యాయం జరగదని, వారి సహకారంతోనే ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. చికిత్సలకు చెల్లించే మొత్తాలను పెంచే అంశంపైనా చర్చించారు. ప్రైవేటు ఆస్పత్రుల సహకారం, భాగస్వామ్యంతోనే ఇన్సూరెన్స్ విధానం అమలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం సమస్యలను ప్రభుత్వం పరిష్కారానికి హామీ ఇచ్చినందుకు తక్షణం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆశా ప్రతినిధులు ప్రకటించారు.

బస్సు అగ్ని ప్రమాదం...

## ఫొరెన్సిక్ బృందాల వేగవంతమైన చర్యలు




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : కర్నూలు జిల్లా నాయకల్లు గ్రామం వద్ద వి. కావేరీ ట్రావెల్స్ బస్సు దారుణ అగ్ని ప్రమాదానికి గురైన విషయం విదితమే. ఈ ఘటనలో మృతదేహాలు మాంసపు ముద్దలు, బూడిద కుప్పలుగా మారిపోవడంతో.... ఏ మృతదేహం ఎవరిదో గుర్తించడం అత్యంత క్లిష్టంగా మారింది. ఈ సంఘటన జరిగిన వెంటనే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటర్ డైరెక్టర్ పాలరాజు 16 ఫోరెన్సిక్ బృందాలతో ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ 16 ఫోరెన్సిక్ బృందాలలో 10 డిఎన్ఎ విశ్లేషణ బృందాలు, 4 భౌతిక విశ్లేషణ బృందాలు మరియు 2 రసాయన విశ్లేషణ బృందాలున్నాయి.కర్నూలు బస్సు ప్రమాదంపై భౌతిక విశ్లేషణ బృందం వాహన నిర్మాణ లోపాలను, రోడ్డు పరిస్థితులను, బస్సు ఢీకొన్న కోణం వంటి అంశాలను విశ్లేషించగా.... రసాయనబృందం అగ్నివ్యాప్తి కారణాలు, డీజిల్ ట్యాంక్, పేలుడు పదార్థాల ప్రమేయం వంటి రసాయన ఆధారాలను పరిశీలించింది. ఈ రెండు బృందాల నివేదికలు బస్సు ప్రమాదం జరిగిన కారణాలపై స్పష్టతనందించడంలో కీలక పాత్ర పోషించాయి. డిఎన్ఎ విశ్లేషణ బృందాలు మానవ శరీర భాగాల అవశేషాలను జాగ్రత్తగా సేకరించటంలో మరియు మృతుల కుటుంబ సభ్యుల నుంచి రక్తనమూనాలు సేకరించి డిఎన్ఎ పరీక్షల కోసం ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్. కు తరలించే ప్రక్రియను కూడా ఫోరెన్సిక్ అధికారులు సమన్వయం చేశారు. ఫోరెన్సిక్ బృందాలు ఘటనాస్థలంలో లభ్యమైన భౌతిక, రసాయన, జీవ నమూనాల సేకరణలో, సీన్ రీక్రియేషన్ లో కీలకపాత్ర పోషించాయి.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్.)లోని డిఎన్ఎ విభాగ నిపుణులు సమన్వయంతో విశ్లేషించి, నిరంతర కృషిచేసి... అత్యాధునిక ఆటోమేటెడ్ డిఎన్ఎ ఎలక్ట్రాక్షన్ సిస్టమ్స్ మరియు ఎన్టీఆర్ ఆధారిత డిఎన్ఎ ప్రొఫైలింగ్ టెక్నాలజీ ఉపయోగించి కేవలం 13 గంటల వ్యవధిలోనే అన్ని 19 మృతదేహాలకు సంబంధించిన డిఎన్ఎ ప్రొఫైల్స్ను అభివృద్ధి చేసి, వాటిని వారి బంధువుల నమూనాలతో సరిపోల్చి... నివేదికలు అత్యంత వేగవంతంగా సంబంధిత అధికారులకు అందించడం ద్వారా మృతదేహాలను వారి వారి బంధువులకు ఖచ్చితంగా మరియు త్వరితగతిన అప్పగించే అవకాశం కలిగింది. అత్యంత వేగవంతంగా 24 గంటల్లోపు అన్ని నివేదికలను ఇవ్వడం జరిగింది.గత ఏడాదిగా ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ పరిశోధన ప్రయోగశాల 24,389 నివేదికలను అత్యంత వేగవంతంగా సమర్పించింది. డిఎన్ఎ, నార్కో, పోక్సో, హత్య, అత్యాచారం కేసుల్లో నివేదికలను 3 రోజుల్లో అందజేస్తుంది. నాణ్యమైన నివేదికల ఆధారంగా 78 శాతం శిక్షల్లో ఫోరెన్సిక్ నివేదికలు క్రియాశీలకపాత్రను పోషించాయి. ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్. గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు, ఆధునిక సాంకేతిక పరికరాల వలన ఎన్నో ఫలితాలను సాధించగలిగింది.డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ కేసులో ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్. బృందం చూపిన వేగవంతమైన చర్య, సాంకేతిక నైపుణ్యం, టీమ్ వర్క్ మరియు సమర్థతను అభినందిస్తూ నేడు డీజీపీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారిని అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫొరెన్సిక్ అధికారికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : 2025 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక "కేంద్రీయ గృహమంత్రి దక్షిత" పతకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్.) ఏపీ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ డిఎన్ఏ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషన్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫణిభూషన్ ను అభినందిస్తూ... ఫణిభూషన్ ఎంపిక రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఆయన అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం "గృహమంత్రి దక్షత" పతకాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, నిధులు, శాస్త్రీయ పరికరాల లభ్యత, నేరస్థల పరిశీలన, మార్గదర్శకాలు, త్వరితగతిన నేరస్థల సందర్శన, నైపుణ్యసహిత నివేదికలు, దీర్ఘకాలిక జాప్య నివేదికలను తక్షణమే నివేదించటం వంటివి ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్.) సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో దేశంలోనే ప్రధమస్థానం సాధిస్తుందని డైరెక్టర్ పాలరాజు, ఐజీపీ అభిలషించారు. ఈ అవార్డుకు ఎంపికైన ఫణిభూషణ్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ పతకం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రకటించబడుతుంది. పనిలో నిబద్ధత, వృత్తిపరమైన ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఈ అవార్డు ప్రధానం చేయబడుతుందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఫణిభూషణ్ మధ్యప్రదేశ్లోని డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయం నుంచి ఫోరెన్సిక్ సైన్సులో %వీ.ూ౩% పట్టా పొందారు. ఆయన 1997 ఎ.పి.ఎఫ్.ఎస్.ఎల్. లో శాస్త్రీయ సహాయకుడిగా చేరి 2005లో శాస్త్రీయ అధికారిగా ఎదిగి, అనంతరం 2013లో సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందారు.28 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలతో, టాక్సికాలజీ, సెరాలజీ, డీఎన్ఏ విశ్లేషణ, నేరస్థల నిర్వహణ రంగాలలో విశేష నైపుణ్యం సంపాదించి, అనేక క్లిష్టమైన కేసుల పరిష్కారంలో టెక్నికల్ మార్గదర్శకత్వం అందించారు.

## పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

● ప్రకాశం జిల్లాలో 2,300 హెక్టార్లలో సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకు పంటలకి నష్టం ● దెబ్బతిన్న రోడ్లు యుద్ధ ప్రాతిపదికన పునర్నిర్మిస్తాం ● మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ● ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలం రాజుపాలెం, అంకెపాలెంలో తుఫాన్ దాటికి దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలించిన మంత్రి



ప్రకాశం / మర్రిపూడి : మొంథా తుఫాన్ కారణంగా పంట దెబ్బతిని నష్ట పోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకోవడం జరుగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం కొండపి నియోజకవర్గం మర్రిపూడి మండల పరిధిలోని అంకేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో మొంథా తుఫాన్ నేపథ్యంలో దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించి, అధికారులు, రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ప్రకాశం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మొంథా తుఫాన్ తో విపరీతంగా వర్షాలు కురవడంతో జిల్లాలో సాగు చేసిన 2,300 హెక్టార్లలోని సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకు పంటలకి నష్టం వాటిల్లిందని తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను సమగ్రంగా సేకరించి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవటం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తుఫాన్ విపత్కర పరిస్థితిలో కూడా వారి విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గార్ల పర్యవేక్షణ, ఆర్.టి.జి.ఎస్ నిర్వహణ మూలంగానే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోగలిగామని మంత్రి తెలిపారు. ప్రకృతి విపత్తును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పిదమని 11 పార్టీ నాయకులు మాట్లాడటం నీచ రాజకీయాలకు నిదర్శనం. విపత్కర పరిస్థితుల్లో సలహాలు, సూచనలు చేయవలసిన వైసిపి రాజకీయ విమర్శలు చేస్తూ బురద చల్లడం సిగ్గుచేటని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

# ఉన్నట్టా? లేనట్టా?




**విభజన తదుపరి నవ నిర్మాణ దీక్షలు ఆపై గత సర్కారు వేడుకలు ఇప్పుడు ఎక్కడా కనిపించని అధికారిక హడావిడి**

**ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకల నిర్వహణపై జరిగిన చర్చ అంతా ఇంతా కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏపీ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఏ రోజు జరుపుకోవాలో తెలియని స్థితి ఉండేది. తెలంగాణతో కలిసి విశాలాంధ్రప్రదేశ్గా మారిన రోజు జరుపుకోవాలా? లేక.. అదే తెలంగాణతో విడిపోయిన రోజున జరుపుకోవాలా? లేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన రోజు జరుపుకోవాలా అనే సందేహం చాలా మందిలో ఉండేది. 2014 జూన్ 2 విభజన తరువాత ఏపీలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. అయితే చంద్రబాబు ఆవిర్భావ వేడుకల జోలికి వెళ్లకుండా జూన్ 2 నుంచి నవ నిర్మాణ దీక్షలు చేపట్టేవారు. నవంబర్ 1, 1956లో ఏర్పడిన విశాలఆంధ్రప్రదేశ్ ఇపుడు ఉనికిలో లేదు. 2019లోముఖ్యమంత్రి అయిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం , నవంబర్ 1నే రాష్ట్ర అవతరణ అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అటు నవనిర్మాణ దీక్ష కానీ, ఇటు అవతరణ దినోత్సవం కానీ జరిపే పరిస్థితులు ఎక్కడా కనిపించక పోవటం గమనార్హం.**

దాదాపుఆరు దశాబ్దాలపాటు నవంబర్ 1న తెలుగు వాళ్లుఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు జరుపుకుంటూ వచ్చారు. 2014లోఈ రాష్ట్రం రెండుగా విడిపోయి తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటంతో ఉన్నట్లుండి ఈ తేదీ ప్రాముఖ్యంకోల్పోయింది. ఈ తేదీ చుట్టూఉన్న భావోద్వేగం ఒక్కసారిగా చల్లబడి పోయింది. ఎన్ని పాటలు, ఎంత సాహిత్యం, ఎన్ని గాథలు, ఎంత చరిత్ర...అంతా చరిత్ర పాఠ్యపుస్తకంలో ఒక ప్రాముఖ్యంలేని అధ్యాయంగా మిగిలిపోయింది. దాదాపుఆరేడేళ్లుగా ఈ తేదీని ఏంచేసుకోవాలో తెలియని గందరగోళంలో ఆంధ్రప్రదేశ్ ఉండింది. 2014లో అధికారంలోకి వచ్చినటీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నవంబర్ ఒకటిని మర్చిపోయి, నవ్యాంధ్రప్రదేశ్ అవతరణ జూన్ 2న కాబట్టి ఆరోజును నవనిర్మాణ దినంగా జరుపుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటులో అనేక కీలక ఘట్టాలు చోటు చేసుకున్నాయి. గతంలో ఉమ్మడి మద్రాస్ లో అన్యాయానికి గురౌతున్నామనే భావనతో ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిమాండ్ నెలకొంది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పరణంతో ప్రారంభమైన ఆంధ్ర రాష్ట్రం.. హైద్రాబాద్ రాష్ట్రం విలీనంతో ఆంధ్రప్రదేశ్ గా మారింది. ప్రత్యేక తెలంగాణ, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాలు పెద్ద ఎత్తున జరిగాయి. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుతో పాటు తెలంగాణ విభజన వరకు అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గతంలో ఏం జరిగిందో అవలోకనం చేసుకుందాం..

1911 ఏప్రిల్ నెలలో "హిందూ" పత్రికలో ఒక రచయిత "తెలుగు ప్రజల ప్రస్తుత పరిస్థితి " అన్న విషయంపై వ్యాసాలు రాశారు. ఉద్యోగాలలో మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయాన్ని గణాంకాలతో వివరించారు. తెలుగువారి వెనుకబాటు తనాన్ని కూడా చర్చించారు. అప్పుడే "దేశాభిమాని" అనే పత్రిక (తెలుగు/ఇంగ్లీషు) తెలుగు ప్రజల సమస్యల పరిష్కారానికి, సమైక్యతకు ఒక రాజకీయ సమ్మేళనం ఏర్పాటు కావాలని తన సంపాదకీయంలో పేర్కొంది. ఈ విధంగా ఆనాటి వార్తా పత్రికల వ్యాసాల ద్వారా, సంపాదకీయం ద్వారా తెలుగు ప్రజలలో ప్రత్యేక రాష్ట్ర వాంఛ మొదలైంది. 1911 చివరినాటికి ప్రత్యేక రాష్ట్ర చర్చ ఊపందుకుంది. ఆంధ్ర పత్రిక, కృష్ణా పత్రిక, ప్రత్యేక ఆంధ్ర స్టేట్ కోరికను బలపరిచాయి. తమిళులలో మాత్రం ఈ ప్రతిపాదనకు వ్యతిరేకత వ్యక్తమైయ్యింది. "హిందూ" వార్తాపత్రిక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించింది. పట్టాభి సీతారామయ్య మాత్రం ఆంధ్ర ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని సూచించాఈ విషయమై 1912 మే మాసంలో నిడదవోలు లో సమావేశం జరిగింది. ప్రత్యేక రాష్ట్ర సాధన విషయమై ఈ సమావేశంలో చర్చించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య ప్రత్యేక రాష్ట్రంగా ఆంధ్రను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 1913లో బాపట్లలో జరిగిన ఆంధ్ర మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుపై చర్చించారు. అయితే రాయలసీమ, విశాఖకు చెందిన ప్రతినిధులు ఈ ప్రతిపాదనకుఅంత సుముఖతను వ్యక్తం చేయలేదు. అయితే ఈ ప్రాంతాల్లో బోగరాజు పట్టాభి సీతారామయ్య పర్యటించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు గురించి ప్రజల మద్దతును కూడగట్టారు. ఆ తర్వాత కాకినాడలో జరిగిన ఆంధ్రమహాసభలో పట్టాబి సీతారామయ్య, కొండా వెంకటప్పయ్యతో కలిసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుపై కరపత్రం తయారు చేశారు. ఈ కరపత్రాన్ని విస్తృతంగా పంచి పెట్టారు.



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు

తెలుగు మాట్లాడే ప్రజలందరూ ఒకే రాష్ట్రంగా ఏర్పడాలనే అభిప్రాయాలు ఆంధ్రరాష్ట్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి వినబడుతుండేది. 1938 లో ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య, సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పడే అవకాశాల గురించి మాట్లాడారు. 1940లో, 1942లో ఆంధ్ర నాయకులు సమైక్య తెలుగు రాష్ట్రం గురించి తమ ఆశాభావాలను వ్యక్తం చేశారు. హైదరాబాద్ సంస్థానం విమోచన తర్వాత సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు అవకాశాలు పెరిగాయి. 1949 లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు చేశారు. 1951 లో కూడా కాంగ్రెస్ అఖిల భారత సమావేశాలలో ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు విశాలాంధ్ర విషయాన్ని ప్రస్తావించారు. పొట్టి శ్రీరాములు అక్టోబరు 19, 1952లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర డిమాండ్తో మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు దీంతో 1953 డిసెంబర్ లో ఫజల్ అలీ కమిషన్ రాష్ట్రాల పునర్విభజన కమిషన్ ను కేంద్రం ఏర్పాటు చేసింది.1955 సెప్టెంబర్ 30న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఈ కమిషన్ సమర్థించింది. మహారాష్ట్రలోని, కర్ణాటకలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను కలిపి తెలుగు రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని సూచించింది. రాష్ట్ర శాసనసభలో మూడింట రెండొంతుల మంది సభ్యులు అంగీకరిస్తే ఆంధ్రలో విలీనం చేయవచ్చని కమిషన్ సూచించింది. కేవీ రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి తదితరులు ఈ కమిషన్ సూచనలను సమర్థించారు. అప్పటి అసెంబ్లీలో ఈ చర్చ జరిగిన సమయంలో 103 మంది సమర్థించారు. బెజవాడ గోపాల్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, అల్లూరి సత్యనారాయణ రాజు ఏపీ తరపున ఈ చర్చల్లో పాల్గొన్నారు. పలు దఫాలు అనేక చర్చలు , సంప్రదింపులు జరిగాయి. 1956 జూలై 19న పెద్ద మనుషుల ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే 1956 నవంబర్ 1న నెహ్రు చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి సీఎంగా నీలం సంజీవరెడ్డి బాధ్యతలు చేపట్టారు. 50రోజుల నిరహార దీక్ష తరువాత, మద్రాసును వదులుకొంటే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యపడుతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. పొట్టీ శ్రీరాములు అందుకు అంగీకరించకుండా తన నిరాహార దీక్షను కొనసాగించి డిసెంబర్ 15వ తేదీన ఆత్మార్పణ చేసుకొన్నారు. ఆయన ఆత్మార్పణ తరువాత ఆంధ్ర ప్రాంత జిల్లాల్లో పెద్దయెత్తున హింసా కాండ చెలరేగింది. మద్రాసు నగరాన్ని మినహాయించి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ప్రధాని నెహ్రూ లోక్సభలో ప్రకటించారు. ఆర్థికపరమైన, పాలనా పరమైన విషయాలను దృష్టిలో ఉంచుకొని విభజన ప్రక్రియలో అవసరమైన సిఫారసులు చేయడానికి జస్టిస్ కైలాసనాథ్ వాంచూ ను ప్రత్యేకాధికారిగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. వాంచూ నివేదిక ప్రకారంగా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును 1953 మార్చి 25న నెహ్రూ ప్రకటించారు.

ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు ప్రకటనతో రాయలసీమ శాసనసభ్యులు రాజధాని విషయంలో శ్రీబాగ్ ఒడంబడిక ను పాటించాలని కోరారు. ఆచార్య రంగా నాయకత్వంలోని కృషిక్ లోక్పార్టీ తిరుపతిని ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా చేయాలని కోరారు. కమ్యూనిష్టులు విజయవాడను రాజధానిగా చేయాలని కోరారు. చివరకు కర్నూలును ఆంధ్ర రాష్ట్ర తాత్కాలిక రాజధానిగా అందరూ ఒప్పుకున్నారు.

## ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం: మద్రాసు ప్రెసిడెన్సీ




మద్రాసు ప్రెసిడెన్సీలో 40 శాతం జనసంఖ్య, 58 శాతం రాష్ట్ర విస్తీర్ణం తెలుగు వారిదే. రాష్ట్ర రాజకీయాలలో తమకు పలుకుబడి లేదని, తమిళులచేత అవహేళనకు గురౌతున్నామన్న భావన తెలుగువారిలో మెదలైంది. మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న సమయంలో తాము అవహేళనకు గురౌతున్నామని ఆనాడు ఆంధ్రప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం ఉద్యమించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ లో 40 శాతం జనాభా, 58 శాతం విస్తీర్ణం తెలుగువారిదేనని ఆనాడు ఉద్యమకారులు నినదించారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం 1911 చివరి నాటి నుండి ఊపందుకుంది.

### తెలంగాణ ఉద్యమానికి నాంది

పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాలను ఆ తర్వాత పాలకులు నిర్లక్ష్యం చేశారనే కారణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ప్రారంభమైంది. 1969లో తెలంగాణ ఉద్యమం తీవ్రరూపం దాల్చింది.ఈ సమయంలో కాల్పుల ఘటన చోటు చేసుకుంది. తెలంగాణ ప్రజా సమితి తెలంగాణలో పెద్దఎత్తున ఎంపీ స్థానాలను కూడ కైవసం చేసుకుంది. ఆ తర్వాత తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనమైంది. ఆ తర్వాత కొన్ని సమయాల్లో కొందరు నేతలు తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ ను ఏర్పాటు చేశారు. మలిదశ ఉద్యమం అహింస పద్ధతిలో సాగింది. తెలంగాణ సాధనలో సకల జనులు పాల్గొనేలా కేసీఆర్ చేశారు. పార్టీలను పక్కన పెట్టి తెలంగాణ సాధనలో అందరూ భాగస్వామ్యమయ్యారు. కేసీఆర్ ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని యూపీఏ ప్రభుత్వం ప్రకటించింది.ఈ హామీలో భాగంగానే 2014లో పార్లమెంట్ లో తెలంగాణ బిల్లును యూపీఏ ప్రవేశ పెట్టింది.ఈ బిల్లుకు బీజేపీ కూడ మద్దతు ప్రకటించింది. 2014 జూన్ 2న ఏపీ, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించారు. ఈ మేరకు ఏపీ పునర్విభజన చట్టం కూడ రూపొందించారు.




## టీడీపీ నవ నిర్మాణ దీక్ష

రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ అమల్లోకి వచ్చిన జూన్ 2ను నవ నిర్మాణ దీక్ష చేపట్టేది. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా విజయవాడ బెంజి సర్కిల్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నవ నిర్మాణ దీక్షలు చేపట్టింది. అక్టోబరు 1న కానీ, నవంబరు 1న గానీ ఆవిర్భావ వేడుకలు జరపలేదు. అప్పటి నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సర్కారు జూన్ 2న 'నవ నిర్మాణ' సంకల్పం ఏదీ చెప్పుకోలేదు. అలాగని అక్టోబరు 1న గానీ, నవంబరు 1నగానీ అవతరణ దినోత్సవమూ జరపలేదు. 2020లో నవంబర్ ఒకటో తేదీని ఏపీ అవతరణ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి ఏటా నవంబర్ 1న రాష్ట్ర అవతరణ వేడుకలను నిర్వహిస్తున్నారు. కానీ తిరిగి తెలుగుదేశం నేతృత్వంలో ఎన్ డిఏ సర్కారు వచ్చాక ఇప్పుడు అవతరణ దినోత్సవాలు అటెక్కెక్కించేసారు సరికదా... నవనిర్మాణ దీక్షలు కూడా నిలువరించుకోవటం గమనించదగ్గది.



# భారత్ పరాజయం



మెల్బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్లో భారత జట్టు ఓటమిపాలైంది. బ్యాటర్ల వైఫల్యం కారణంగా మొదట స్వల్ప స్కోరుకే పరిమితమైన టీమిండియా, ఆ తర్వాత బౌలింగ్లోనూ ప్రభావం చూపలేకపోయింది. ఫలితంగా ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 126 పరుగుల లక్ష్య ఛేదనను 13.2 ఓవర్లలో పూర్తి చేసింది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్కు దిగిన భారత్కు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది.

## ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో గెలుపు

టాపార్డర్ బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. శుభ్మన్ గిల్ (5), సంజూ శాంసన్ (2), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), తిలక్ వర్మ (0) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులో నిలిచిన అభిషేక్ శర్మ (37 బంతుల్లో 68బీ 8 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఏమాత్రం భయపడకుండా దూకుడుగా ఆడి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అతనికి చివర్లో హర్షిత్ రాణా (35) నుంచి కొంత సహకారం లభించింది. భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ బౌలర్లలో హేజిల్వుడ్ కేవలం 13 పరుగులిచ్చి 3 వికెట్లతో భారత పతనాన్ని శాసించగా, నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్ లెట్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. 126 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (26 బంతుల్లో 46), ట్రావిస్ హెడ్ (15 బంతుల్లో 28) తొలి వికెట్కు వేగంగా 51 పరుగులు జోడించి విజయాన్ని ఖాయం చేశారు. భారత బౌలర్లు మధ్యలో కొన్ని వికెట్లు తీసి పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి చెరో రెండు వికెట్లు తీశారు. చివరికి ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఫలితంగా ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 126 పరుగుల లక్ష్య ఛేదనను 13.2 ఓవర్లలో పూర్తి చేసింది.

ఈ విజయంతో ఆస్ట్రేలియా 5 టీ20ల సిరీస్ లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. సిరీస్ లో తొలి మ్యాచ్ వర్షం వల్ల రద్దయిన సంగతి తెలిసిందే. ఇక ఇరుజట్ల మధ్య మూడో మ్యాచ్ నవంబరు 2న హెూబార్ట్లో జరగనుంది.

# మహిళల ప్రపంచ కప్ విజయాలు




ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 తుది అంకానికి చేరుకుంది. ఆదివారం(నవంబర్ 2) నవీ ముంబై వేదికగా జరగనున్న ఫైనల్ పోరులో దక్షిణాఫ్రికా-భారత్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి సెమీఫైనల్లో ఇంగ్లండ్ను చిత్తు చేసి ప్రొటీస్ తొలిసారి తుది పోరుకు అర్హత సాధించగా.. రెండో సెమీస్లో ఆసీస్ను ఓడించి భారత్ ఫైనల్లో అడుగుపెట్టింది. తుది పోరులో ఈ రెండు టీమ్లో ఏది గెలిచినా చరిత్రే కానుంది. ఇప్పటివరకు దక్షిణాఫ్రికా గానీ భారత్ ఒక్కసారి కూడా వన్డే వరల్డ్కప్ టైటిల్ను సొంతం చేసుకోలేదు. తొలి టైటిల్ను సొంతం చేసుకోవాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ ఫైనల్ పోరుకు వర్షం ముప్పు పొంచి ఉంది. ఆదివారం మ్యాచ్ జరిగే సమయంలో 30-60 శాతం వర్షం పడే ఛాన్స్ ఉందని ఆక్యూవెదర్ పేర్కొంది. ఈ క్రమంలో ఇరు జట్ల అభిమానులు తెగ ఆందోళన చెందుతున్నారు. వర్షం కారణంగా మ్యాచ్ రద్దు అయితే ఏంటి పరిస్థితి అని చర్చించుకుంటున్నారు. రిజర్వ్ డే.. ఈ ఫైనల్ మ్యాచ్కు ఐసీసీ రిజర్వ్ డే కేటాయించింది. ఆదివారం (నవంబర్ 2) నాడు కనీసం 20 ఓవర్ల ఆట సాధ్యం కాకపోతే.. రిజర్వ్ డే అయిన సోమవారం(నవంబర్ 3) ఎక్కడైతే మ్యాచ్ ఆగిందో అక్కడి నుంచే ఆటను కొనసాగిస్తారు. మరోవైపు ఆదివారం టాస్ పడ్డాక.. వర్షం అటంకం కలిగించి మ్యాచ్ ప్రారంభం కాకపోతే, మళ్లీ తాజాగా రిజర్వ్ సోమవారం రోజు టాస్ నిర్వహిస్తారు.

# రోహిత్ జట్టు మార్పు పుకార్లకు బ్రేక్

ఐపీఎల్-2024 ఆరంభానికి ముందే రోహిత్ శర్మ ను తప్పించి హార్దిక్ పాండ్యాను తమ కెప్టెన్గా నియమించింది ముంబై ఇండియన్స్. జట్టును ఐదుసార్లు చాంపియన్గా నిలిపిన దిగ్గజ సారథి రోహిత్ను కాదని హార్దిక్కు పగ్గాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో అవమానభారంతో కుంగిపోయిన రోహిత్ శర్మ 2025లో ముంబై జట్టును వీడతాడనే ప్రచారం జరిగింది. అయితే, ఊహించని విధంగా హిట్మ్యాన్ అంబానీల సారథ్యంలోని ముంబై ఇండియన్స్లోనే కొనసాగాడు. ఈ ఏడాది అదే జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు.

**కేకేఆర్లోకి రోహిత్ శర్మ!**

ఐపీఎల్-2025 వేలానికి ముందు ముంబై రోహిత్ను రూ. 16.30 కోట్లతో రిటైర్ చేసుకుంది. ఇక ఇప్పటికే అంతర్జాతీయ టీ20 ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించినందున తనకు ఇది సరైన ధరేనని అతడు స్వయంగా వ్యాఖ్యానించడం విశేషం. అయితే, తాజాగా రోహిత్ శర్మ జట్టు మార్పు గురించి మరో వార్త తెర మీదకు వచ్చింది. కోల్కతా నైట్ రైడర్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన పోస్టే ఇందుకు కారణం. కాగా ఆస్ట్రేలియా ఇటీవలి వన్డే సిరీస్లో విజృంభించిన టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో తొలిసారి అగ్రస్థానం దక్కించుకున్న విషయం తెలిసిందే.

**ప్రపంచ నంబర్వన్ఆవన్డే బ్యాటర్గా:** సుదీర్ఘ కెరీర్లో ఎన్నో రికార్డులు సాధించిన రోహిత్ శర్మ ప్రపంచ నంబర్వన్ వన్డే బ్యాటర్గా నిలవడం మాత్రం ఇదే మొదటిసారి కావడం విశేషం. సచిన్ టెండూల్కర్, ధోని, విరాట్ కోహ్లి, శుబ్మన్ గిల్ తర్వాత ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్లో టాప్ ర్యాంక్లో నిలిచిన ఐదో భారతీయ క్రికెటర్గా రోహిత్ గుర్తింపు పొందాడు. ఆసీస్తో ఇటీవల జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లో 202 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన 38 ఏళ్ల రోహిత్... తాజా ర్యాంకింగ్స్లో రెండు స్థానాలు మెరుగు పరుచుకొని 'టాప్' ప్లేస్ దక్కించుకున్నాడు. రోహిత్ 781 పాయింట్లతో నంబర్వన్గా నిలవగా... భారత వన్డే కెప్టెన్ శుబ్మన్ గిల్ (745 పాయింట్లు) రెండు స్థానాలు కోల్పోయి మూడో ర్యాంక్కు పరిమితమయ్యాడు.

**కన్ఫామ్అంటూ కేకేఆర్ పోస్ట్ :** ఈ నేపథ్యంలో కేకేఆర్.. "పురుషుల వన్డేల్లో ప్రపంచ నంబర్ వన్ బ్యాటర్ కన్ఫామ్" అంటూ పోస్ట్ పెట్టింది. దీంతో రోహిత్ శర్మ కేకేఆర్లో చేరుతున్నాడనే ప్రచారం ఊపందుకుంది. ఇందుకు ముంబై ఇండియన్స్ సోషల్ మీడియా వింగ్ గట్టిగానే బదులిచ్చింది.




స్పందించిన ముంబై : రోహిత్ శర్మ ఫొటోను పంచుకుంటూ.. "సూర్యుడు రేపు ఉదయించడం నిజమే.. కానీ రాత్రి మాత్రం సూర్యుడు రావడం కుదరదు. ఇది అసాధ్యం కూడా" అంటూ హిట్మ్యాన్ తమతోనే ఉంటాడన్నట్లుగా సంకేతాలు ఇచ్చింది. కాగా రోహిత్ శర్మ ప్రాణ స్నేహితుడు, ఫిట్నెస్ కోచ్ అభిషేక్ నాయర్ కేకేఆర్ హెడ్కోచ్గా నియమితుడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే రోహిత్ జట్టు మార్పు ఉంటుందేమోననే సందేహాలు నెలకొనగా.. ముంబై ఫ్రాంఛైజీ ఇలా స్పష్టతనిచ్చేసింది.

# పీకేఎల్ ఫైనల్: ఢిల్లీ - పుణే




లీగ్ దశలో టాప్-2లో నిలిచిన రెండు జట్ల మధ్య ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ టైటిల్ పోరు జరగనుంది. మాజీ చాంపియన్స్ దబంగ్ ఢిల్లీ, పుణేరి పల్టన్ జట్లు రెండోసారి పీకేఎల్ విన్నర్స్ ట్రోఫీని అందుకోవాలనే లక్ష్యంతో నేడు జరిగే ఫైనల్లో తలపడనున్నాయి. న్యూఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియం ఈ మెగా ఫైనల్కు వేదిక కానుంది. ఈ సీజన్లో పుణేరి పల్టన్, దబంగ్ ఢిల్లీ జట్లు మూడుసార్లు తలపడ్డాయి. మూడు సార్లూ మ్యాచ్లు నిర్ణీత సమయంలో సమంగా ముగిసి ఫలితం 'టైబ్రేక్'లో తేలింది. 'టైబ్రేక్'లో దబంగ్ ఢిల్లీ రెండుసార్లు గెలుపొందగా... ఒకసారి పుణేరి పల్టన్ విజయాన్ని అందుకుంది. ఈ సీజన్లో ఢిల్లీ తరఫున ఫజల్, సౌరభ్, నీరజ్, ఆశు మలిక్... పుణేరి పల్టన్ తరఫున ఆదిత్య షిండే, అస్లామ్, పంకజ్ నిలకడగా రాణించారు. రాత్రి 8 గంటలకు మొదలయ్యే టైటిల్ పోరును స్టార్ స్పోర్ట్స్, జియో హాట్స్టార్లలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

# ప్రిమియర్ లీగ్ వీకెండ్ వేడి



ప్రీమియర్ లీగ్ ఛాంపియన్స్ శనివారం తమ అద్భుతమైన పతనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తుండగా, లివర్పూల్ ఫామ్లో ఉన్న ఆస్టన్ విల్లాను ఎదుర్కొంటుండగా, టైటిల్ రేసులో ఆర్సెనల్ మరింత ముందుకు దూసుకుపోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. బర్న్లీకి వెళ్లే ముందు మాంచెస్టర్ సిటీకి వెళ్లే బోర్న్మౌత్పై గన్నర్స్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉంది. మూడవ స్థానంలో ఉన్న టోటెన్హామ్ కేవలం ఐదు పాయింట్ల దూరంలో ఉంది, కానీ లండన్ ప్రత్యర్థి చెల్సియాకు ఆతిథ్యం ఇస్తున్నప్పుడు ఇంట్లో మూడు ఆటల విజయ పరాజయాన్ని ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. వారాంతంలో మూడు కీలక మ్యాచ్లను పరిశీలిద్దాం, లివర్పూల్ బాస్ ఆర్నే స్లాట్ బుధవారం లీగ్ కప్లో క్రిస్టల్ ప్యాలెస్ చేతిలో ఓడిపోయిన తర్వాత తిరిగి ట్రాక్లోకి రావడానికి తన స్టార్ పేర్లను తీవ్రంగా కోరుకోవడం ప్రీమియర్ లీగ్ ఛాంపియన్లకు కష్టతరం చేస్తుంది. యువ లివర్పూల్ ఎంపికపై అన్ఫీల్డ్లో ప్యాలెస్ 3-0 తేడాతో విజయం సాధించడంతో స్లాట్ 10 మార్పులు చేయడం ద్వారా తన ప్రాధాన్యతలను స్పష్టం చేశాడు. విల్లా సందర్శన తర్వాత రియల్ మాడ్రిడ్ మరియు మాంచెస్టర్ సిటీతో జరిగిన ఘర్షణలతో తన కీలక ఆటగాళ్లకు ఇకపై గాయాలు అయ్యే ప్రమాదం లేదని డచ్మన్ చెప్పాడు."ఏడు జట్లలో ఆరింటిలో ఓడినా కూడా ఒత్తిడి ఎక్కువ అని నేను అనుకోను" అని స్లాట్ అన్నాడు. "ఇలాంటి ఫలితాల పరంపరలో ఉంటే, మీరు లివర్పూల్ తరపున ఆడితే, మీరు లివర్పూల్ను నిర్వహిస్తే, ఒత్తిడి ఉందని మీకు తెలుసు."ప్రీమియర్ లీగ్ ప్రచారంలో ఐదు ఆటలలో, లివర్పూల్ విల్లాను 12 పాయింట్ల ఆధిక్యంలో ఉంచింది. నాలుగు మ్యాచ్ల తర్వాత వారు గోల్ తేడాతో మాత్రమే తలపడ్డారు. టోటెన్హామ్ మరియు సిటీపై గుర్తించదగిన విజయాలతో సహా వరుసగా నాలుగు విజయాలతో విల్లా తమ కష్టతరమైన ప్రారంభాన్ని అధిగమించి ఛాంపియన్స్ లీగ్ స్థానాల కోసం పోటీలోకి దిగింది. అదే సమయంలో, లివర్పూల్ టైటిల్ డిఫెన్స్ దెబ్బతింది. బదిలీ విండో సమయంలో భారీ స్క్వాడ్ టర్నోవర్ కారణంగా అంతరాయం కలిగించిన జట్టుకు సరైన బ్యాలెన్స్ను కనుగొనడంలో స్లాట్ కష్టపడుతున్నందున రెడ్స్ 10 ఆటలకు క్లీన్ షీట్ను ఉంచలేదు. లివర్పూల్ ప్రీమియర్ లీగ్ రికార్డును 450 మిలియన్లకు దగ్గరగా ఖర్చు చేసింది, కానీ ట్రెంట్ అలెగ్జాండర్-ఆర్నాల్డ్ మరియు లూయిస్ డియాజ్ ముఖ్యంగా తప్పిపోయినందున వారు నియమించుకున్న దానికంటే ఎక్కువ మంది ఆటగాళ్లను కోల్పోయింది."వేసవిలో ఖర్చుతో ప్రీమియర్ లీగ్లో ఛాంపియన్స్ వరుసగా నాలుగు ఆటలను ఓడిపోవడం చూస్తే, ప్రస్తుతం లివర్పూల్కు సంక్షోభం ఎదురవుతుందని నేను భావిస్తున్నాను" అని లివర్పూల్ మాజీ డిఫెండర్ జామీ కారాగర్ అన్నారు. బోర్న్మౌత్తో అజేయంగా ఉంది లీగ్లో అత్యధికంగా అజేయంగా ఉన్న జట్టు ఆదివారం బోర్న్మౌత్ ఎతిహాద్ను సందర్శించినప్పుడు కఠినమైన పరీక్షను ఎదుర్కొంటుంది, సిటీ టైటిల్ సవాలుకు మరో దెబ్బ తగులుతుందని ఆశిస్తోంది. లివర్పూల్లో జరిగిన ప్రచారం ప్రారంభ రాత్రి నుండి చెర్రీస్ ఓడిపోలేదు, క్లబ్ చరిత్రలో మొదటిసారిగా యూరప్కు అర్హత సాధించాలనే ఆశయాలను రేకెత్తించింది. గత వారాంతంలో విల్లాలో 1-0 తేడాతో ఓడిపోయిన తర్వాత సిటీ ఆర్సెనల్ కంటే ఆరు పాయింట్లు వెనుకబడి ఉంది, వారి తొమ్మిది ఆటల అజేయంగా ఉంది. తన జట్టు ఎర్లింగ్ హాలండ్పై ఎక్కువగా ఆధారపడుతోందని పెప్ గార్డియోలా భయపడటం నిజమైంది. ఈ సీజన్లో ప్రీమియర్ లీగ్లో నార్వేజియన్ తప్ప మరెవరూ ఎక్కువ గోల్స్ చేయలేదు. గాయం కారణంగా ఒమర్ మార్మౌష్ మరియు రాయన్ చెర్కి సీజన్ ప్రారంభ నెలల్లో ఎక్కువ భాగం ఆడలేకపోయారు, కానీ వారపు మధ్యలో స్వాన్సీపై 3-1 లీగ్ కప్ విజయంలో ఇద్దరూ గోల్స్ చేసి గార్డియోలా వద్ద బలాన్ని పెంచారు. స్పర్స్ ఇంటి సౌకర్యాల కోసం వెతుకుతున్నారు థామస్ ఫ్రాంక్ రోడ్డుపై టోటెన్హామ్ సమస్యలను పరిష్కరించడానికి మంచి ప్రారంభం ఇచ్చాడు, కానీ అతను ఇంట్లో కోరుకునే "కోట"ను ఇంకా పెంపొందించుకోలేదు. స్పర్స్ తొమ్మిది ఆటలలో 17 పాయింట్లలో, 13 మాంచెస్టర్ సిటీ, వెస్ట్ హామ్, లీడ్స్ మరియు ఎవర్టన్లపై అద్భుతమైన విజయాల కారణంగా ఇంటి నుండి వచ్చాయి. కానీ బోర్న్మౌత్ మరియు విల్లా ఉత్తర లండన్లో అట్టడుగున ఉన్న వోల్వ్స్తో జరిగిన నిరాశపరిచే 1-1 డ్రాలో ఇరువైపులా గెలిచాయి."మా



ఇల్లు ఒక కోటగా ఉండాలని మేము కోరుకుంటున్నాము" అని ఫ్రాంక్ అన్నారు. "ఇది జట్టు మాత్రమే కాదు, అభిమానులు మాత్రమే కాదు. అది రెండూ ఉండాలి."మనం ఒకరికొకరు శక్తిని తీసుకురావాలి. మనం నమ్మశక్యం కాని విధంగా కష్టపడి పనిచేయాలి, బాగా రాణించాలి, సానుకూలంగా ఉండటానికి ప్రయత్నించాలి.'

# క్లచ్ చెస్లో గుకేష్ దుమ్ము



2025 క్లచ్ చెస్: ఛాంపియన్స్ షోడౌన్ మొదటి రోజున ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. మాగ్నస్ కార్ల్సెన్ ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండగానే పోటీని గెలిచాడు, కానీ హికారు నకమురాపై విజయం తర్వాత గుకేష్ స్పందన సోషల్ మీడియా వినియోగదారుల నుండి స్పందనలను పొందింది. మ్యాచ్లోకి ప్రవేశించిన గుకేష్ తన ఖాతాలో మూడు విజయాలు మరియు రెండు డ్రాలు సాధించాడు. మరోవైపు, నకమురా మూడు పాయింట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. స్టాండింగ్లకు మించి, అందరి దృష్టి ఇద్దరి మధ్య జరిగే పునఃపోరాటంపైనే ఉంది. అంతకుముందు, నకమురా చెక్మేట్ టోర్నమెంట్లో గుకేష్ రాజును ఓడించిన తర్వాత జనంలోకి విసిరిన నాటకీయ క్షణం కోసం అలలు సృష్టించాడు. ఈ క్లిప్ త్వరలో వైరల్ అయింది మరియు నకమురా ఇంటర్నెట్లో వినియోగదారుల నుండి ఎదురుదెబ్బ తగిలింది. తరువాత, నకమురా చేష్టలు వేదికపై చేసిన ప్రమోషనల్ స్టంట్లో భాగమని వెల్లడైంది. చాలా మంది ఇప్పటికీ ఈ చర్యను అనవసరమైన షోబోటింగ్గా చూశారు. క్లచ్ చెస్లో, గుకేష్ అమెరికన్ చెస్ గ్రాండ్మాస్టర్ను ఓడించి తన ప్రతిఫలాన్ని పొందాడు. బోర్డు మీద అతని ఖచ్చితత్వం మరియు ఐస్-కూల్ ప్రశాంతత కారణంగా అతను నకమురాను అధిగమించాడు. అయితే, నకమురాలా కాకుండా, గుకేష్ ఎటువంటి వేడుక లేకుండా, ఎటువంటి ప్రతిచర్య లేకుండా, కేవలం కరచాలనం మరియు నిశ్శబ్ద నిష్క్రమణతో బయటకు వచ్చాడు.

సూర్య
విజయవాడ
శనివారం
1 నవంబర్ 2025


suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా బాలయ్య గారాల పట్టి



తన తాతగారు "నటసార్వభౌమ", "యుగపురుషుడు" శ్రీ నందమూరి తారకరామారావు, తండ్రి "నటసింహం" నందమూరి బాలకృష్ణ గారి మహత్తర వారసత్వాన్ని సగర్వంగా ముందుకు తీసుకెళుతూ శ్రీమతి నందమూరి తేజస్విని ప్రముఖ ఆభరణాల సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా అద్భుతమైన ఆరంగేట్రం చేశారు. ఆమె భర్త మతుకుమల్లి శ్రీ భరత్, విశాఖపట్నం నుంచి పార్లమెంట్ సభ్యుడిగా సేవలందిస్తున్న గౌరవనీయ విద్యావేత్త, రాజకీయ నాయకుడు. సిద్ధార్థ ఫైన్ జువెలర్స్‌తో తేజస్విని గారి ఈ అనుబంధం, నందమూరి కుటుంబానికి, తెలుగు సినీ అభిమానులకు ఒక సంతోషకర ఘట్టంగా నిలిచింది. ఇది తేజస్విని గారి కళాత్మక ప్రయాణానికి కొత్త ఆరంభం మాత్రమే కాదు, నందమూరి కుటుంబం ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగించే మరో అద్భుత అడుగుగా నిలుస్తోంది. తొలిసారి తెరపై కనిపించిన తేజస్విని తన అద్భుతమైన చరిస్మా, ఆత్మవిశ్వాసంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమె గ్రేస్, హావభావాలు మంత్ర ముగ్ధులను చేశాయి. నందమూరి వారసత్వానికి తగినట్టుగా నటనలోనూ, నృత్యంలోనూ తేజస్విని తన ప్రతిభను చాటుకుంది. ఇది ఆమె తొలి ప్రయత్నం అయినప్పటికీ, అనుభవజ్ఞురాలిలా ఆత్మవిశ్వాసంగా, సహజంగా నటించి తన తాత, తండ్రి చూపిన సినీ ప్రతిభను గుర్తు చేసింది. ఈ బ్రాండ్ ప్రమోషనల్ వీడియోను దర్శకుడు డి. యమున కిషోర్ అద్భుతంగా తెరకెక్కించారు. తేజస్విని చార్మ్, ఎలిగెన్స్‌ని అందంగా చిత్రీకరించారు. బృంద మాస్టర్ కొరియోగ్రఫీ రాయల్ లుక్ తీసుకొచ్చింది. ఎస్.ఎస్. థమన్ అందించిన బ్యూటీఫుల్ మ్యూజిక్ ప్రతి ఫ్రేమ్‌కి పండుగ వాతావరణాన్ని తీసుకురాగ, అయాంక బోస్ సినిమాటోగ్రఫీతో ప్రతి షాట్‌ని విజువల్ ఫీస్ట్ గా నిలిపారు. అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్‌తో పాటు ప్రముఖ ఫోటోగ్రాఫర్ డబూ రత్నానీ తన లెన్స్‌లో తేజస్వినిని అద్భుతంగా చూపించారు. కంపెనీ డైరెక్టర్లు సెలబ్రిటీ డిజైనర్ శ్రీమతి నాగిని ప్రసాద్ వేమూరి, శ్రీమతి శ్రీమణి మతుకుమిల్లి, శ్రీమతి శ్రీదుర్గ కాట్రగడ్డ హాజరైన విలేకరుల సమావేశంలో శ్రీ వేమూరి కృష్ణ ప్రసాద్, సంస్థ తరపున మాట్లాడుతూ, శ్రీమతి నందమూరి తేజస్వినితో బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## '12ఎ రైల్వే కాలనీ' నుంచి భీమ్స్ సిసిరోలియో



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర సిరీస్ తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి మేకర్స్ ఫస్ట్ సింగిల్ కన్నోదిలి కలనోదిలిని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరి చిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్ ని అందంగా హైలైట్ చేస్తుంది. భీమ్స్ సాఫ్ట్ కంపోజింగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వహాబ్ వోకల్స్ ఈ పాట అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. ఆయన వాయిస్ మ్యాజిక్ లా వుంది. దేవ్ పవార్ సాహిత్యం అద్భుతంగా వుంది. అల్లరి నరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెం చాయి. 12ఎ రైల్వే కాలనీని ఎమోషన్స్, ప్రేమ, థ్రిల్ ఎలిమెంట్స్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వ నుంది. సాయి కుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్ కుమార్, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు. కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎ దర్శకుడు నాని కాసరగడ్డ స్వయంగా ఎడిటర్‌గా చేస్తున్నారు.

## 'సందిగ్ధం' విజయం సాధించాలని కోరుకుంటున్నాను



సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో తీర్థ క్రియేషన్స్ బ్యానర్ మీద సంధ్య తిరువీధుల నిర్మాతగా పార్థ సారథి కొమ్మోజు తెరకెక్కించిన చిత్రం 'సందిగ్ధం'. ఈ చిత్రంలో నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్, చిట్టిబాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఈ క్రమంలో 'సందిగ్ధం' టీజర్‌ను నటుడు, నిర్మాత అశోక్ కుమార్ రిలీజ్ చేశారు. 'సందిగ్ధం' టీజర్ గమనిస్తే.. ఓ ఊరు, అందులో జరిగే వింత ఘటనలు, ప్రేమ కథ ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ ఎంతో సహజంగా కనిపిస్తున్నాయి. సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కి సరిపోయే మంచి ఆర్‌ఆర్ కూడా ఉంది. టీజర్‌తో సినిమా మీద మంచి బజ్‌ను అయితే క్రియేట్ చేశారు. టీజర్ లాంఛ్ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో.. నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ .. 'ప్రస్తుతం ఓ సినిమా సక్సెస్ అవ్వడం చాలా కష్టంగా మారింది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా పెరిగింది. పది, పదిహేను కోట్లు లేకపోతే సినిమా తీయలేకపోతోన్నారు.



# 'ఆంధ్రా కింగ్ తాలూకా'

## నుంచి మెస్మరైజింగ్ మెలోడీ

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. వివేక్ మెర్విన్ స్వరపరిచిన మొదటి రెండు పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. మేకర్స్ థర్డ్ సింగిల్ 'చిన్ని గుండెలో'ను విడుదల చేశారు. ఒక సినిమాలోని ప్రతి పాటకు ప్రత్యేకమైన కథ ఉంటుంది. రామ్ అద్భుతంగా పాడిన మొదటి పాట ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడిన ప్రేమకథను వివరిస్తుంది. రెండో పాటలో రామ్ తన వాయిస్‌తో అభిమానుల క్రేజ్, ఫ్యాన్ వార్స్, ఫస్ట్ డే ఫస్ట్ షో ఉత్సాహాన్ని అద్భుతంగా చూపించారు. ఇప్పుడు విడుదలైన మూడో పాట కూడా అంతే మ్యాజికల్ గా వుంది. రాత్రి సముద్రతీరంలో హీరో, హీరోయిన్ ఇద్దరూ ఇసుకపై నక్షత్రాలను చూస్తూ చల్లని గాలిని ఆస్వాదిస్తారు. సమయం వేగంగా సాగిపోతుందనే ఆందోళనతో హీరోయిన్ మాట్లాడగా, హీరో "మనమే ఈ క్షణాన్ని ఆపొచ్చు" అని చెబుతాడు. అప్పుడు పాట మొదలవుతుంది. ఈ పాట ప్రేక్షకులను ఒక మ్యాజికల్ ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. నక్షత్రాల మధ్య ఆటలాడుతూ, వెన్నెల్లో తేలియాడుతూ, ఇద్దరూ మధురమైన క్షణాలను పంచుకుంటారు. వివేక్ మర్విన్ అందించిన సంగీతం, మర్విన్ సొలోమన్, సత్య యామినీ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. కృష్ణకాంత్ రాసిన సాహిత్యం లవ్ ఫీలింగ్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రంలో రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

## "ది గర్ల్ ఫ్రెండ్" నుంచి 'కురిసే వాన..' లిరికల్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా నుంచి 'కురిసే వాన..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. 'కురిసే వాన..' పాట ఎలా ఉందో చూస్తే ...'కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..' అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుంది పాట. మెమొరబుల్ లవ్ సాంగ్ గా 'కురిసే వాన..' లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.

## యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఇట్లు మీ ఎదవ'



త్రినాథ్ కటారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇట్లు మీ ఎదవ. సాహితీ అవంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. వెయేళ్ళు ధర్మంగా వర్ధిల్లు అనేది ట్యాగ్ లైన్. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, సాంగ్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. యూత్ ఫుల్ ఫన్, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ, ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎలిమెంట్స్ తో ట్రైలర్ అదిరిపోయింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో, దర్శకుడు త్రినాథ్ కటారి మాట్లాడుతూ.. మేము ఒక మంచి సినిమా చేసాం. అందరూ కష్టపడ్డారు. నేను కష్టపడ్డాను. అందరు కూడా చాలా అద్భుతంగా సపోర్ట్ చేశారు. భరణి గారు గోపరాజు రమణ దేవి ప్రసాద్ వారిచ్చిన సపోర్టు ఎప్పటికీ మర్చిపోలేను. ఎవరు కూడా నేను కొత్త వాడినని చూడలేదు. ఎంతో అనుభవం ఉన్న వ్యక్తులానే నన్ను చూసుకున్నారు. డీవోపీ జగదీష్ సినిమాని అద్భుతంగా చూపించారు. ఈ సినిమాకి కథే హీరో. ఇందులో నేను ఎదవ అని ఒక క్యారెక్టర్ చేశాను. ఇది ఒక తండ్రి కొడుకులు కథ, తండ్రి కూతుర్ల కథ, ఒక అమ్మాయి అబ్బాయి కథ ఈ ముగ్గురు మధ్య ఉండే లవ్ స్టోరీ. నిర్మాత బళ్లారి శంకర్ చాలా మంచి వ్యక్తి. పట్నాయక్ కి ఈ కథ చెప్తున్నప్పుడే ఒక హిట్ సినిమాకి పనిచేయబోతున్నాం అని చెప్పారు. అది చాలా ఆనందాన్నిచ్చింది. ఈ సినిమాలో అందరూ మంచి పాత్రలు చేశాం. 100% మిమ్మల్ని అందరిని ఎంటర్‌టైన్ చేస్తాం. నిర్మాత బళ్లారి శంకర్ మాట్లాడుతూ.. ఇది నా ఫస్ట్ సినిమా.పట్నాయక్ మ్యూజిక్ అందించడం చాలా ఆనందంగా ఉంది. ఈ వేడుకకు వచ్చిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. మాకు సపోర్ట్ చేస్తున్న డైరెక్టర్ బుచ్చిబాబుకి హీరో శ్రీకాంత్‌కి నిర్మాత కేఎస్ రామారావుకి కృతజ్ఞతలు. ఇది నా ఫస్ట్ సినిమా మీరందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

## 'నేను రెడీ' కోసం మిక్కీ జె మేయర్

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ఆకట్టుకున్న యంగ్ హీరో హవీష్, సినిమా చూపిస్తా మామా, నేను లోకల్, ధమాకా, మజాకా వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన బ్లాక్ బస్టర్ మేకర్ త్రినాధరావు నక్కినతో కలిసి కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' చేస్తున్నారు. హార్నిక్స్ ఇండియా ఎల్.ఎల్.పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్య థాపర్ కథానాయికగా నటి స్తోంది. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ ఈ చిత్రానికి సం గీతం అందించనున్నారు.



మాస్ డైరెక్టర్ త్రినాధ రావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జె మేయర్ కలిసి పని చేయడంతో ఈ సినిమాలో మాస్, మెలోడియస్ ట్యూన్‌ల కలయికను ఆశించ వచ్చు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన నేను రెడీ అనే టైటిల్ మంచి రెస్పాన్స్‌తో ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. ఈ చిత్రానికి నిజార్ షఫీ సినిమాటోగ్రఫీన, ప్రవీణ్ పూడి ఎడిటింగ్ అందిస్తున్నారు.

# 'అఖండ 2: తాండవం'

## బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్

గాడ్ ఆఫ్ ది మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. ఇది వారి సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండకు సీక్వెల్. రామ్ ఆచంట, గోపీచంద్



ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలై 'అఖండ 2: తాండవం' ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్ గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని నెక్స్ట్ లెవల్‌లో సెన్సేషనల్ కంపోజర్ తమన్. సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో ఇప్పటికే గూస్ బంప్స్ స్కోర్ ని రికార్డ్ చేశారు. ఇప్పుడు సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచ యం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ 'అఖండ 2: తాండవం' కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. థమన్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్‌పవర్ ఫుల్ స్కోర్‌లో సర్వేపల్లి సిస్టర్స్ ఎనర్జిటిక్ వోకల్స్ తో నెక్స్ట్ లెవల్ స్కోర్ లోడ్ అవుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ముఖ్యపాత్రలో నటిస్తున్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044